RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com



# భారత శక్తి®

తెలుగు దినపత్రిక
VOICE OF INDIAN



Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి: 19 సంచిక:238 హైదరాబాద్, మంగళవారం, 22 ఏప్రిల్ 2025 పేజీలు: 12 వెల: 1.00

## ఘనంగా ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు



ఒసాకా

జపాన్‌లోని ఒసాకాలో జరుగుతున్న ప్రతిష్మాత్మక ఒసాకా ఎక్స్‌పోలో తెలంగాణ రాష్ట్రం తన ప్రత్యేకమైన పెవిలియన్‌ను ఘనంగా ప్రారంభించింది. కిటాక్యూషు నుంచి ఒసాకా చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం సోమవారం ఉదయం భారత పెవిలియన్లో అడుగుపెట్టింది. భారత పెవిలియన్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన తెలంగాణ జోన్‌ను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారు, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు ప్రారంభించారు. ప్రతి ఐదేళ్లకు ఒకసారి ఒసాకో ఎక్స్పో నిర్వహిస్తారు. ఒసాకో ఎక్స్‌పోలో పాల్గొన్న మన దేశంలోని తొలి రాష్ట్రం తెలంగాణ కావటం విశేషం. ఒసాకా ఎక్స్‌పో వేదికపై తెలంగాణ తన వైవిధ్యమైన సంస్కృతి, అభివృద్ధి చెందుతున్న పారిశ్రామిక అనుకూల వాతావరణం, సాంప్రదాయ కళలు మరియు పర్యాటక ఆకర్షణలను ప్రపంచం నలుమూలాల నుంచి వచ్చే సందర్శకులకు చాటిచెప్పనుంది. తెలంగాణ పెవిలియన్‌లో రాష్ట్ర సాంకేతిక పురోగతి, సాంస్కృతిక వారసత్వం, పర్యాటక సంపదను ప్రతిబింబించే ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఈ వేదిక ద్వారా అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు, సాంస్కృతిక సహకారాన్ని పెంపొందించే దిశగా తెలంగాణ అడుగులు వేస్తోంది.

## దానం...మాటిక్కడ...మనస్సు అక్కడ

హైదరాబాద్, ఏప్రిల్ 21

బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి దానం నాగేందర్ ఆ పార్టీ అధికారం కోల్పోవడంతో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.. పార్లమెంట్ ఎన్నికలో సికింద్రాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసి పరాజయం పాలయ్యారు. అంత చేసినా పార్టీలో తగిన ప్రాధాన్యత దొరకడం లేదని తెగ ఫీలై పోతున్నారంట.. అందుకే ఏఐసీసీ పిలుపు ఇచ్చిన కార్యక్రమాలకు, రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ గాంధీభవన్ లో నిర్వహిస్తున్న సమీక్షా సమావేశాలకు సైతం దూరంగా ఉంటున్నారంట? దాంతో ఇప్పుడు మాజీ మంత్రి దానం రాజకీయ భవితవ్యంపై పొలిటికల్ సర్కిల్స్‌లో పెద్ద చర్చ జరుగుతోందిప్పుడు. ఫైర్ బ్రాండ్‌గా పేరుంది.. అధికార పార్టీ లో ఉన్నా.. ప్రతిపక్ష లో ఉన్న ఆయన తీరే సెపరేటు.. ఏది రైట్ అనిపిస్తే అదే మాట్లాడుతారు? ఏది కరెక్ట్ అనిపిస్తే అదే చేస్తారు.. ఆ దూకుడుతోనే బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచినా.. ఓవర్‌నైట్ కాంగ్రెస్‌లోకి వచ్చేశారు .. కాంగ్రెస్ పార్టీ బీ ఫామ్‌పై ఎంపీగా కూడా పోటీ చేశారు.. ఇంతకీ ఎవరి గురించి మాట్లుడుకుంటున్నామో మీకు ఇప్పటికే అర్థమైపోయి ఉంటుంది.. ఎస్ ఆయన ఎవరో కాదో ఖైరతాబాద్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి దానం నాగేందర్. హైదరాబాద్‌లో దానం నాగేందర్ హవా మాములుగా ఉండేది కాదు. ఏ కార్యక్రమం చేపట్టినా? ఏం మాట్లాడినా? దానం మార్క్ కనబడుతుండేది.. అలాంటి దానం సడన్ గా సైలెంట్ మోడ్ లోకి వెళ్లిపోవడం హాట్‌టాపిక్‌గా మారిందిప్పుడుగత ఎన్నికల్లో ఖైరాతాబాద్ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచిన దానం నాగేందర్ ఆ పార్టీ అధికారం కోల్పోవడంతో కాంగ్రెస్‌లోకి వచ్చేశారు. 2004లో టీడీపీ ఎమ్మెల్యేగా గెలిచి అప్పుడు కాంగ్రెస్ పవర్‌లోకి రావడంతో పార్టీ మార్చేసిన చరిత్ర ఆయనది. తర్వాత కాంగ్రెస్‌లో ఉంటూ గులాబీ పార్టీ అధికారంలోకి రాగానే పార్టీ మార్చేశారు. అదే సీన్ మళ్లీ రిపీట్ చేసి మళ్లీ కాంగ్రెస్ పంచకు చేరారు. కాంగ్రెస్ బీ ఫామ్‌పై ఎంపీగా పోటీ చేస్తే అనర్హత పడుతుందని తెలిసినా సికింద్రాబాద్ ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. గెలిస్తే ఓకే.. ఓడిపోయినా పార్టీలో పరపతి పెరిగి, అనుకున్నది సాధించుకోవచ్చని ఆయన లెక్కలు వేసుకున్నారంట. తీరే చూస్తే దానం నాగేందర్ ఏది అడిగినా పార్టీ పెద్దలు పెద్దగా పట్టించుకోవడం లేదంట. ఎలాంటి ప్రపోజల్స్ పెట్టినా పట్టించుకోవడం లేదట. దీర్ఘకాలం తర్వాత రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు హైదరాబాద్ సిటీ పరిధిలో మాత్రం ఎమ్మెల్యే లేరు. ఆ లెక్కలతో పార్టీలోకి వస్తే మంత్రి పదవి ఇస్తామని చెప్పి ఇప్పుడు పట్టించుకోవడం లేదనే చర్చ దానం వర్గీయుల్లో నడుస్తోందిఆ క్రమంలో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మకంగా తీసుకొని హైడ్రాకి రూపకల్పన చేసింది. హైడ్రా పనితీరు పై దానం బహిరంగంగానే ఘాటుగా విమర్శలు చేశారు. పేద ప్రజల జోలికి వస్తే ఊరుకోబోమని? ఎమ్మెల్యేగా అది తన బాధ్యతంటూ పెద్ద పెద్ద డైలాగులు చెప్పారు. హైడ్రా విషయంలో దానం దూకుడు ప్రభుత్వానికి కొంత మైనస్ అయిందనే టాక్ ఉంది. దానికి తగ్గట్లే



దానం వ్యాఖ్యల తర్వాత మరికొందరు హైడ్రాకు వ్యతిరేకంగా నోరు విప్పారు. ఆ నోటి దూకుడు వల్లే కాంగ్రెస్ పెద్దలు దానం నాగేందర్‌ను పట్టించుకోవడం మానేశారంట. ఒక దశలో దానం తిరిగి బీఆర్ఎస్ గూటికి వెళ్తారనే ప్రచారం కూడా రాజకీయ వర్గాలో వినిపించింది. అదలా ఉంటే సిటీలో విఐపీల కార్యక్రమం ఏది జరిగినా దానం నాగేందర్ నేనున్నానంటూ ముందుకొచ్చేస్తారు. హోర్టింగులు, ఫ్లెక్సీలతో తెగ హడావుడి చేస్తారు. పార్టీ పెద్దలను ప్రసన్నం చేసుకోవడానికి నానా పాట్లు పడతారు. దివంగత వైఎస్ హయాంలో మంత్రిగా పనిచేసినప్పటి నుంచి ఆయన హడావుడి అలాగే ఉండేది. అయితే తాజాగా ఏఐసిసి పిలుపు ఇచ్చిన కార్యక్రమానికి దానం నాగేందర్ దూరంగా ఉన్నారు. నేషనల్ హెరల్డ్ పత్రిక వివాదం కేసులో సోనియా, రాహుల్ గాంధీ పేర్లను ఈడీ చార్జషీట్లో చేర్చింది. దానికి వ్యతిరేకంగా ఏఐసీసీ దేశ వ్యాప్తంగా ధర్నా, నిరసన కార్యక్రమాలకు పిలుపు ఇచ్చింది. అందులో భాగంగా హైదరాబాద్ లో ఈడీ కార్యాలయం ముందు తెలంగాణ కాంగ్రెస్ నేతలు పెద్దఎత్తున నిరసన తెలిపారు. ఆ కార్యక్రమంలో పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి వక్రమార్క, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ సహా మంత్రులు, ఎమ్మెల్యే లు పాల్గొన్నారు . కానీ దానం మాత్రం ఆ కార్యక్రమానికి డుమ్మా కొట్టారు. మరోవైపు మీనాక్షి నటరాజన్, మహేష్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యం లో గాంధీభవన్లో పార్లమెంట్ సెగ్మెంట్ల వారీగా సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సికింద్రాబాద్ పార్లమెంట్ సమావేశం కూడా జరిగింది ఈ సమావేశానికి కూడా దానం నాగేందర్ అటెండ్ అవ్వలేదు. సికింద్రాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా దానం నాగేందర్ పోటీ చేశారు. ఈ సమావేశాలకు కాంటెస్టెడ్ అభ్యర్థులతో పాటు, ముఖ్యనాయకులు హాజరు కావాలని పార్టీ చెప్పింది కానీ అలాంటి కీలక సమావేశానికి సైతం దానం దూరంగా ఉన్నారు. దాంతో దానం నాగేందర్ వైఖరి కాంగ్రెస్‌లో హాట్ టిపిక్‌గా మారింది. దానం కిదర్ హై అన్న చర్చ నడుస్తోంది. ఏది ఏమైనా దానం నాగేందర్ పార్టీపై అసంతృప్తితో ఉన్నారన్న ప్రచారానికి మరింత బలం చేకుర్చిన్నట్లైంది. మరి చివరకు దానం దారేటు? పార్టీ లో కొనసాగుతారా? లేక మరోసారి ఏదైనా సంచలన నిర్ణయం తీసుకుంటారా? అన్న ఆసక్తి పొలిటిక్స్ సర్కిల్స్‌లో నెలకొంది.

## ఇండియాకు అమెరికా వైస్ ప్రెసిడెంట్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21,



తెలుగింటి అల్లుడు, అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కుటుంబ సమేతంగా నాలుగు రోజుల పాటు భారతదేశంలో పర్యటించనున్నారు. అమెరికా ఉపాధ్యక్ష బాధ్యతలు చేపట్టిన జేడి వాన్స్.. తొలి భారత పర్యటనకు రానున్నారు. జేడీ వాన్స్ భార్య ఉషా వాన్స్, భారత సంతతికి చెందిన మొదటి అమెరికన్ సెకండ్ లేడీ కావడం విశేషం. భారత పర్యటనలో భాగంగా జేడి వాన్స్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమై, భారత్-అమెరికా ద్వైపాక్షిక సంబంధాలు, ఆర్థిక, వాణిజ్య ఒప్పందాలు, భౌగోళిక రాజకీయ అంశాలు, ఇండో-పసిఫిక్ భద్రత, ంఎ, డ్రోన్ టెక్నాలజీలపై చర్చలు జరపనున్నారు. భారత్-అమెరికా సంబంధాలను మరింత బలోపేతం చేయడంలో కీలకమైనదిగా జేడి వాన్స్ భారత్ పర్యటనను భావిస్తున్నారు. వాణిజ్య ఒప్పందాలు, టారీఫ్‌లు, భౌగోళిక రాజకీయ అంశాలపై జరిగే చర్చలు రెండు దేశాల భవిష్యత్తు సహకారానికి దిశానిర్దేశం చేయనున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడి వాన్స్ తన భార్య ఉషా వాన్స్, ముగ్గురు పిల్లలు (ఇవాన్, వివేక్, మిరాబెల్)తో కలిసి నాలుగు రోజుల భారత పర్యటనకు రానున్నారు. ప్రధానమంత్రి నివాసంలో నరేంద్ర వోదీతో వాన్స్ సమావేశమవుతారు. ఇద్దరి మధ్య కీలక అంశాలపై చర్చలు జరగనున్నాయి. ఈ సమావేశంలో 2030 నాటికి భారత్-అమెరికా ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 500 బిలియన్ డాలర్లకు పెంచే లక్ష్యంతో వాణిజ్య ఒప్పందాలపై చర్చలు జరగనున్నాయి. అమెరికా విధించిన టారీఫ్‌ల వ్యవహారంపై కీలక చర్చలు జరిగే అవకాశం ఉంది. అనంతరం వాన్స్ కుటుంబానికి విందు ఇవ్వనున్నారు ప్రధాని మోదీ. భారత పర్యటనలో జేడీ వాన్స్ కుటుంబం ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్‌లోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలను సందర్శించనుంది. ఏప్రిల్ 21న ఢిల్లీలోని అక్షర్‌ధామ్ స్వామి నారాయణ్ ఆలయం, స్థానిక మార్కెట్‌లనుసందర్శించనున్నారు. ఏప్రిల్ 22న రాజస్థాన్‌లోని జైపూర్‌లో అంబర్ ఫోర్ట్, హవా మహల్ వంటి చారిత్రక ప్రదేశాలను సందర్శించనున్నారు. ఏప్రిల్ 23న ఆగ్రాలోని తాజ్‌మహల్‌ను సందర్శించనున్నారు. ఏప్రిల్ 24న ఉదయం 6:40 గంటలకు ఢిల్లీ నుండి అమెరికాకు తిరిగి ప్రయాణం కానున్నారు. మోదీ విందు తర్వాత, వాన్స్, అతని కుటుంబం జైపూర్‌కు బయలుదేరుతారు. జైపూర్‌లో రాంబాగ్ ప్యాలెస్ హెరిటేజ్ హోటల్‌లో బస చేయనుంది వాన్స్ కుటుంబం. మంగళవారం జైపూర్ లో వివిధ చారిత్రక ప్రదేశాలను సందర్శిస్తారు. జఔఇఖాఅూ ప్రపంచ వారసత్వ ప్రదేశంగా పిలువబడే అంబర్ ఫోర్ట్, హవా మహల్‌ను సందర్శిస్తారు. రాజస్థాన్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో మధ్యాహ్నం జరిగే సభలో జేడి వాన్స్ ప్రసంగిస్తారని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమంలో దౌత్యవేత్తలు, విదేశాంగ విధాన నిపుణులు, భారత ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొనే అవకాశం ఉంది. ట్రంప్ పరిపాలనలో భారత్-అమెరికా సంబంధాలపై ఆయన మాట్లాడే అవకాశం ఉంది. జైపూర్‌లో ఒక రోజు పర్యటన తర్వాత, వాన్స్ కుటుంబం బుధవారం ఆగ్రా తాజ్ మహల్ ను సందర్శిస్తారు. భారతీయ హస్తకళలు, కళాఖండాల ప్రదర్శనకు ప్రసిద్ధి చెందిన ఓపెన్-ఎయిర్ ఎంపోరియం అయిన శిల్పగ్రామ్‌ను కూడా పర్యటిస్తారు. అనంతరం తిరిగి జైపూర్ చేరుకుంటారు. ఏప్రిల్ 24న ఉదయం భారత్ పర్యటన ముగించుకుని అమెరికా బయలుదేరుతారు. భారత్ పర్యటనలో భాగంగా జేడీ వాన్స్ సతీమణి ఉషా వాన్స్ స్వస్థలం ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించే అంశంపై క్లారిటీ లేదు. ఇప్పటి వరకు ఉన్న షెడ్యూల్ ప్రకారం వాన్స్ కుటుంబం ఉత్తరాది రాష్ట్రాల్లో మాత్రమే పర్యటించే అవకాశం ఉంది. ఉషా వాన్స్ (ఉషా బాల చిలుకూరి వాన్స్), మొట్టమొదటి ఆసియా అమెరికన్, హిందూ అమెరికన్ ద్వితీయ మహిళగా చరిత్ర సృష్టించారు. ఉషా కాలిఫోర్నియాలోని శాన్ డియాగోలో తెలుగు భారతీయ వలస కుటుంబంలో జన్మించారు. ఉషా తల్లిదండ్రులు క్రిష్ చిలుకూరి, లక్ష్మి చిలుకూరి, ఇద్దరూ ప్రొఫెసర్లు ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారు. ఆమె పూర్వీకులు కృష్ణా జిల్లా ఉయ్యూరు మండలం సాయిపురం తూర్పు గోదావరి జిల్లా చాగల్లు మండలం మార్కొండపాడు గ్రామానికి చెందిన వారు. ఉషా వృత్తి పరంగా న్యాయవాది. ఉషా, జేడీ వాన్స్ యేల్ లా స్కూల్‌లో కలుసుకున్నారు. 2014లో కెంటకీలో హిందూ సంప్రదాయంలో మతాంతర వివాహం చేసుకున్నారు. జేడీ వాన్స్ క్రిస్టియన్ మతాన్ని అనుసరిస్తారు, అయితే ఉషా హిందూ మతాన్ని గౌరవిస్తారు. జేడి ఉషా దంపతులకు ముగ్గురు పిల్లలు. ఇవాన్, వివేక్, మిరాబెల్. 2024 అమెరికా ఎన్నికల్లో ఉషా జేడి వాన్స్ రాజకీయ ప్రచారంలో కీలక పాత్ర పోషించారు.

## జార్ఖండ్ లో మరో భారీ ఎన్ కౌంటర్

హైదరాబాద్

జార్ఖండ్ రాష్ట్రంలో మరో భారీ ఎన్ కౌంటర్ జరిగింది. పోలీసుల కాల్పుల్లో ఆరుగులు మావో యిస్టులు మృతి చెందారు. భద్రతాబలగాలు, మావోయిస్టుల మధ్య కాల్పులు కొన సాగాయి. ఘటనా స్థలంలో పోలీసులు భారీ ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. ఆటవీ ప్రాంతంలో కూంబింగ్ నిర్వహిస్తున్న పోలీసులకు మవోయి స్టులు ఎదురుపడటంతో కాల్పులు జరిపినట్లు తెలిపారు. బొకారో జిల్లాలో సీఆర్పిఎఫ్ కోబ్రా కమాండోలతో జరిగిన ఎన్కౌంటర్లో ఆరుగురు నక్సలైట్లు మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. లాల్పానియా ప్రాంతంలోని లుగు హిల్స్ ప్రాంతంలో ఈ కాల్పులు జరిగాయి. 209 కమాండో బెటాలియన్ ఫర్ రిసొల్యూట్ యాక్షన్ కోబ్రా దళాలు ఈ ఆపరేషన్ నిర్వహించాయి, ఇందులో ఆరుగురు మావోయిస్టులు మరణించినట్లు పోలీస్ అధికార వర్గాలు తెలిపాయి.



## క్రాస్ ఓటింగ్ పైనే బీజేపీ ఆశలు

హైదరాబాద్, ఏప్రిల్ 21, (

హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటింగ్ కు దూరంగా ఉండాలని బీఆర్ఎస్ నిర్ణయించుకుంది. బీఆర్ఎస్ పార్టీకి సంఖ్యా బలం లేదు కాబట్టి బీఆర్ఎస్ నుండి అభ్యర్థిని నిలబెట్టలేదని ఆ పార్టీ నేత కేటీఆర్ ప్రకటించారు. బీఆర్ఎస్ పార్టీ ఎవరికీ మద్దతివ్వదు.. ఎవరూ కూడా 24వ తేదీన ఓటు వేయకూడదని ప్రకటించారు. పోటీలో ఉన్న ఎంఐఎం, బీజేపీ పార్టీలు రెండు ఒక్కటే.. ఎవరికీ మద్దతు ఇవ్వం, ఎవరికీ ఓటు వెయ్యమని ప్రకటించారు. విప్‌ను ధిక్కరించి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఓటు వేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలు దాదాపు ఏకపక్షంగానే జరగనుంది. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలో మొత్తం ఓట్లు 110 ఉన్నాయి. ఇందులో 81 మంది కార్పొరేటర్లు, 29 మంది ఎక్స్‌అఫిషియో సభ్యులు ఉన్నారు. 3 డివిజన్లు ఖాళీగా ఉన్నాయి. ఇప్పటికి ఎంఐఎం పార్టీ బలం 49 ఓట్లు. 1 ఎంపీ, 7 ఎమ్మెల్యేలు, 1 ఎమ్మెల్సీ, 40 మంది కార్పొరేటర్లు ఉన్నారు. ఆ పార్టీ అభ్యర్థి పోటీలో ఉన్నారు. గ్రేటర్ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ బలం 25 మాత్రమే. 3 రాజ్యసభ ఎంపీలు, 2 ఎమ్మె ల్సీలు, 5 ఎమ్మెల్యేలు, 15 మంది కార్పొరేటర్లు బీఆర్ఎస్ పార్టీకి ఉన్నారు. బీజేపీ పార్టీ బలం 19 ఓట్లు. 1 ఎంపీ, 1 ఎమ్మెల్సీ, 19 మంది కార్పొరేటర్లు ఉన్నారు. అయితే ఈ పార్టీ అభ్యర్థిని నిలబెట్టింది. దీంతో పోటీ అనివార్యమయింది. కాంగ్రెస్ పార్టీ బలం 14 ఓట్లు మాత్రమే. 1 రాజ్యసభ ఎంపీ, 4 ఎమ్మె ల్సీలు, 2 ఎమ్మెల్యేలు, 7 కార్పొరేటర్లు ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ మజ్లిస్ కు సపోర్టు చేయాలని నిర్ణయించింది. ఎంఐఎం పార్టీ 49 ఓట్లతో బలంగా ఉండటం.. కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇస్తుండడంతో ఎంఐఎం పార్టీ విజయం దాదాపు ఖాయంగా కనిపిస్తుంది. గెలవడానికి అవకాశం లేకపోయినప్పటికీ చివరి క్షణంలో బీజేపీ అభ్యర్థిని నలిబెట్టింది. గెలిచే అవకాశం లేకపోతే ఎందుకు నిలబెడతామని ప్రశ్నిస్తున్నారు. సీరియస్ గానే ఆ పార్టీ నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. అంతర్గతంగా ఏమైనా ఆకర్ష్ ఆపరేషన్ చేశారో లేదో .. ఓటింగ్ రోజున తేలే అవకాశం ఉంది. ఎలాంటి ప్రయత్నాలు లేకపోతే మాత్రం.. మజ్లిస్ అభ్యర్థి సులువుగా గెలవడం ఖాయంగా కనిపిస్తోంది. మాములుగా అయితే బీజేపీ కన్నా మజ్లిస్ తో బీఆర్ఎస్ కు అనుబంధం ఎక్కువ. అయితే బీఆర్ఎస్ అధికారం కోల్పోయాక మజ్లిస్ కాంగ్రెస్ పార్టీకి దగ్గర అయింది. అందుకే ఆ పార్టీకి ఓటు వేయకూడదని నిర్ణయించుకున్నారు.

# టార్గెట్ సౌత్ సాధ్యమేనా

కేంద్రంలో వరుసగా మూడు పర్యాయాలు అధికారంలోకి వచ్చి, దేశవ్యాప్తంగా తిరుగులేని విజయాలు సాధిస్తున్న బలమైన భారతీయ జనతా పార్టీ కి రాజకీయంగా దక్షిణ భారతంలో ఆశించిన స్థాయిలో పట్టు చిక్కడం లేదు. దానికి ఒక దశాబ్దంగా ఈ పార్టీ వేస్తున్న ఎత్తుగడలు, చేస్తున్న ప్రయోగాలు ఫలప్రదం కావ డం లేదు. 129 లోక్‌సభ స్థానాలు ఉన్న దక్షిణాదిలోని ఐదు రాష్ట్రాలలో బీజేపీ 29 లోక్ సభ స్థానాలకు మించి గెలువలేక పోయింది.లోకసభ ఎన్నికల సందర్భంగా మిషన్ దక్షిణాది వ్యూహంలో భాగంగా 50కి పైగా లోక్‌సభ స్థానాలలో విజయం సాధించాలనే బీజేపీ ఆశలు నెరవేరక పోగా కేరళ, తమిళనాడులలో ఎన్ని ప్రయోగాలు చేసినా ఖాతానే తెరవలేదు. బలం ఉన్న కర్ణాటకలో గతం కంటే ఎనిమిది లోక్‌సభ స్థానా లు తగ్గితే, పొత్తులో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో మూడు లోక్‌సభ స్థానాలలో గెలువగ లిగిందిఒక్క తెలంగాణలోనే గతం కంటే రెట్టింపు సంఖ్యలో 8 లోక్‌సభ స్థానాలలో విజయం సాధించి, పరువు కాపాడు కోగలిగింది. నిధుల కేటాయింపులో మోదీ ప్రభుత్వం దక్షిణాదిపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నదని, లోక్‌సభ నియోజక వర్గాల పునర్విభజన ద్వారా దక్షిణాది ప్రాబల్యం దెబ్బ తీయాలని చూస్తున్నదనే ఆరోపణలు ఉన్నాయి.గత లోక్‌సభ ఎన్నికలలో సొంత బలంతో దక్షిణాదిలో ఎదగాలనే రాజకీయ వ్యూహం ఫలించలేదు. దీంతో దక్షిణాదిలో రాజకీయంగా బలపడటానికి, కాంగ్రెస్ దాని మిత్రపక్షాలను బలహీన పరచటానికి బీజేపీ తన రాజకీయ వ్యూహాలను మార్చుకుంటున్నట్లుగా కనిపిస్తుంది. 2024 లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో జనసేన, తెలుగుదేశం పార్టీలతో చివరి నిమిషంలో, కర్ణాటకలో జేడీఎస్ తోనూ పొత్తు పెట్టుకోవటం బీజేపీకి రాజకీయంగా కలిసి వచ్చింది. కాబట్టి, దక్షణ భార తంపై రాజకీయంగా పట్టు సాధించాలన్నా, కాంగ్రెస్ దాని బలమైన మిత్రపక్షం డీఎంకేని బలహీన పరచాలన్నా 39 లోక్‌సభ స్థానా లు ఉన్న పెద్ద రాష్ట్రమైన తమిళనాడుపై పట్టు సాధించాల్సి ఉంటుంది.వ్యూహం లో భాగంగానే తన పాత మిత్రపక్షమైన అన్నా డీఎంకేతో మరొకసారి భారతీయ జనతా పార్టీ పొత్తుకి సిద్ధమైంది. ఇది రాజకీయ వర్గాలను ఆశ్చర్య పరిచిందనే చెప్పాలి. ద్రవిడ పార్టీల సహకారం లేకుండా తమిళనాడుపై పట్టు సాధించలేమని గత లోక్‌సభ ఎన్నికలు నిరూపించాయి. ఈ నేపథ్యంలో తమిళనాడులో డీఎంకే, కాంగ్రెస్, వీసీకే, ఐయుఎంఎల్, వామపక్ష పార్టీల కూటమిని ఎదుర్కొని పాగా వేయాలంటే అన్నా డీఎంకేతో పొత్తు అనివార్యమని భావించారు.మేరకు అమిత్ షా తన రాజకీయ వ్యూహాలలో భాగంగా అనూహ్య నిర్ణయం తీసుకున్నారనే చెప్పాలి. 2026లో తమిళనాడులో జరగనున్న శాసనసభ ఎన్నికలలో డీఎంకేని ఓడించడం ద్వారా 2029 లోక్‌సభ ఎన్నికలలో తమిళనాడులో పట్టు సాధించాలనేది ఆ పార్టీ వ్యూహం వలె ఉన్నది. గత లోక్‌సభ ఎన్నికలలో 8 చిన్న పార్టీలతో పొత్తు పెట్టుకుని అన్నామలై లాంటి యంగ్ లీడర్‌తో పోరాటం చేసినా ఒక్క లోక్‌సభ స్థానాన్ని కూడా గెలువలేక పోయింది.లోక్‌సభలో ఐదవ అతిపెద్ద పార్టీగా ఉన్న డీఎంకేని, దక్షిణాది నుంచి కేంద్ర ప్రభుత్వం కంట్లో నలుసుగా మారిన ఎంకే స్టాలిన్‌ని దెబ్బ తీయటానికి షా రూ పొందించిన మంత్రాంగంగా పై పొత్తును భావిస్తున్నారు. జయలలిత మరణం తర్వాత అనేక సవాళ్లను ఎదుర్కొని మాజీ ముఖ్యమంత్రి పళనిస్వామి తమిళనాడులో అన్నా డీఎంకేని బలమైన పార్టీగా నిలుపగలిగారు.2024 లోక్‌సభ ఎన్నికలలో ఆ పార్టీ ఒంటరిగా 23 శాతం ఓట్లను సాధించింది కనుకే అన్నా డీఎంకే, బీజేపీ జత కడితే రెండు పార్టీల బలం 41 శాతం అవుతుంది. ఈ రకంగా డీఎంకే కూటమికి బలమైన ప్రత్యర్థిగా నిలబడవచ్చన్నది షా అంచనా. పన్నీరు సెల్వం, దినకరన్ లాంటి వాళ్ళని కూడా తమవైపుకు తిప్పుకొని డీఎంకేకి గట్టి పోటీ ఇవ్వాలనేది ఆయన వ్యూహంగా కనిపిస్తుంది.మరొకవైపు సినీ హీరో విజయ్ పార్టీ టీవీకే చీల్చే ఓట్లుకూడా తమిళనాడు రాజకీయాలను ప్రభావితం చేయబోతున్నాయి. తమిళనాడులో షా ఎత్తుగడతో డీఎంకే, కాంగ్రెస్‌లు కొంత ఆత్మరక్షణలో పడినట్లుగానే కనిపిస్తున్నది. కర్ణాటకలో జేడీ(ఎస్)తో, ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం, జనసేనలతో, తమిళనాడులో అన్నా డీఎంకేతో ఆయా రాష్ట్రాలలో పాగా వేసి, ప్రత్యర్థి పార్టీల దూకుడుకు కళ్లెం వెయ్యడమే బీజేపీ 'ప్లాన్‌బి'గా కనిపిస్తున్నది. దక్షిణాదిలో బలం పెంచుకోవడానికి ఇక్కడి రాష్ట్రాల నుంచి బీజేపీకి కొత్త జాతీయ అధ్యక్షుడిని ఎంపిక చేయాలన్నది ఆ పార్టీ వేస్తున్న మరొక ఎత్తుగడగా విశ్లేషకులు భావిస్తున్నారు. గతంలోనూ తమిళనాడు నుంచి జానా కృష్ణమూర్తి, ఆంధ్రప్రదేశ్ నుంచి వెంకయ్య నాయుడు, తెలంగాణ నుంచి బంగారు లక్ష్మణ్ లాంటి వారు బీజేపీ జాతీయ అధ్యక్షులుగా పని చేశారు.తమిళనాడు నుంచి అన్నామలై, తెలంగాణ నుంచి కిషన్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ నుంచి పురంధరేశ్వరి బీజేపీ జాతీయ అధ్యక్ష పదవి రేసులో వినపడుతున్న పేర్లు. ఆ పార్టీ జాతీయ అధ్యక్ష పదవికి దక్షిణాది రాష్ట్రాలకు చెందిన వారిని ఎంపిక చేయటం ద్వారా తమది ఉత్తరాది పార్టీ మాత్రమే కాదు,దక్షిణాదికి కూడా ప్రాధాన్యం ఇస్తుందనే సంకేతం ప్రజలలోకి పంపాలనేది పార్టీ వ్యూహం అంతరార్థంగా కనిపిస్తున్నది. రాబోయే లోక్‌సభ ఎన్నికల నాటికి దక్షిణాదిలో బలపడటానికి ఏ ఒక్క చిన్న అవకాశాన్ని కూడా వదులుకోవడానికి భారతీయ జనతా పార్టీ ఇష్టపడటం లేదు. దేశంలో ఇప్పటికే బీజేపీ 16 రాష్ట్రాలలో, దాని మిత్రపక్షాలు ఆరు రాష్ట్రాలలో అధికారంలో ఉన్నాయి. 18వ లోక్‌సభ ఎన్నికల ఫలితాలలో పార్టీ కొంత బలహీన పడినట్లుగా కనిపించినా లోక్‌సభ ఎన్నికల అనంతరం ఐదు రాష్ట్రాలలో ఎన్నికలు జరిగితే, ఇప్పటికే అధికారంలో ఉన్న హర్యానా, మహారాష్ట్ర ఎన్నికలలోనూ దానిని నిలబెట్టుకోవచ్చు. ఇండియా కూటమిలోని ఆమ్ ఆద్మీ పార్టీని ఓడించి 27 సంవత్సరాల తర్వాత ఢిల్లీలో అధికారాన్ని సొంతం చేసుకోవడం ద్వారా మరోసారి బీజేపీ తన బలాన్ని నిరూపించుకుంది.

# ఎమ్మెల్సీ అనంతబాబుకు ఉచ్చు

కాకినాడ. ఏప్రిల్ 21 (న్యూస్ పల్స్)

తన దగ్గర కారు డ్రైవర్‌గా పనిచేస్తున్న దళిత కారు డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యం ను హత్య చేసి ఆపై డోర్ డెలివరీ చేసిన సంఘటన పై ఏపీ ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది.. దీనిపై తమకు ఇంకా సరైన న్యాయం జరగలేదంటూ మృతుడి కుటుంబికులు ఎన్నికలకు ముందు చంద్రబాబును కలిసి విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దీనిపై న్యాయ విచారణ చేపట్టి న్యాయం చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే ఇప్పుడు ఏపీ ప్రభుత్వం ఈ సంఘటనపై న్యాయ విచారణకు ఆదేశించింది.. కాకినాడకు చెందిన దళిత యువకుడు వీధి సుబ్రహ్మణ్యం రంపచోడవరంకు చెందిన వైసీసీ ఎమ్మెల్సీ అనంతబాబు దగ్గర కారు డ్రైవర్‌గా పనిచేసేవాడు.. చాలా కాలంగా పనిచేస్తున్న సుబ్రహ్మణ్యం మానేశాడు.. ఇదిలా ఉంటే 2022 మే 19న ఇంటి నుంచి వెళ్లిన సుబ్రహ్మణ్యం తిరిగి రాలేదు. అయితే తెల్లవారు జామున ఓ కారులో గుర్తు తెలియని వ్యక్తి సుబ్రహ్మణ్యం మృతదేహం తీసుకొచ్చి వదిలి వెళ్లిపోయాడు. ఈ సంఘటన అప్పట్లో తీవ్ర సంచలనం రేకెత్తించింది. దళిత సంఘాలు పెద్ద ఎత్తున నిరసనకు దిగాయి.. అయితే వైసీపీ ప్రభుత్వం నిందితున్ని కాపాడుతోందని ఆరోపణలు కూడా వెల్లువెత్తాయి.. ఈక్రమంలోనే అత్యంత దారుణంగా హత్య చేసి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ అనంత బాబు పై కాకినాడ జిల్లా పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే అప్పట్లో పోలీసుల వైఖరిపై తీవ్రస్థాయిలో రాష్ట్ర వ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తాయి. ఎట్టకేలకు ఎమ్మెల్సీ అనంతబాబును అరెస్ట్‌చేసి రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు పోలీసులు.. రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించిన వైసీపీ ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్ అలియాస్ అనంత బాబు డోర్ డెలివరీ కేసులో న్యాయ విచారణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. ఈ న్యాయ విచారణలో ప్రాసిక్యూషన్ కు సహాయం చేయడానికి ప్రత్యేక న్యాయవాదిగా ప్రముఖ సీనియర్ న్యాయవాది, ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ మెంబర్ మరియు మానవ హక్కుల రక్షణ కోసం సుదీర్ఘంగా పోరాటం చేస్తున్న ముప్పాళ్ళ సుబ్బారావును నియమించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 538 ని విడుదల చేసింది. దళిత యువకుడు వీధి సుబ్రహ్మణ్యం కుటుంబానికి ముప్పాళ్ళ సుబ్బారావు అండగా నిలిచారు. వీధి సుబ్రహ్మణ్యం కుటుంబానికి న్యాయస్థానాల్లో పోరాటం చేసేందుకు నేనున్నానంటూ నిలబడ్డారు. ముప్పాళ్ళ సుబ్బారావు మడమతిప్పని పోరాటం వల్ల ఎమ్మెల్సీ అనంత బాబుకు స్థానిక న్యాయస్థానాల్లో బెయిల్ లభించలేదు. చివరికి సుప్రీంకోర్టు వరకు వెళ్లాల్సి వచ్చింది. ప్రస్తుతం అనంత బాబు బెయిల్ పై ఉన్నారు. దళిత యువకుడు వీధి సుబ్రహ్మణ్యం హత్య కేసులో నిందితులు తప్పించుకునే విధంగా పోలీసులు చార్చిషీట్ రూపకల్పన చేశారన్న ఆరోపణలు ఉన్నాయి.. హత్య సంఘటన అనంతరం 88 రోజులకు దాఖలు చేసిన చార్చిషీట్‌ను అప్పట్లో న్యాయ స్థానం తిరస్కరించింది. అందులో సాంకేతి ఆధారాలు, నిందితుల కదలికలు తదితర అంశాలు లేకుండా చార్జిషీట్‌లో లేకపోవడమే తిరస్కరణకు కారణమని బాధితుల తరపున వాదించిన న్యాయవాది సుబ్బారావు వెల్లడించారు. 2023 ఏ?రపిల్ 14న అనుబంధ చార్జిషీట్‌ను వేశారు. గడువులో దాఖలు చేయకుండా నిందితుడుకు బెయిల్ వచ్చేవిధంగా అప్పటి ఎస్పీ, డీఎస్పీ ఆలస్యం చేశారని విమర్శలున్నాయి.. అప్పట్లో తానే హత్యచేశానని విచారణలో ఎమ్మెల్సీ అనంతబాబు అంగీకరించినట్లు మీడియా సమావేశంలో ఎస్పీ వెల్లడించారు కూడా.. చార్చిషీట్ ఆలస్యం వల్లనే మద్యంతర బెయిల్ వచ్చిందని దళిత సంఘాలు ఆరోపిస్తున్నాయి. అయితే మృతుడి తల్లితండ్రలు నూకాలమ్మ,సత్యనారాయణలు మాత్రం మూడేళ్లుగా న్యాయపోరాటం చేస్తున్నారు. ఈ కేసును రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బాధితులకు న్యాయం జరిగేలా విచారణకు ఆదేశిస్తారని భావిస్తూ వచ్చారు. సరిగ్గా ఇప్పుడు అదే జరిగింది. తీవ్ర సంచలనం సృష్టించిన ఈ కేసులో ప్రత్యేక కౌన్సిల్ ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఒక న్యాయవాదిగా మంచి ట్రాక్ రికార్డు కలిగిన ముప్పాళ్ళ సుబ్బారావును ఈ కేసులో సహాయం చేయడానికి ప్రత్యేక న్యాయవాదిగా నియమించడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం అవుతోంది. ఎమ్మెల్సీ అనంత బాబు కేసులో న్యాయం గెలుస్తుందన్న నమ్మకం ఇప్పుడు వీధి సుబ్రహ్మణ్యం కుటుంబంతో పాటు దళితుల్లోనూ కలుగుతోందంటున్నారు..

# కారుమూరి మెడకు 690 కోట్ల టీడీఆర్ స్కాం

ఏలూరు. ఏప్రిల్ 21

ఈ స్కాంలో మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు మొత్తం 754 కోట్ల రూపాయల విలువచేసే బాండ్లు జారీ చేస్తే అందులో దాదాపు 691 కోట్ల రూపాయల మేర అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ఏలూరు జిల్లా వైసీపీ ఆత్మీయ సమావేశంలో ఆయన చేసిన హాట్ కామెంట్స్ ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో ప్రకంపనలు రేపుతున్నాయి. ఆయన చేసిన కామెంట్స్ కూటమి ప్రభుత్వంతో పాటు మళ్ళీ పాత కేసులను బయటకు తోడేలా చేసేయంటూ టాక్ విన్పిస్తోంది.ఇటీవల ఎంపీపీ ఎన్నికల సమయంలో టిడిపి నాయకులు చేసిన వ్యవహారాన్ని ప్రస్తావిస్తూ, రాష్ట్రంలో వైసిపిపై దాడులు చేస్తే మళ్లీ తాము అధికారంలోకి వచ్చిన తర్వాత గుంటూరు వరకు ఇంటి నుండి బయటకు లాగి కొడతామనీ, గుంటూరు తర్వాత నరికి చంపేస్తామని కారుమూరి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ఏపీలో పెను దుమారాన్నే రేపుతున్నాయి. ఈ కామెంట్స్ పై ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన కూటమి నేతలంతా తీవ్రంగా స్పందించారు. తణుకు నియోజవర్గంలో కొందరు టిడిపి నాయకులు కారుమూరి వల్ల తమకు ప్రాణహాని ఉందంటూ పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు కూడా చేశారు.ఎప్పుడు సైలెంట్ గా ఉండే కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ సైతం కారుమూరి వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నరసాపురంలో జరిగిన సభలో మాట్లాడుతూ?రాజకీయ నాయకులు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం మంచిది కాదన్న హెచ్చరించిన వర్మ?ఆ తర్వాత పాలకొల్లు నియోజకవర్గంలో జరిగిన సభలో మాత్రం కారుమూరిపై అగ్గిమీద గుగ్గిలం అయ్యారు. ఎన్డీఏ కూటమి పార్టీల కార్యకర్తల జోలికి వస్తే చేతులు, కాళ్లు నరికేస్తానంటూ కేంద్రమంత్రి ఘాటుగా వ్యాఖ్యలు చేశారు.ఎవరినైనా చంపడానికి చేతులు లేకుండా, నడవడానికి కాళ్లు లేకుండా చేస్తానంటూ కారుమూరిని హెచ్చరించారు. ఎఆఖీ బాండ్ల స్కాంలో వందల కోట్లు అవినీతి చేసిన కారుమూరి నాగేశ్వరరావు త్వరలో జైలుకెళ్లడం ఖాయం అన్నారు. అయితే వర్మ చేసిన వ్యాఖ్యలు చూస్తుంటే ఇక కారుమూరి నాగేశ్వరరావు జైలుకి వెళ్లడం తప్పదంటూ రకరకాల టాక్స్ పొలిటికల్ సర్కిల్స్ లో విన్పిస్తున్నాయి. నెక్ట్ లిస్టులో కారుమూరి పేరు ఉందంటూ ఇప్పుడు అంతా చర్చించుకుంటున్నారట.ఎఆఖీ బాండ్ల స్కాంలో వందల కోట్లు అవినీతికి కారుమూరి పాల్పడ్డారంటూ కేంద్ర మంత్రి వర్మ చేసిన కామెంట్లు ఇప్పుడు హాట్ టాపిగ్గా మారాయి. టీడీఆర్ బాండ్ల స్కాంలో అసలేం జరిగిందంటూ ఇప్పుడు అంతా ఆరా తీస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో పౌరసరఫరాల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన కారుమూరి..తన సొంత నియోజకవర్గమైన తణుకు పట్టణంలో అభివృద్ధి పేరుతో భారీ ఎత్తున సేకరించిన భూములపై ప్రస్తుత తణుకు ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ ఆరా తీస్తున్నారంట.తణుకు మున్సిపాలిటీలో టీడీఆర్ బాండ్ల స్కాంపై ఇప్పటికే ఏసీబీ దర్యాప్తు చేస్తోంది. వాస్తవానికి 2014 నుండి 19 వరకు అప్పటి తణుకు ఎమ్మెల్యే రాధాకృష్ణ తణుకు పట్టణ అభివృద్ధి కోసం 6వేల గజాలకు బాండ్లు ఇచ్చారు. అయితే 2019 నుండి 24 వరకు అప్పటి ఎమ్మెల్యేగా ఉన్న కారుమూరి నాగేశ్వరరావు ఏకంగా 6 లక్షల గజాల వరకూ బాండ్లు ఇవ్వడంతో తీగలాగితే డొంక కదిలింది అన్నట్లు రాష్ట్రంలోనే భారీగా టీడీఆర్ బాండ్స్ స్కాం బయటపడేందుకు కారణమైందట.ఈ స్కాంలో మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు మొత్తం 754 కోట్ల రూపాయల విలువచేసే బాండ్లు జారీ చేస్తే అందులో దాదాపు 691 కోట్ల రూపాయల మేర అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీనిపై ఇప్పటికే ఏసీబీ విచారణ పూర్తయిందని..త్వరలోనే నివేదికను ప్రభుత్వానికి సమర్పించే అవకాశం ఉందట. అయితే ఏసీబీ నివేదికలో కారుమూరి అవినీతికి పాల్పడినట్లు రుజువైతే ఆయన జైలుకెళ్లడం తప్పదనే చర్చ జరుగుతోంది. అయితే ఏసీబీ సమర్పించే నివేదికలో ఏముందనే దానిపై ఇప్పుడు సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# బీసీ సభలో ఓసీ నాయకుడు హవా

విజయవాడ. ఏప్రిల్ 21

సజ్జల ఈజ్ బ్యాక్.. అవును కొంతకాలంగా అజ్ఞాతంలో ఉన్న సజ్జల ఇప్పుడు మీడియా ముందుకొచ్చారు. ఆయన కమ్ బ్యాక్ కోసం వైసీపీ ఏకంగా ఓ సభ పెట్టుకున్నట్టు తెలుస్తోంది. అయితే ఆ సభ బీసీలది. మరి బీసీ సభలో ఓసీ నాయకుడు సజ్జల ఎందుకు అనే అనుమానం అందరికీ రావడం కామన్. సభ బీసీలది అయినా వైసీపీలో బీసీల తరపున మాట్లాడే నాయకులెవరూ లేరని కాబోలు సజ్జలని తెరపైకి తెచ్చారు. ఆయనతోనే ఉపన్యాసం ఇప్పించారు. వైసీపీ బీసీల పార్టీ అని చెబుతూ.. బీసీలకు పెద్దగా మాట్లాడే ఛాన్స్ ఇవ్వకుండా సజ్జలే లీడ్ తీసుకోవడం ఇక్కడ విశేషం. దీంతో టీడీపీ నేతలు ఓ రేంజ్ లో ట్రోలింగ్ మొదలు పెట్టారు. వైసీపీలో బీసీ నేతల పరిస్థితి ఏంటో ఈ సభతోనే అర్థమైపోయిందని అంటున్నారు టీడీపీ నేతలు.ఇటీవల కొంతకాలంగా సజ్జల రామకృష్ణారెడ్డి పార్టీ కార్యక్రమాల్లో కనపడ్డంలేదు. సహజంగా జగన్ ఎక్కడుంటే ఆయన కూడా అక్కడ ఉండాలి. కానీ ఆయన లేకుండానే జగన్ నాలుగైదు సార్లు జనంలోకి వచ్చారు. పార్టీ ఆఫీస్ లో కూడా మీటింగ్ లు జరిగాయి. సజ్జల లేకపోవడంతో చాలామందికి చాలా అనుమానాలొచ్చాయి కానీ, ఆయన ఇప్పుడు సడన్ ఎంట్రీ ఇవ్వడం విశేషం. ఇటీవల పొలిటికల్ అఫైర్స్ కమిటీ నాయకత్వం కూడా సజ్జలకే జగన్ అప్పగించడం మరో విశేషం. దీంతో జగన్ వద్ద ఆయన ప్రయారిటీ ఏమాత్రం తగ్గలేదని రుజువైంది.అధికారంలో ఉన్నప్పుడు సకల శాఖల మంత్రి అనే అపవాదు మోశారు సజ్జల. పార్టీ ఓడిపోయిన తర్వాత చాలామందికి ఆయన టార్గెట్ అయ్యారు. కొందరు బయటపడి మాట్లాడేశారు, మరికొందరు సైలెంట్ గా ఉన్నారు. ఇంకొందరు ఏకంగా పార్టీ నుంచి బయటకొచ్చేసి కోటరీ అంటూ కేకలు వేశారు, కానీ ఫలితం లేదు. జగన్ మాత్రం సజ్జలపై పూర్తి నమ్మకంతో ఉన్నారు. పార్టీ వ్యవహారాల్లో ఆయనకు పెద్దపీట వేశారు. ఇక తాజాగా బీసీ మీటింగ్ కూడా సజ్జల నేతృత్వంలోనే జరిగింది.వైసీపీ బీసీ సెల్ మీటింగ్ కి మాజీ మంత్రులు జోగి రమేష్, ధర్మాన కృష్ణదాస్, కారుమూరి నాగేశ్వరరావు, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ యాదవ్ సహా అన్ని జిల్లాలనుంచి బీసీ నేతలు హాజరయ్యారు. అయితే కీలక ఉపన్యాయం మాత్రం సజ్జలదే. బీసీలంటే బ్యాక్ బోన్ క్యాస్ట్ అనే విషయాన్ని జగన్ నిరూపించారని అన్నారు సజ్జల. వైసీపీ నేతలు ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు చేయాలని, పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయాలని సూచించారు. గతంలో కంటే మెరుగ్గా పూర్తిస్థాయి కమిటీలను ఈసారి నియమించుకుందామని అన్నారాయన. విశాఖలో బీసీ మహిళను మేయర్ పీఠం నుంచి తప్పించారని విమర్శించారు.అంతా బాగానే ఉంది కానీ సజ్జల రీఎంట్రీ కోసం బీసీ మీటింగ్ ని ఎంచుకోవడం హాస్యాస్పదం అంటున్నారు టీడీపీ నేతలు. బీసీ పార్టీ అంటే టీడీపీయేనని, బీసీలకు అవకాశాలిచ్చి, నేతలుగా ఎదిగే తోడ్పాటునిచ్చింది, ఇస్తోంది కూడా టీడీపీయేనని చెప్పారు. బీసీల గురించి మాట్లాడే అర్హత వైసీపీకి లేదని వారు కౌంటర్లిచ్చారు.

# వేగంగా గిరిజన వర్శిటీ పనులు

విజయనగరం. ఏప్రిల్ 21 (

కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయం నిర్మాణం పూర్తికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున అన్ని విధాలుగా సహకరిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. విజయనగరం జిల్లా మెంటాడ మండలం కుంటినవలసలో గిరిజన యూనివర్సిటీ నిర్మాణం జరుగుతోంది. కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టీ.వీ. కట్టిమణి, డీన్ ప్రొఫెసర్ ఎం.శరత్ సీఎం చంద్రబాబును కలిశారు. ఈ సందర్భంగా కేంద్ర గిరిజన యూనివర్సిటీ నిర్మాణ పనులు, తాజా పరిస్థితులపై వారితో సీఎం చంద్రబాబు మాట్లాడారు.గిరిజన వర్సిటీ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.800 కోట్లు కేటాయించింది. అందులో ఇదివరకే రూ.340 కోట్ల నిధులు విడుదల అయ్యాయి. మొత్తం 561 ఎకరాల గిరిజన యూనివర్సిటీ ప్రాంగణంలో అడ్మిన్ బిల్డింగ్‌తో పాటు వసతి భవనాలు, అకడమిక్ బ్లాక్స్ నిర్మాణం జరుగుతోంది. ఈ పనులు వేగవంతం చేయాలని వీసికి సీఎం చంద్రబాబు సూచించారు. ఏడాదిలోగా నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తేవాలన్నారు. నిర్మాణాల పూర్తికి రాష్ట్ర ప్రభుత్వ పరంగా పూర్తిగా సహకరిస్తామని చంద్రబాబు వర్సిటీ వీసీకి చెప్పారు. యూనివర్సిటీకి తాగునీటి సరఫరా, విద్యుత్ సౌకర్యం, అప్రోచ్ రోడ్ పనులను త్వరితగతిన పూర్తిచేస్తామన్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వ అధికారులు వేగంగా పనులు చేపట్టాలని సంబంధిత అధికారులకు సీఎం ఆదేశాలు ఇచ్చారు. వర్సిటీకి 2 కిలోమీటర్ల మేర అప్రోచ్ రోడ్ పనులు పూర్తి చేయాలని వీసి చెప్పగా... ఆ పనులు వెంటనే ప్రారంభిస్తామని చంద్రబాబు అన్నారు. 100 మంది టీచింగ్ స్టాఫ్ అవసరం కాగా, ప్రస్తుతం కేవలం 18 మంది మాత్రమే ఉన్నారని అధికారులు తెలిపారు. సిబ్బందిని మరింత పెంచాల్సిందిగా కోరుతూ ప్రధాని మోదీకి లేఖ రాస్తానన్నారు సీఎం చంద్రబాబు. మే నెలలో నిర్వహించే యూనివర్సిటీ స్నాతకోత్సవానికి రావాల్సిందిగా కోరుతూ ప్రధాని మోదీకికి లేఖ రాస్తామని సీఎం చంద్రబాబు అన్నారు.2018లో గత టీడీపీ ప్రభుత్వ హయాంలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు అయింది. అప్పటి నుంచి అద్దె భవనాల్లో విద్యార్థులకు క్లాసులు నిర్వహిస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వం వర్సిటీ నిర్మాణ పనులను పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వల్ల ఏదీ ముందుకు సాగలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత వర్సిటీ నిర్మాణంపై మరోసారి దృష్టిసారించింది. ప్రస్తుతం 600 మంది విద్యార్థులు వివిధ కోర్సులు చదువుతుండగా.. సొంత భవనాలు పూర్తయితే విద్యార్థుల సంఖ్య మరింత పెరుగుతుంది. ఉద్యోగం సాధించేలా, నైపుణ్యం పెంచేలా బోధన ఉండేలా చూడాలని సీఎం చంద్రబాబు గిరిజన యూనివర్సిటీ అధికారులను కోరారు. ప్రస్తుత సమాజ అవసరాలకు అనుగుణంగా, ఉద్యోగాల సాధన దిశగా కోర్సులను అందించాలని సీఎం చంద్రబాబు సూచించారు.

# ఏపీలో స్మార్ట్ స్ట్రీట్ ప్రాజెక్టు

విజయవాడ. ఏప్రిల్ 21 (న్యూస్ పల్స్)

రోడ్డుపై నడిచి వెళ్తున్నప్పుడూ లేదా వాహనాల్లో వెళ్తున్నప్పుడు రోడ్డుపక్కన వీధి వ్యాపారులను మనం గమనిస్తూనే ఉంటాం. తినుబండారాల దగ్గర నుంచి వస్తువుల వరకూ విక్రయిస్తూ ఉంటారు. పొట్టకూటి కోసం రహదారుల పక్కన, తోపుడు బండ్ల మీద చిరువ్యాపారులు.. తమ వ్యాపారాన్ని కొనసాగిస్తూ ఉంటారు. కూటి కోసం కోటి కష్టాలు అన్నట్లుగా వారి ఇబ్బందులు వారివి. అయితే వీధి వ్యాపారుల కారణంగా అప్పడప్పుడూ రహదారులపై వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతూ ఉంటుంది. ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతుంటాయి. ఈ నేపథ్యంలో వారి జీవనోపాధి దెబ్బతీయకుండా.. ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. అందులో భాగంగా స్మార్ట్ స్ట్రీట్ ప్రాజెక్టు అమలు చేస్తోంది.పట్టణాల్లో రద్దీ?ని నియంత్రించేందుకు, వీధి వ్యాపారులకు పరిశుభ్రమైన వ్యాపార పద్ధతులు అలవాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ స్మార్ట్ స్ట్రీట్ ప్రాజెక్టును తీసుకువచ్చింది. సుప్రీంకోర్టు ఆదేశాలతోనే నేషనల్ అర్బన్ లైవ్లీహుడ్ మిషన్ 2013లో ఈ స్మార్ట్ స్ట్రీట్ ప్రాజెక్టును ప్రారంభించింది. స్మార్ట్ స్ట్రీట్ ప్రాజెక్టు కింద వీధి వ్యాపారులకు కంటైనర్ షాపులు నిర్మించి ఇవ్వనున్నారు. అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 200 కంటైనర్ షాపులు నిర్మించి వీధి వ్యాపారులకు అందించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే నెల్లూరు మైపాడు రోడ్డులో పైలట్ ప్రాజెక్టుగా స్మార్ట్ స్ట్రీట్ ప్రాజెక్టును ప్రారంభించారు. ఇప్పుడు శ్రీకాకుళంలోని కొత్తవంతెన రహదారిలోవీధి వ్యాపారులకు కంటైనర్లు నిర్మించి ఇవ్వనున్నారు.పట్టణాలు, నగరాల్లో రోడ్ల పక్కన ఆహార పదార్థాలు, వ్యాపారాలు చేసేవారికి స్మార్ట్ స్ట్రీట్ ప్రాజెక్టు కింద కంటైనర్లు కేటాయిస్తారు. 18 ఏళ్లు పైబడి ఉండాలి. అలాగే స్థానిక సంస్థలో వివరాలు నమోదు చేసుకుని ఉండాలి. అర్హులకు స్ట్రీట్ వెండర్స్ కమిటీ ద్వారా అందరి సమక్షంలోనే ఈ కంటైనర్ దుకాణాలు కేటాయిస్తారు. ఒకే రకమైన ఆహార పదార్థాలు, ఉత్పతులు విక్రయించేవారికి వీటిని కేటాయిస్తారు. ఈ కంటైనర్ దుకాణాలలో అవసరమైన అన్నిరకాల మౌలిక సదుపాయాలు, రూఫ్ టాప్ సీలింగ్, సోలార్ విద్యుత్తు, ఉచిత వైఫై, అధునాతన ఫర్నీచర్ ఉంటాయి. అలాగే ఆహార పదార్థాల తయారీ, మార్కెటింగ్‌పైనా ప్రత్యేక శిక్షణ అందిస్తారు.

====================

# కొరగాని కొయ్యగా ఆదినారాయణరెడ్డి

కడప, ఏప్రిల్ 21

జమ్మలమడుగు బిజెపి ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి వ్యవహార శైలి చర్చకు దారితీస్తోంది. గత కొద్దిరోజులుగా స్థానిక పరిశ్రమల యాజమాన్యాలకు, ఆయనకు మధ్య వివాదం నడుస్తోంది. ఈ క్రమంలో కొంతమంది నేతలతో సైతం ఆయన వివాదాలు పెట్టుకుంటున్నారు. మొన్న ఆ మధ్యన అనంతపురం జిల్లాకు చెందిన టిడిపి నేత జెసి ప్రభాకర్ రెడ్డి వర్గీయులతో వివాదం నడిచింది. అక్కడకు కొద్ది రోజుల తరువాత సొంత పార్టీ ఎంపీ సీఎం రమేష్ తో సైతం విభేదించారు ఆదినారాయణ రెడ్డి. ఇప్పుడు స్థానికంగా ఉన్న ఓ సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తోందని ఆరోపిస్తున్నారు ఆదినారాయణ రెడ్డి. స్థానికులకు ప్రాధాన్యం ఇవ్వడం లేదని చెబుతున్నారు. గత కొద్దిరోజులుగా ఆ ఫ్యాక్టరీ ఉత్పత్తులకు సంబంధించి ముడుసరుకుల రవాణాను ఆదినారాయణ రెడ్డి వర్గీయులు అడ్డుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆదినారాయణ రెడ్డి ఈ విషయంపై స్పందించారు. తనది తప్పని తేలితే రాజకీయాలనుంచి వైదొలుగుతానని స్పష్టం చేశారు.కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గంలో అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ ఉంది. అయితే ఆ కంపెనీలో స్థానికులకు అవకాశం ఇవ్వాలని ఆదినారాయణ రెడ్డి కోరుతున్నారు. అయితే ఇప్పటికే కంపెనీలో కాంట్రాక్ట్ పనులకు సంబంధించి గడువు ఉంది. కానీ దానితో సంబంధం లేకుండా తన వర్గీయులకు పనులు కేటాయించాల్సిందేనని ఆయన తేల్చి చెబుతున్నారు. సంబంధిత యాజమాన్యం పట్టించుకోకపోవడంతో ఆదినారాయణ రెడ్డి వర్గీయులు ఫ్యాక్టరీ ఉత్పత్తులు, ముడి సరుకుల రవాణాను అడ్డుకుంటున్నారన్నది ఒక ప్రచారం. ఇదే విషయంపై సంబంధిత ఫ్యాక్టరీ యాజమాన్యం ప్రభుత్వానికి ఫిర్యాదు చేయడంతో పాటు మీడియాకు సమాచారం ఇచ్చింది. అలా వెలుగులోకి వచ్చింది ఆ వివాదం. దీనిపై ఆదినారాయణ రెడ్డి స్పందిస్తూ త్వరలో చంద్రబాబుకు ఫిర్యాదు చేస్తానని తెలిపారు.కొద్ది రోజులుగా ఆదినారాయణ రెడ్డివ్యవహారం కూటమికి తలనొప్పిగా మారింది. జమ్మలమడుగు నియోజకవర్గంలో ఫ్యాక్టరీల యాజమాన్యాలపై జులుం ప్రదర్శిస్తున్నారంటూ ఆదినారాయణ రెడ్డి పై విమర్శలు ఉన్నాయి. సిమెంట్ ఫ్యాక్టరీలకు అవసరమైన ముడుసరుకు సరఫరా కాంట్రాక్టులతో పాటుగా అన్ని రకాల కాంట్రాక్టులు తన వారికే ఇవ్వాలని ఆదినారాయణ రెడ్డి డిమాండ్ చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. అయితే స్థానికుల తరుపున పోరాడుతున్నందునే తనపై ఆరోపణలు చేస్తున్నారని ఆదినారాయణ రెడ్డి చెబుతున్నారు. తనది తప్పని తేలితే రాజకీయాల నుంచి తప్పుకుంటానంటూ ఆదినారాయణ రెడ్డి సంచలన ప్రకటన చేశారు.జమ్మలమడుగు నియోజకవర్గంలోని ఎర్రగుంట్ల, చిలమకూరులో అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ యూనిట్లు ఉన్నాయి. ఇది గతంలో ఇండియా సిమెంట్స్ ఆధీనంలో ఉండేవి. గత ఏడాది నుంచి అల్ట్రాటెక్ యాజమాన్యం పరిధిలోకి వెళ్లాయి. అయితే ఈ యూనిట్లకు ఫ్లైయాష్, సున్నపురాయి సరఫరా జరగకుండా ఇటీవల ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి వర్గీయులు అడ్డుకున్నారు. రాయలసీమ థర్మల్ విద్యుత్ కేంద్రం నుంచి ఈ ఫ్యాక్టరీలకు తరలిస్తుంటారు. వాటిని ఆదినారాయణ రెడ్డి అనుచరులు అడ్డుకోవడం వివాదంగా మారింది. లారీలను నిలిపివేయడంతో ఉత్పత్తి నిలిచిపోయింది. దీంతో సంబంధిత యాజమాన్యం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లింది. మీడియాలో పతాక శీర్షికన కథనాలు రావడంతో జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి స్పందించారు. ఇందులో తన తప్పు లేదని చెప్పుకునే ప్రయత్నం చేశారు.

# జూన్ 12 నాటికి 3 లక్షల గృహప్రవేశాలు

విజయవాడ, ఏప్రిల్ 21

ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ కూటమి సర్కారు ఏర్పాటై.. మరికొన్ని రోజుల్లో ఏడాది పూర్తి కానుంది. 2024 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఊహించని రేంజులో ఘన విజయం అందుకుంది ఎన్డీఏ కూటమి. మొత్తం 175 స్థానాలకు గానూ.. 164 చోట్ల టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థులు విజయం సాధించారు. దీంతో తిరుగులేని మెజారిటీతో టీడీపీ కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. జూన్ 12వ తేదీన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. డిప్యూటీ సీఎంగా పవన్ కళ్యాణ్, మంత్రులుగా నారా లోకేష్ సహా కీలక నేతలు ప్రమాణ స్వీకారం చేశారు. అమరావతిలో జరిగిన ఆ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా హాజరయ్యారు. అయితే ఏపీలో టీడీపీ కూటమి ప్రభుత్వం కొలువుదీరి వచ్చే జూన్ 12తో ఏడాది పూర్తి కానుంది. ఈ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం భారీ శుభవార్త వినిపించనున్నట్లు వార్తలు వస్తున్నాయి.ఎన్డీఏ కూటమి సర్కారు ఏడాది పాలన పూర్తైన సందర్భంగా కొత్తగా నిర్మించిన 3 లక్షల ఇళ్లను ప్రారంభించి.. గృహప్రవేశాలు చేయించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది. ఇందుకు జూన్ 12వ తేదీని ముహూర్తంగా నిర్ణయించినట్లు సమాచారం. మూడు లక్షల మంది పేదలకు ఇళ్లను అందించి.. అదేరోజు వారితో గృహప్రవేశాలు చేయించేలా ప్లాన్ చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో జూన్ 12 వ తేదీ లోపు ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిసింది. మూడు లక్షల ఇళ్లల్లో ఇప్పటి వరకూ 1.70 లక్షలు పూర్తికాగా.. మరో 60 వేల ఇళ్లు తుది దశలో ఉన్నాయి. గడువులోగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేయించేందుకు ప్రభుత్వం అదనపు సాయం కూడా అందిస్తున్న విషయం తెలిసిందే.బీసీ, ఎస్సీ లబ్ధిదారులకు రూ.50 వేలు చొప్పున, ఎస్టీలకు రూ.75 వేలు చొప్పున ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసేందుకు సాయం అందిస్తున్నారు. గడువులోగా ఇంటి నిర్మాణాలను పూర్తి చేయించాలని సీఎం నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ (హౌసింగ్) అజయ్ జైన్ జిల్లా అధికారులకు పలు సూచనలు చేశారు. ఇళ్ల నిర్మాణాల ప్రగతిపై ప్రతిరోజూ జిల్లా కలెక్టర్లు, గృహ నిర్మాణ శాఖ అధికారులతో నిత్యం సమీక్షిస్తున్నారు. పనులను గడువులోగా పూర్తి చేసేలా సూచనలు, సలహాలు ఇస్తున్నారు.

# పెద్దిరెడ్డికి టీడీపీ నేతల అండలు...?

తిరుపతి, ఏప్రిల్ 21,

ఏంటో వీళ్లు పట్టించుకోవడం లేదా.. లేక చేతకావడం లేదా.. లేక క్యాష్ కొట్టినోడిని క్షమించేస్తున్నారా.. ఇదే కూటమి ప్రభుత్వంపై ఆ పార్టీల కార్యకర్తలే విసురుతున్న మాటలు. మొదటి ఆరు నెలలు అయితే ఏకిపారేశారు. తర్వాత కాస్త కేసులు ఒక్కోరిపై పెడుతున్న కొద్దీ .. కొంచెం కొంచెం చల్లబడ్డారు. కాని ఆ కేసులు నడుస్తున్న తీరు చూసి మళ్లీ ఫైరవుతున్నారు. అదేమంటే టీడీపీ నేతలేమో మేం పద్ధతిగా వెళుతున్నాం.. వైసీపీలాగా అరాచకంగా, కక్షగట్టి చేయం అంటూ సుభాషితాలు చెబుతున్నారు. లేటెస్టుగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి వ్యవహారంలో ప్రభుత్వంపై ఇలాంటి విమర్శలే వస్తున్నాయి.హైకోర్టు ముందస్తు బెయిల్ ఇస్తే.. సుప్రీంకోర్టులో కేవియెట్ ఎందుకు వేయలేదని.. అసలు బెయిల్ ఇచ్చే సమయంలో ప్రభుత్వం తరపు లాయర్ సరిగా వ్యవహరించలేదని.. సోషల్ మీడియాలో కూటమి కార్యకర్తల మధ్యే పెద్ద వార్ నడుస్తుంది. సమర్ధించుకునేవారు కొందరు.. ప్రశ్నించేవారు మరికొందరు.. మొత్తం మీద రచ్చ నడుస్తోంది. ఇప్పుడు మిథున్ రెడ్డి లిక్కర్ స్కామ్ కేసులో విచారణకు హాజరవుతున్నారు. తన విచారణను లాయర్ల సమక్షంలో చేయాలని.. వీడియో రికార్డింగ్ చేయించాలని హైకోర్టులో పిటిషన్ వేశారు మిథున్ రెడ్డి. దీనిపై కూడా ప్రభుత్వం తరపు లాయర్లు సరిగా వాదించలేదనేదే విమర్శ. అసలు పెద్దిరెడ్డి ఫ్యామిలీతో కుమ్మక్కయ్యారా అంటూ సోషల్ మీడియాలో సర్క్యులేషన్ నడుస్తోంది.ఇక్కడ సమస్య ఏంటంటే? కేసులు ఎదుర్కొంటున్న వైసీపీ పార్టీ నేతలంతా క్యాష్ పార్టీలే. మామూలు క్యాష్ పార్టీలు కాదు? ఎవరిని కొట్టాలన్నా క్యాష్ తోనే కొట్టే బ్యాచ్. క్యాష్ కొడితే దెబ్బ తగిలినా నవ్వుతూ తీసుకునే బాపతు మన వ్యవస్థలో చాలా ఎక్కువ మంది ఉన్నారు. పోలీసులు, లాయర్లు, అధికారులు.. అన్ని చోట్లా ఈ కల్చర్ ఉంది. బోరుగడ్డ అనిల్ విషయంలో అదే జరిగింది. పోలీసులు డబ్బులు తీసుకుని వాడికి రాచమర్యాదలు చేశారు.. ఆ వీడియోలు బయటకు రావడంతో జాగ్రత్తపడ్డారు. ఆఖరికి బోరుగడ్డ బెయిల్ కోసం పెట్టిన పేపర్లు కూడా ఫేక్ అని హైకోర్టు తేల్చింది కాని.. పోలీసులు కాదు.అంతెందుకు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై భూకబ్జా ఆరోపణలు ఎన్ని వచ్చాయి? అటవీ భూములు, అసైన్డ్ భూములు ఆక్రమించినట్లు కంప్లయింట్లు చాలామంది చేశారు. మదనపల్లి తహశీల్దార్ ఆఫీసులో అగ్ని ప్రమాదం జరిగితే హెలికాప్టర్ లో



అధికారులను పంపిన ప్రభుత్వం.. తర్వాత మాత్రం దాని గురించి పెద్దగా పట్టించుకున్నది. నెలల తర్వాత పెద్దిరెడ్డికి నోటీసులు ఇవ్వడానికి వెళ్లారు.. ఆయన లేరని వెనక్కి వచ్చేశారు. అలా నడుస్తోంది వ్యవహారం. అసలు భూములు ఆ రేంజులో కొట్టేసిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని.. అది కూడా ఆయన భార్య పేరు మీద డాక్యుమెంట్లు దొరికాక కూడా .. ఆయనను టచ్ చేయకపోవడం ఎలాంటి సిగ్నల్స్ ఇస్తుందని కొందరు ప్రశ్నిస్తున్నారుపెద్దిరెడ్డి కుటుంబం వరకు టీడీపీలోనే ఓ పెద్ద ఫ్రెండ్ ఉన్నాడన్నది చాలామందికి తెలుసు. ఆయనో టీడీపీ అనుకూల మీడియా అధినేత. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడే ఆయన చానెల్ లో పెద్దిరెడ్డిపై ఈగ వాలనివ్వలేదు. ఇక కూటమి వచ్చాక ఆయనను కాపాడే లాబీయింగ్ నడిపించారని ప్రచారం జరుగుతోంది. అయితే మరో పెద్ద టీడీపీ అనుకూల మీడియా ఈ విషయం తెలిసి? పెద్దిరెడ్డిని టార్గెట్ చేసి వార్తలు వరుసగా ఇచ్చింది. దీంతో అందరూ అది ఇవ్వక తప్పలేదు.. ప్రభుత్వం, అధికారులు స్పందించక తప్పలేదు. కాని పెద్దిరెడ్డి ఫ్రెండ్ లాబీయింగ్ గట్టిగానే పని చేస్తున్నట్లు ఉంది. అందుకే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని టచ్ చేయడం ఇంకా లేటు అవుతుంది.ఎందుకంటే ఈ స్కామ్ లో జగన్ ను అరెస్ట్ చేయడమే కూటమి ప్రభుత్వ టార్గెట్. అందుకే అలా జరుగుతోంది. లేదంటే మిథున్ రెడ్డిని కూడా పెద్దాయన రామచంద్రారెడ్డి కోరిక మేరకు వదిలేసేవారేమో. ఏమైనా క్యాష్ కొడితే ఎలాంటివాడినైనా వదిలేస్తారు అనే నానుడి మాత్రం కూటమి ప్రభుత్వంలో గట్టిగా వినిపిస్తోంది. కాకపోతే క్రిమినల్ కేసులు మాత్రమే దానికి మినహాయింపు. అందులోనూ కొందరు నేతలకు మాత్రమే ఆ మినహాయింపు. మరి తప్పు చేసిన వైసీపీ నేతలకు శిక్షలు వేయించి తన ప్రాతివత్యం టీడీపీ నిరూపించుకుంటుందో లేదో చూడాలి మరి

## చెట్టును డీ కొన్న కారు.. ఒకరు మృతి, ఆరుగురుకి గాయాలు

చిత్తూరు

చెట్టును కారు ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందారు. ఆరుగురికి గాయాలయ్యాయి. ఘటన రామకుప్పం మండలం జల్ది గాని పల్లె సమీపంలో జరిగింది. సోమవారం తెల్లవారి జామున మదనపల్లి వాసులు విహారయాత్ర ముగించుకుని తిరుగు ప్రయాణంలో ప్రమాదం జరిగింది. డ్రైవర్ నిద్ర మత్తులో ఉ ండడమే కారణంగా గుర్తించారు. ఈ ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా మిగిలిన ఆరుగురిని 108 లో ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న రామకుప్పం ఎస్సై మోహన్ ప్రమాద ఘటనపై విచారిస్తున్నారు.

## భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దర్శించుకున్న ఎమ్మెల్సీ కవిత

భద్రాచలం

ఎమ్మెల్సీ కవిత సోమవారం ఉదయం భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి ని దర్శించుకున్నారు. ఆమెకు అర్చకులు మరియు అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వాగతం పలికిరు. కవిత స్వామివారికి పూజలు చేసారు. కవిత ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యేలు రేగా కాంతారావు, హరిప్రియ, చంద్రావతి తదితరులున్నారు. దర్శనం అనంతరం శ్రీ లక్ష్మి తాయారమ్మ వారి ఆలయంలో ఆమెకు పండితులు వేద ఆశీర్వచనం ఇచ్చారు.

## రెండు కోట్ల నిధులతో విజయవాడలో సీసీ రోడ్ల నిర్మాణం

శంకుస్థాపన చేసిన ఎంపి చిన్ని

విజయవాడ

విజయవాడ 4వ డివిజన్ శ్రీనివాస నగర్ బ్యాంక్ కాలనీ,భారతి నగర్ లో పలు సిసి రోడ్ల పనులకు ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని ), ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ సోమవారం ఉ దయం శంకుస్థాపన చేసారు. శ్రీనివాస నగర్ బ్యాంక్ కాలనీ లో రోడ్ నెంబర్ 5, భారతి నగర్ రోడ్ నెంబర్ 13, 14,15 రోడ్లలకు సీసీ రోడ్ పనులకు శంకుస్థాపన జరిగింది. ఎంపి మాట్లాడుతూ రెండు కోట్ల రూపాయల నిధులతో ఈ సీసీ రోడ్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అమరావతిలో భాగమైన విజయవాడ ప్రాంతం రూపురేఖలు మారిపోతున్నాయి. విజయవాడ ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, బోండా ఉమామహేశ్వరరావు సుజనా చౌదరి ల తో కలిసి విజయవాడ సమగ్ర అభివృద్ధికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం . మంత్రి నారాయణ సి ఆర్ డి ఏ అధికారులతో ఇటీవల జరిగిన సమీక్ష సమావేశంలో డ్రైనేజీ ఎస్టీపి సమస్యలపై చర్చించడం జరిగిందని అన్నారు. విజయవాడ నోవాటల్ దగ్గర ఉన్న రెండు ఫ్లై ఓవర్స్ మధ్య నీళ్లు నిలిచిపోయే సమస్య, ఫ్లై ఓవర్ల పైనుంచి నీళ్లు రోడ్లు మీద పడే సమస్య నేషనల్ హైవే అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. ఈ సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని నేషనల్ హైవే అధికారులు ఆ సమీక్ష సమావేశంలో చెప్పడం జరిగింది. ×విజయవాడ బెంజ్ సర్కిల్ నుంచి డ్రైనేజీ పనులు నెల రోజుల్లో నేషనల్ హైవే అథారిటీ కార్యరూపంలో కి తీసుకురానుందని

## కోటి రూపాయల అభివృద్ధి పనులకు మంత్రి రామానాయుడు శంకుస్థాపన జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు

పాలకొల్లు

పాలకొల్లు నియోజకవర్గం పోడూరు మండలంలో మన రైతు మన రామానాయుడు, కార్యక్రమంలో కోటి రూపాయలతో అభివృద్ధి పనులకు చేసిన మంత్రి రామానాయుడు సోమవారం నాడు శంకుస్థాపన చేసారు.

మంత్రి మాట్లాడుతూ జగన్ ఐదేళ్ల పాలనలో పంట కాలవలు, డ్రైన్ల పనులకు రూపాయి ఖర్చు పెట్టలేదు, తట్ట మట్టి పని నోచుకోలేదు. లాకులు, షట్టర్స్, డోర్స్, రోప్సు వంటి వాటికి మరమ్మత్తుల మాట అటునుంచి, కనీసం గ్రీజు పెట్టి మెయింటినెన్స్ పనులు చేసిన పాపాన పోలేదు. నాడు గుండ్లకమ్మ, అన్నమయ్య ప్రాజెక్టు గేట్ల తలుపులు కొట్టుకుపోయినా పట్టించుకోలేదు. జగన్ పాలనలో లస్కర్లకు ఎగ్గొట్టిన జీతం బకాయిలను నేడు కూటమి ప్రభుత్వం చెల్లించిందని అన్నారు. చంద్రబాబు పరిపాలనా దక్షతను 16వ ఆర్థిక సంఘ ప్రతినిధులు సైతం కితాబిచ్చారు. నాడు జగన్ విచ్ఛిన్నం చేసిన రాష్ట్రాన్ని గాడిలో పెడుతూ, ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచేందుకు శ్రమిస్తున్నారు. ఏపీలో 2025 మెగా డీఎస్సీకి వయో పరిమితి 42 నుంచి 44 ఏళ్లకు పెంచాం. పాస్టర్లకు గౌరవ వేతనంగా 8427 మందికి రూ.30 కోట్లు చంద్రబాబు విడుదల చేసారు. నెలకు రూ.5 వేల చొప్పున ఏడు నెలలకు ఒక్కొక్కరికి 35. వేలు లబ్ది చేకూరుతుందని అన్నారు.

## ఆర్టీసీ బస్సు బోల్తా.. పలువురికి గాయాలు

సూర్యాపేట

చింతలపాలెం మండలంలో ఆర్టీసీ బస్సు బోల్తా పడింది. ఘటనలో పలువురికి గాయాలు అయ్యాయి. వారిని 108 ద్వారా ఆస్పత్రి తరలించారు. యాక్సిడెంట్ విషయం తెలిసిన వెంటనే స్పందించిన చింతలపాలెం మండల యువకులు, క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు.

## రాములవారి ఉరేగింపులో గొడవ ఒకరికి కత్తిపోట్లు

తిరుపతి

రాముల వారి ఊరేగింపులో గొడవ జరిగింది. ఓ వ్యక్తి పై మరో వ్యక్తి కత్తితో దాడి చేసాడు. అలిపిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని కరణం మిట్టూరులో ఘటన జరిగింది. ఇరువర్గాల గొడవలో ధోనీ అలియాస్ వెంకటేష్ కు కత్తి గాయం కావడంతోరుయా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. చికిత్స పొందుతున్న వెంకటేష్ ను తిరుపతి పార్లమెంట్ టిడిపి జిల్లా అధ్యక్షుడు నరసింహ యాదవ్. తదితర నాయకులు పరామర్శించారు. విషయం తెలుసుకున్న అలిపిరి పోలీసులు విచారిస్తున్నట్లు సమాచారం.

## పిడుగుపాటుకు లారీ దగ్ధం

సూర్యాపేట

నేరేడుచర్ల లో ఆదివారం రాత్రి ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసింది. నేరేడుచర్ల మండలం లోని చిల్లేపల్లి వద్ద లారీపై పిడుగు పడింది. ఘటనలో లారీ పూర్తిగా దగ్ధమైంది. లారీ కరీంనగర్ నుంచి చెన్నైకు పత్తిలోడుతో వెళ్తుంది. ఘటనలో ఎవరికి ఏమి కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

స్థానిక పోలీసులు ఫైర్ స్టేషన్ కి ఫోన్ చేయగా వెంటనే ఫైర్ ఇంజిన్ ఫైర్ ఇచ్చింది. సిబ్బంది వచ్చి మంటల ఆర్పే ప్రయత్నం చేయగా అప్పటికే కాలి బూడిదైయింది.

## అధికారులపై మండిపడ్డ మంత్రి పొంగులేటి

నల్గొండ

చందంపేట మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయ సమీపంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భూ భారతి చట్టంపై అవగాహన కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఎమ్మెల్యే బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పొంగులేటి ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

అధికారులు తమకి సహకరించట్లేదు అని, ఎన్నిసార్లు అధికారులకు విన్నవించుకొన్న లాభం లేదని భూ భాదితులు నిరసన వ్యక్తం చేసారు. సంబంధిత అధికారులవద్ద సరైన సమాచారం లేకపోవడంతో అధికారుల తీరుపై మంత్రి మండిపడ్డారు.

## ఎంఐఎంకు మద్దతిస్తున్న బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు

హైదరాబాద్

బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరంగా ఉన్నాయి. రెండు పార్టీలు ఎంఐఎం కు అండగా ఉన్నాయని కేంద్ర మంతక్రి కిషన్రెడ్డి మండిపడ్డారు. ఎంఐఎం కు మద్దతివ్వడానికేనా ప్రజలు మీకు ఓట్లేసింది. బీజేపీనిని ఓడించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ లు పనిచేస్తున్నాయని అయన ఆరోపించారు. మజ్లిస్ రజాకార్ల పార్టీ అవునోకాదో రాహుల్ చెప్పాలని అన్నారు.

## రవళిక పరామర్శించిన మంత్రి సీతక్క

ములుగు

హనుమకొండ లోనీ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బండారుపల్లి కి చెందిన రవళికను మంత్రి సీతక్క పరామర్శించారు. ములుగు ఆసుపత్రిలో కాన్పు సమయంలో రవళిక బిడ్డను కోల్పోయింది. ఈ నేపథ్యంలో రవళిక చికిత్స పొందుతున్న ఆసుపత్రికి మంత్రి చేరుకొని పరామర్శించారు. వైద్య ఖర్చులను మొత్తం ప్రభుత్వమే భరిస్తుందని హామీ ఇచ్యచారు. ప్రభుత్వం తరఫున కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

## నీటి సంపులో పడి వివాహిత మృతి

యాదాద్రి

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం పుట్టపాక గ్రామంలో నీటి సంపు లో పడి వివాహిత అనుమానాస్పద మృతి చెందింది. మృతురాలు జంజనం నాగమణి (25). వివాహం జరిగి ఐదు సంవత్సరాలు పిల్లలు కాలేదు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. భర్త నూతన ఇల్లు నిర్మాణంలో ఉండగా ఇంటి పనులు పరిశీలించడానికి ఉదయాన్నే వెళ్లాడు. అత్తా మామలు బయటకు వెళ్ళిన సమయంలో ఘటన జరిగింది. భర్త ఇంటికి వచ్చి చూసే వరకు నీటి సంపు లో మునిగి ఉన్న తన భార్యను చూసి స్థానికులకు, పోలీసులకు సమాచారం అందించాడు.

## బొమ్మల దుకాణంలో అగ్ని ప్రమాదం

చిలకలూరిపేట

పట్టణంలోని సుభాని నగర్ వద్ద విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో ప్రమాదం జరిగింది. చిన్నపిల్లలు ఆడుకునే బొమ్మల వస్తువుల దుకాణంలో షార్ట్ సర్క్యూట్ తో మంటలు చెలరేగాయి. షాపు నుండి మంటలు భారీ ఎత్తున బయటకు వ్యాపించాయి. స్థానికులు ఫైర్ సిబ్బందికి సమాచారం అందించగా సంఘటన స్థలానికి వచ్చి మంటలు ఆర్పే ప్రయత్నం చేసారు. సంఘటనా స్థలంలో తహాశీల్దార్ హుస్సేన్, మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబు దగ్గరుండి పర్యవేక్షించారు.

## గుజరాత్ లో రెండో రోజు మంత్రి నారాయణ బృందం పర్యటన

అహ్మదాబాద్

మంత్రి నారాయణ గుజరాత్ లో రెండవ రోజు కొనసాగింది. ఉదయం గ్యాస్పూర్ లో జిందాల్ సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ ప్లాంట్ సందర్శించారు. ఘన వ్యర్థాల నుంచి విద్యుత్,పేవర్ బ్లాక్స్ తయారుచేసే విధానాన్ని మంత్రి,అధికారులు పరిశీలించారు. ప్రతి రోజూ పెద్ద ఎత్తున వస్తున్న ఘన వ్యర్థాలను డికంపోజ్ చేసే విధానాన్ని న అధికారులు వివరించారు. అహ్మదాబాద్ లోని నరేంద్ర మోడీ స్టేడియంను పరిశీలించారు మంత్రి నారాయణ. కేవలం 9 నెలల్లోనే స్టేడియంను నిర్మించిన విధానాన్ని గుజరాత్ క్రీడల శాఖ అధికారులు వివరించారు. అమరావతిలో నిర్మించే స్పోర్ట్స్ సిటీలో భారీ క్రికెట్ స్టేడియం రాష్ట్ర ప్రభుత్వం నిర్మించనుంది. అహ్మదాబాద్ పర్యటన తర్వాత మంత్రి నారాయణ,అధికారులు తిరిగి విజయవాడకు బయలుదేరారు.

## రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

కొడిమ్యాల,

ఈ నెల 27న వరంగల్‌లో జరుగనున్న బిఆర్ఎస్ రజతోత్సవ సభకు జనాన్ని తరలించేందుకు నాయకులు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని,సభకు ప్రజలు,పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ కొడిమ్యాల మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.సోమవారం కొడిమ్యాల మండలం హిమ్మత్ రావు పేట గ్రామంలోని బీఆర్ఎస్ రజతోత్సవ సభ వాల్ పోస్టర్లను ఆవిష్కరణ చేసి మాట్లాడారు.మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్క హామీని కూడా సంపూర్ణంగా అమలు చేయకుండా ఆపసోపాలు పడుతుందని విమర్శించారు.ఈ 16 నెలల కాలంలో రైతులు,కార్మికులు, సామాన్య ప్రజలు, ఉద్యోగులు, విద్యార్థులు, సబ్బండ వర్గాలు ఆనేక కష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్నీ వర్గాలను మోసం చేసి బూటకపు మాటలతో అరాచక పాలన చేస్తున్నారని విమర్శలు చేశారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తే, ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని ప్రజలంతా గమనిస్తున్నారని, రాబోయే ఏ ఎన్నికైనా బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమన్నారు.

రజతోత్సవ సభకు బయలుదేరే ముందు గ్రామాల్లో గులాబీ జెండాలు ఆవిష్కరించాలని, అనంతరం ప్రజలతో కలిసి సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని సూచించారు.ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారత్ కు చేరుకున్న అమెరికా వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్ దంపతులు

అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ దంపతులు ఢిల్లీకి చేరుకున్నారు. నాలుగు రోజుల భారత్ పర్యటన కోసం సోమవారం ఉదయం పాలం ఎయిర్ బేస్‌కు చేరుకున్నారు.అక్కడ కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఘన స్వాగతం పలికారు. అమెరికా రెండవ మహిళా హోదాలో ఉషా వాన్స్ తొలిసారి స్వదేశానికి వచ్చారు. ఉషా వాన్స్ తెలుగమ్మాయి.ఉషా చిలుకూరి పూర్వీకుల స్వగ్రామం ఆంధ్రప్రదేశ్‌లోని ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ఉండ్రాజవరం మండలం వడ్లూరు. ఉషా చిలుకూరి తన ముగ్గురు పిల్లలతో భారత్‌కు వచ్చారు.అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కుటుంబం నేటి నుంచి నాలుగు రోజుల పాటు భారత్‌లో పర్యటించనున్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రపంచ దేశాల సుంకాలు పెంచేసిన తరుణంలో జేడీ వాన్స్ భారత్ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది.సోమవారం ఢిల్లీలో ప్రధాని మోడీతో జేడీ వాన్స్ భేటీకానున్నారు. ఈ సందర్భంగా సుంకాలపై ఇరువురు చర్చించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే ప్రాంతీయ భద్రతతో పాటు పలు ద్వైపాక్షిక అంశాలపై చర్చించనున్నట్లు సమాచారం.

ఈ సందర్భంగా జేడీ వాన్స్ దంపతులకు ప్రధాని మోడీ ప్రత్యేక విందు ఇవ్వను న్నారు. జేడీ వాన్స్ వెంట అమెరికా రక్షణ, విదేశాంగ శాఖలకు చెందిన ఐదుగురు అధికారులు భారత్‌కు వస్తున్నారు.ఇక సోమవారం సాయంత్రం 6.30 గంటలకు వాన్స్ దంపతులకు లోక్‌కల్యాణ్ మార్గ్‌లోని తన నివాసంలో ప్రధాని మోడీ స్వాగతం పలుకుతారు. అనంతరం ఇరువురు నేతలు అధికారిక చర్చల్లో పాల్గొంటారు.భేటీ అనంతరం ప్రధాని విందు ఇవ్వనున్నారు. వాన్స్ దంపతులతో పాటు అమెరికా అధికారులు హాజరు కానున్నారు.ఇక మంగళవారం రాజస్థాన్‌లో పర్యటించనున్నారు.మంగళవారం ఉదయం పలు చారిత్రక ప్రదేశాలను సందర్శిస్తారు. మధ్యాహ్నం రాజస్థాన్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో వాన్స్ ప్రసంగించనున్నారు. 23వ తేదీ ఉదయం వాన్స్ దంపతులు, పిల్లలు ఆగ్రాకు వెళ్తారు. తాజ్ మహల్ తర్వాత జయపురకు వెళ్తారు.24వ తేదీన జయపుర నుంచి బయలుదేరి అమెరికా వెళ్తారు.

# డీసీసీబీ ఛైర్మన్ గిరి కోసం ఎందుకంత పోటీ

కాకినాడ, ఏప్రిల్ 21,

ఏటా రూ. 10వేల కోట్ల టర్నోవర్న్.. మూడు జిల్లాలుకు సంబందించి రైతాగం.. 298 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు.. ఇవన్నీ కలిస్తే కాకినాడ జిల్లా కో ఆపరేటివ్ బ్యాంకు.. ఇంతటి ప్రాధాన్యత కలిగిన డీసీసీబీ ఛైర్మన్ పదవి అంటే ఎవరికి కాంక్ష ఉండదు.. అందుకే ఇప్పుడు ఈ పదవికి పోటీ తీవ్రమయ్యింది.. అధ్యక్ష పదవి కోసం హోరాహోరీ మొదలైంది. అయితే ఈ సారి సొసైటీలకు, బ్యాంక్ డైరెక్టర్ పదవులకు ప్రత్యక్ష ఎన్నికలు జరపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలో ఉన్నారని తెలుస్తోండగా ఈ పదవి ఎవరిని వరిస్తుందోనన్న ఉత్కంఠ వీడడం లేదు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో వ్యవసాయంపై ఆధారపడ్డ రైతులు వేలాది మంది ఉంటారు. వీరి కార్యకలాపాలన్నీ గ్రామాల్లో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలతో ముడిపడి ఉండగా వ్యవసాయ రుణాల నుంచి ఇతర అవసరాలన్నీ ప్రాథమిక సహకార సంఘాలే తీరుస్తాయి.. అయితే వీటన్నిటిపైనా కీలకంగా పర్యవేక్షణచేసే డీసీసీబీ ఏటా రూ.10 వేల కోట్ల వరకు టర్నోవర్ సాధిస్తోంది.. ఉమ్మడి తూర్పోగోదావరి జిల్లాలో 298 పీఏసీఎస్‌లు ఉండగా ఇందులో తూర్పుగోదావరి 49, కాకినాడ 72, అత్యధికంగా కోనసీమ జిల్లాలో 166 పీఏసీఎస్‌లు ఉండగా అల్లూరి సీతారామరాజు జిల్లాకు సంబందించి 11 పీఏసీఎస్‌లు ఉండడం ఇందులో కలిసే ఉన్నాయి. వాస్తవానికి డీసీసీబీ ఇంకా మంచి ప్రగతి పథంలో దూసుకుపోవాల్సిన పరిస్థితి ఉండగా అవినీతి ఆరోపణలు, అనేక పెండింగ్ సమస్యలు వెనక్కు లాగే పరిస్థితి కనిపిస్తోంది.. దీర్ఘకాలంగా సభ్యత్వ రుసుంల నుంచి పలు అంశాలు పెండింగ్లో ఉన్నాయి. 2018తర్వాత ఇప్పటివరకు సొసైటీలకు, బ్యాంక్ డైరెక్టర్ పదవులకు ఎన్నికలు జరపలేదు. దీంతో సభ్యత్వ నమోదు పునరుద్ధరణతో పాటు మార్పులు, చేర్పులు, తుది జాబితాల వెల్లడి, ఇలా కనీసం ఏడాది పాటైనా బ్యాంక్, సొసైటీల ఎన్నికలకు సమయం కావాలి. దీంతో మరోసారి సొసైటీలు, బ్యాంక్ పాలకవర్గాలను నామినేటెట్ విధానంలోనే నియమించక తప్పని పరిస్థితి ప్రభుత్వానికేర్పడింది. దీన్ని గుర్తించి రాష్ట్రంలో అతిపెద్దదైన ఉమ్మడి తూర్పు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ అధ్యక్ష పదవితో పాటు డైరెక్టర్ల పదవుల కోసం మూడు పార్టీల్లో హేమాహేమీలంతా ప్రయత్నాలు ప్రారంభించారు.జిల్లా సహకార బ్యాంక్ చైర్మన్ కోసం ఎందుకంత పోటీ అనే అంశంపై అనేక విమర్శలు ఎదురవుతున్నాయి.. ఈ పదవి పొందేందుకు ఎందకంత పోటీ అంటే గతంలో అవినీతికి పాల్పడ్డవారు కోట్లకు పడగలెత్తారన్న ఆరోపణలున్నాయి.. ఈ పదవి చేసిన వారిలో అత్యధికులు దోపిడీదార్లుగా ముద్రపడ్డారు. ఆకాశం శ్రీరామచంద్రమూర్తి, శిరంగు కుక్కుటేశ్వరరావు వంటి ముగ్గురు నలుగురు తప్ప గతకొంతకాలంగా వరుసగా ఈ పదవిని అధిష్టిస్తున్న ప్రతి ఒక్కరు వందల కోట్ల కుంభకోణాల్లో ఇరుక్కున్నారు. వరుపుల సుబ్బారావు హయాంలో శక్తి గ్యాస్ అంటూ బ్యాంక్ను పక్కదారి పట్టించారు. పంతం గాంధీమోహన్ హాయంలో వందల కోట్ల ఆరోపణలొచ్చాయి.ఇక వరుపుల రాజా అయితే లెక్కలేని కుంభకోణాలకు పాల్పడ్డారన్న ఆరోపణలున్నాయి. ఆయన ప్రాతినిధ్యం వహించిన లంపకలోవ సొసైటీలో భారీ ఆర్థిక కుంభకోణాలున్నట్లు విచారణాధికారి తేల్చేశారు. ఈ ఆర్థికనేరాల ఒత్తిళ్ళ కారణంగానే రాజా ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీశాయి. ఇప్పటికే ఈ బ్యాంక్ చైర్మన్ పదవి అంటే వందల కోట్ల దోపిడీకి జాతీయ రహదారిగా రాజకీయాల్లో పేరుపడింది. ఈదశలో గతంలో ఆరోపణలెదుర్కొన్న వ్యక్తులకే ఈ పదవి కట్టబెట్టాలన్న ఆలోచన విమర్శలకు తావిస్తోంది. పలువురు ఎమ్మెల్యేల సిఫార్సుపొందిన పిల్లి సత్తిబాబుపై గతంలో తీవ్రమైన ఆర్దిక ఆరోపణలొచ్చాయి. కాకినాడ డీసీసీబీ ఛైర్మన్ గిరీ కోసం టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పోటాపోటీగా ప్రయత్నాలు ముమ్మరం చేశారు. జిల్లా స్థాయి పదవి కావడంతో పాటు ఆర్థిక వ్యవస్థలో అత్యంత కీలకమైన చైర్మన్ గిరిని తామే దక్కించుకోవాలని తెలుగుదేశం పార్టీ గట్టిపట్టుదలతో ఉంది. ఇప్పటికే ఆ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు పలువురు చైర్మన్ గిరి కోసం సిఫార్సులు కూడా ప్రారంభించారు. ఎమ్మెల్యే టికెట్ పొందలేక పోయిన కొందరు సీనియర్లు తమకీ పదవివ్వాలంటూ అధిష్టానాన్ని అభ్యర్థిస్తున్నారు. తమకు తెలిసిన మంత్రుల ద్వారా చంద్రబాబుకు చెప్పిస్తున్నారు. ఇదిలా ఉంటే జనసేన జిల్లా సహకార బ్యాంక్ ను తమ అధీనంలోకి తెచ్చుకోవాలన్న పట్టుదల ప్రదర్శిస్తోంది.. ఆ పార్టీ కాకినాడ జిల్లాలో ఆధిపత్యంలోనే కొనసాగుతోంది. పిఠాపురం, కాకినాడ రూరల్‌తోపాటు కాకినాడ పార్లమెంటు స్థానంలో పట్టునిలుపుకున్న జనసేన ఇప్పుడు అధినేత పవన్ కళ్యాణ్ చొరవ ద్వారా డీసీసీబీ పీఠం దక్కించుకునేందుకు పావులు కదుపుతోంది.కోనసీమ జిల్లాలో అత్యధికంగా పీఏసీఎస్‌లు ఉండడం వల్ల కోనసీమ ప్రాంతానికి చెందిన మెట్ల రమణబాబు కూడా రేసులో ఉన్నారు. దివంగత మంత్రి మెట్ల సత్యనారాయణ కుమారుడు అయిన రమణబాబు గట్టిగానే ప్రయత్నిస్తున్నారు.. దివంగత మెట్ల సత్యనారాయణ ఎన్టీఆర్, చంద్రబాబుల హయాంలో పని చేశారు. ఆయన మరణానంతరం కుమారుడు రమణబాబు కోనసీమ టిడిపిలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. అయితే ఆయనకిప్పటివరకు సరైన గుర్తింపు లభించలేదు. ఇదిలా ఉంటే డిసిసిబి చైర్మన్ కోసం కాపులు, శెట్టిబలిజల మధ్య పోటీ నెలకొంది. గతంలో వరుసగా కాపులే ఈ పీఠాన్ని అధిష్ఠించారు. కాంగ్రెస్, టిడిపి, వైకాపా హయాంలో కాపులకే చైర్మన్ దక్కడం ఇప్పుడు రెండు కులాల మధ్య పోరుగా మారింది..

# ఏకగ్రీవం నిలుపుకుంటారా...

హైదరాబాద్, ఏప్రిల్ 21,

హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీలో 22ఏళ్లుగా మజ్లిస్ పార్టీ ఏఐఎంఐఎం పార్టీకే ఏకగ్రీవం. కానీ ఇప్పుడలా కుదరదంటూ బరిలోకి దిగింది భారతీయ జనతా పార్టీ. పాతబస్తీపై పట్టున్న మజ్లిస్‌కు వ్యతిరేకంగా బీజేపీ నిలబడింది. దీంతో హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల పోటీ రసవత్తరంగా మారింది. దాదారు 22 ఏళ్ల తర్వాత ఏప్రిల్ 23వ తేదీన ఎన్నిక జరగనుంది.హైదరాబాద్ జిల్లా పరిధిలో జరిగే లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నిక కావడంతో బలాబలాలను పరిగణలోకి తీసుకుని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తమ అభ్యర్థులను నిలబట్టలేదు. మెజారిటీ మెంబర్స్ ఉన్న ఎంఐఎం అభ్యర్థి ఎన్నిక ఏకగ్రీవం అనుకున్న తరుణంలో సెకెండ్ హయ్యేస్ట్ మెజారిటీ ఉన్న బీజేపీ బరిలో దిగడంతో ఎన్నికల ఓటింగ్ అనివార్యమైంది. ఎంఐఎం తరపున మీర్జా రియాజ్ ఉల్ హసన్ ఎఫెండి, బీజేపీ తరపున గౌతమ్ రావు అభ్యర్థులుగా పోటీ పడుతున్నారు.ఈ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు మొత్తం 112 ఓట్లు ఉండగా.. అందులో 81 మంది కార్పొరేటర్లు, 31 మంది ఎక్స్ అఫీషియో సభ్యులు ఉన్నారు. మజ్లిస్ పార్టీకి 40 మంది కార్పోరేటర్లు, 9 మంది ఎక్స్ అఫీషియో సభ్యులతో 49 ఓట్ల బలం ఉంది. బీజేపీకి 19 మంది కార్పొరేటర్లు 6 మంది ఎక్స్ అఫీషియో సభ్యులతో కలిపి 25 మంది , బీఆర్ఎస్ కు 15+9 కలిపి 24. కాంగ్రెస్ 7+7 తో 14 సభ్యుల సంఖ్యాబలం ఉన్నాయి. ఎక్స్ అఫీషియో సభ్యుల్లో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఉన్నారు. ఇప్పటికే పోలింగ్‌కు దూరంగా ఉండాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయం తీసుకుంది. కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయకపోయినప్పటికీ, ఎంఐఎంకు మద్దతు తెలుపుతుందని ఆ పార్టీ ఆశాభావంతో ఉంది. నామినేషన్ నాడే తమ గెలుపు లాంఛనం అంటూ ఎంఐఎం అభ్యర్థి ధీమా వ్యక్తం చేశారు.గెలుపు కోసం కావాల్సిన సరైన సంఖ్యాబలం లేకున్నా.. బల్దియాపై పట్టు బిగించేందు కాషాయనేతలు పోటీ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. అంతేకాదు కాంగ్రెస్, బీఆర్ఎస్ జట్టుగా ఎంఐఎంకు సహకరిస్తున్నాయని ప్రజలకు ప్రూవ్ చేయడం తమ లక్ష్యమని బీజేపీ నేతలు చెబుతున్నారు. మరోవైపు హైదరాబాద్ మహానగరంలో ఎంఐఎం ఆగడాలకు వ్యతిరేకంగా ప్రజలు బీజేపీ గెలుపును కోరుకుంటున్నారని, అందుకనుగుణంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్పోరేటర్లు కూడా తమకు ఓటేస్తారని బీజేపీ అభ్యర్థి గౌతం రావు అంటున్నారు. జాతీయ వాదానికి, జాతీ విద్రోహులకు జరుగుతున్న ఈ ఎన్నికల్లో డెఫినెట్ గా ఆయా పార్టీలను కాదని కార్పొరేటర్లు తనకు ఓటేస్తారని గౌతమ్ రావు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికలు ఏ ఎవైనా గెలుపోటములు లెక్కచేయకుండా పోటీ చేసే పార్టీ బీజేపీ అని.. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారంలోకి వస్తామని ఆయన అన్నారు.హైదరాబాద్ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కమలనాథులు.. గట్టిగానే కసరత్తు చేస్తున్నారు. పోలింగ్ నాటికి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఝలక్ ఇచ్చేలా తమకు ఉన్న 25 ఓట్ల కంటే అదనంగా ఓట్లు సాధిస్తామని అంటున్నారు. మరోవైపు ఇతర పార్టీల కార్పొరేటర్ల, ఎమ్మెల్యేలతో మాట్లాడి ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ బీజేపీ పార్టీలోకి వస్తామన్న కార్పొరేటర్లకు పొలిటికల్ కేరీర్ గ్యారంటీ కూడా ఇస్తున్నట్లు సమాచారం. దీంతో చివరి క్షణం వరకు బీజేపీ ప్లాన్ ఎంతమేరకు వర్క్ అవుట్ అవుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. గాలిపటం విజయబావుట ఎగురవేస్తుందా.. లేక నిజంగానే ఏదైనా మిరాకిల్ జరిగి కమలం వికసిస్తుందా వేచి చూడాలి..!

## అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడుగా కొలెపాక స్వామి

చొప్పదండి

కరీంనగర్ జిల్లా గంగాధర మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన కొలెపాక స్వామి డా బీ ఆర్ అంబేద్కర్ యువజన సంఘం కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడుగా నియామకం అయినట్లు అంబేద్కర్ యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గజ్జెల కాంతం నియామక పత్రం అందజేశారు. గతంలో గంగాధర మండలం అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడుగా కొంత కాలం క్రమశిక్షణతో పనిచేయడంతో తనను గుర్తించి కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో నియామక పత్రం కొలెపాక స్వామికి అందజేశారు.ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన బీ ఆర్ అంబేద్కర్ యువజన తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు గజ్జెల కాంతం, రాష్ట్ర నాయకులు సుద్దాల లక్ష్మణ్,గజ్జెల ఆనందరావు,రోమాల రమేష్,మీసాల సాయిలు, ప్రభాకర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు లత ,మాజీ జడ్పీటీసీ కొండ స్వరూప పలువురు రాష్ట్ర, జిల్లా, గంగాధర మండల బీ ఆర్ అంబేద్కర్ యువజన సంఘం నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించారని ఆ నమ్మకం కాపాడుకోని జిల్లా వ్యాప్తంగా గ్రామ గ్రామాన అంబేద్కర్ ఆశయాలను , సిద్ధాంతాలను తీసుకుని వెళ్లి బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.

# గూగుల్ లోనూ.. లే ఆఫ్స్, టార్గెట్

హైదరాబాద్, ఏప్రిల్ 21, (న్యూస్ పల్స్)

టెక్ దిగ్గజం గూగుల్ భారతదేశంలో ఉద్యోగుల తొలగింపు (లేఆఫ్స్) ప్రక్రియకు సిద్ధమవుతున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. బెంగళూరు, హైదరాబాద్ కార్యాలయాల్లో ప్రధానంగా ప్రకటనలు, సేల్స్, మార్కెటింగ్ విభాగాల్లో పనిచేసే ఉద్యోగులు ఈ ప్రభావాన్ని ఎదుర్కొనున్నారు. ఈ చర్యలు కంపెనీ యొక్క ప్రపంచవ్యాప్త పునర్వ్యవస్థీకరణ, నిర్వహణ సామర్థ్యం పెంపొందించే ప్రయత్నాల భాగంగా చూడవచ్చు. అయితే, ఇంజినీరింగ్ ఉద్యోగులకు సంబంధించి గూగుల్ కొంత సానుకూల విధానాన్ని అనుసరించనుంది. ఈ వార్తలు భారత టెక్ రంగంలో ఉద్యోగ భద్రతపై ఆందోళనలను రేకెత్తిస్తున్నాయి.గూగుల్ భారతదేశంలోని బెంగళూరు, హైదరాబాద్ కార్యాలయాల్లో ఉద్యోగుల తొలగింపు ప్రక్రియను వచ్చే వారం నుంచి ప్రారంభించే అవకాశం ఉన్నట్లు బిజినెస్ స్టాండర్డ్‌నివేదిక అంచనా వేసింది. ప్రధానంగా ప్రకటనలు, సేల్స్, మార్కెటింగ్ విభాగాల్లోని ఉద్యోగులు ఈ లేఆఫ్స్ ప్రభావాన్ని ఎదుర్కొనవచ్చు. గూగుల్ ఈ విషయంపై అధికారికంగా ధ్రువీకరించకపోయినప్పటికీ, కంపెనీ ఇటీవలి పునర్వ్యవస్థీకరణ చర్యలు ఈ నిర్ణయానికి నేపథ్యంగా ఉన్నాయి. గూగుల్ భారతదేశంలో సుమారు 10 వేల మంది ఉద్యోగులను కలిగి ఉందని అంచనా, ఇందులో గణనీయమైన సంఖ్య బెంగళూరు, హైదరాబాద్ కేంద్రాల్లో ఉన్నారు.యొక్క ప్లాట్‌ఫామ్స్ అండ్ డివైజెస్‌విభాగంలో 2024లో జరిగిన పునర్వ్యవస్థీకరణలో భాగంగా, ఆండ్రాయిడ్, పిక్సెల్ స్మార్ట్‌ఫోన్లు, క్రోమ్ బ్రౌజర్ వంటి కీలక ఉత్పత్తులను నిర్వహించే ఈ విభాగం నుంచి ప్రపంచవ్యాప్తంగా వందలాది మంది ఉద్యోగులు తొలగించబడ్డారు. ఈ విభాగం గూగుల్ ఆర్థిక ఆదాయంలో సింహభాగం సమకూర్చినప్పటికీ, మారుతున్న వ్యాపార ప్రాధాన్యతలకు అనుగుణంగా నిర్వహణ సామర్థ్యాన్ని పెంచడం, ఖర్చులను తగ్గించడం లక్ష్యంగా కంపెనీ ఈ చర్యలు చేపట్టింది. 2023లో గూగుల్ ప్రపంచవ్యాప్తంగా 12 వేల మంది ఉద్యోగులను తొలగించిన నేపథ్యంలో, ఈ తాజా లేఆఫ్స్ ఊహాగానాలు ఉద్యోగుల్లో ఆందోళనను రేకెత్తిస్తున్నాయి.భారతదేశంలో గూగుల్ ఇంజినీరింగ్ ఉద్యోగుల విషయంలో కొంత సానుకూల విధానాన్ని అనుసరించనుందని నివేదికలు సూచిస్తున్నాయి. బెంగళూరు, హైదరాబాద్ క్యాంపస్‌లలో టెక్నికల్ పొజిషన్లలో ఉన్న ఉద్యోగులను నేరుగా తొలగించడానికి బదులుగా, ఆదాయం సమకూర్చే ఇతర ప్రాజెక్టులకు బదిలీ చేసే అవకాశం ఉంది. గూగుల్ ఇండియా ఇంజినీరింగ్ బృందాలు కృత్రిమ మేధస్సు, క్లౌడ్ కంప్యూటింగ్, సెర్చ్ ఇంజిన్ ఆప్టిమైజేషన్ వంటి కీలక రంగాల్లో ముఖ్యమైన బాధ్యతలను నిర్వహిస్తాయి, ఇవి కంపెనీ యొక్క దీర్ఘకాల వృద్ధికి కేంద్రంగా ఉన్నాయి. ఈ సానుకూల విధానం టెక్ రంగంలో భారత ఉద్యోగుల విలువను సూచిస్తుంది.గూగుల్ గత కొన్ని సంవత్సరాలుగా అంతర్గత నిర్మాణంలో విస్తత మార్పులు చేస్తోంది. 2024లో కంపెనీ తన ప్లాట్‌ఫామ్స్ అండ్ డివైజెస్ బృందాలను విలీనం చేసింది, దీనిలో ఆండ్రాయిడ్, క్రోమ్, పిక్సెల్ హార్డ్‌వేర్ విభాగాలు సమన్వయించబడ్డాయి. ఈ విలీనం తర్వాత, ఉద్యోగుల క్రమబద్ధీకరణలో భాగంగా కొందరిని తొలగించారు. జనవరి 2025లో, గూగుల్ తన ఉద్యోగులకు స్వచ్ఛంద విరమణ (వాలంటరీ సెపరేషన్) పథకాలను ప్రవేశపెట్టినట్లు ధ్రువీకరించింది, ఇందులో సెవరెన్స్ ప్యాకేజీలు, రీలొకేషన్ సపోర్ట్ వంటి ప్రోత్సాహకాలు అందించబడ్డాయి. ఈ చర్యలు కంపెనీ యొక్క ఖర్చు నియంత్రణ, వనరుల సమర్థవంతమైన వినియోగం కోసం ఉద్దేశించినవి.గూగుల్ లేఆఫ్స్ టెక్ రంగంలో కొనసాగుతున్న విస్తృత ట్రెండ్‌లో భాగంగా చూడవచ్చు. 2023?2024లో అమెజాన్, మెటా, మైక్రోసాఫ్ట్ వంటి టెక్ దిగ్గజాలు ప్రపంచవ్యాప్తంగా వేలాది మంది ఉద్యోగులను తొలగించాయి, ఇది ఆర్థిక మాంద్యం భయాలు, అఐ ఆటోమేషన్, వ్యాపార పునర్వ్యవస్థీకరణలకు ఆపాదించబడింది. భారతదేశం, టెక్ రంగంలో ఒక ప్రధాన కేంద్రంగా, ఈ లేఆఫ్స్ ప్రభావాన్ని తీవ్రంగా అనుభవిస్తోంది. నాస్కామ్ నివేదిక ప్రకారం, 2024లో భారత ఐటీ రంగంలో 5?7% ఉద్యోగ కోతలు నమోదయ్యాయి, ఇది యువ టెక్ నిపుణులలో ఉద్యోగ భద్రతపై ఆందోళనలను పెంచింది.గూగుల్ లేఆఫ్స్ నిర్ణయం ఉద్యోగులలో ఒత్తిడిని, అనిశ్చితిని పెంచుతోంది. సేల్స్, మార్కెటింగ్ విభాగాల్లోని ఉద్యోగులు కొత్త అవకాశాల కోసం వెతకాల్సి రావచ్చు, అయితే ఇంజినీరింగ్ ఉద్యోగులకు అంతర్గత బదిలీలు కొంత ఊరటనిస్తాయి. గూగుల్ యొక్క వ్యూహం అఐ, క్లౌడ్, డిజిటల్ అడ్వర్టైజింగ్ వంటి అధిక?వృద్ధి రంగాలపై దృష్టి సారించడం, ఖర్చు?సామర్థ్య రంగాలను తగ్గించడంపై కేంద్రీకృతమై ఉంది. ఈ చర్యలు కంపెనీ యొక్క ఆర్థిక లాభాలను బలోపేతం చేసినప్పటికీ, ఉద్యోగుల మనోధైర్యంపై, కంపెనీ సంస్కృతిపై ప్రభావం చూపవచ్చు.

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి గూడు లేని నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చడం కోసమే ప్రభుత్వం ఇందిరమ్మ పథకాన్ని ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. కరీంనగర్ జిల్లా గంగాధర మండలం కురిక్యాల గ్రామంలో లబ్ధిదారులు అవుదుర్తి కళాకిషన్,అవుదుర్తి కళ్యాణిఎల్లయ్య,బాలగోని భాగ్యగంగయ్య,కనుకుంట్ల మహితరాజశేఖర్,గూడేపు లక్ష్మి రాజయ్య,తీగల మాధవిరాజశేఖర్,ఎలగందుల భాగ్య లు నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను సోమవారం కలెక్టర్ పమేల సత్పతి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా పైలెట్ ప్రాజెక్టుగా గంగాధర మండలం కురిక్యాల గ్రామాన్ని ఎంపిక చేసినట్లు, గ్రామంలో అర్హులైన వారికి 100% ఇండ్లను అందజేస్తామన్నారు.

# Xగుండెపోటు తో మృతి చెందిన టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ కెఎం జకీవుల్లా కు నివాళులు అర్పించిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

పుట్టపర్తి :21

మాజీ రాజ్యసభ సభ్యుడు కె ఏం సైపుల్లా రెండవ కుమారుడు తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కే ఏం జకీవుల్లా గుండెపోటు మృతి చెందడంతో ఈ విషయాన్ని తెలుసుకున్న పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు అనంతపురం రామ్ నగర్ లో ఉన్న కే. ఏం. సై పుల్లా నివాసంలో మృతుడు జాకివుల్లా భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. జక్కి పుల్లా మృతిపై వారి కుటుంబ సభ్యులతో సమాచారం అడిగి తెలుసుకున్నారు. జాకీముల్లా మృతి అత్యంత బాధాకరమని ఆయన లేని లోటు ఆ కుటుంబానికి ,మరియు తెలుగుదేశం పార్టీకి అనంతపురం నియోజవర్గ ప్రజలకు తీరని లోటు అన్నారు. జకీవుల్లా మృతి తో శోక సంద్రంలో ఉన్న ఆ కుటుంబానికి మనోధైర్యాన్ని ఇవ్వాలని అల్లా ను కోరుకున్నారు. అనంతరం వారి కుటుంబానికి వారు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో పాటు అనంతపురం జిల్లా టీడీపీ అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్, టీడీపీ నాయకులు రాయల్ మురళీ, కృష్ణమోహన్ , లక్ష్మీపతి ,పరమేశ్ , వెంకటప్ప , సింగవరం రవి , స్థానిక పుట్టపర్తి నియోజవర్గ నాయకులు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రత్నప్ప చౌదరి ,గంగాధర్ నాయుడు ,బీసీ గంగన్న, రామారావు , కౌన్సిలర్ లక్ష్మీపతి, స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు కోసం తన ప్రాణాలను అయినా తృణప్రాయంగా అర్పిస్తా...

విశాఖపట్నం:

తెలుగుదేశం పార్టీకి చెందిన విశాఖలోనే ఉంటున్న ఒక కీలకమైన నాయకుడు అధికార మదంతో ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ ఆరోపించారు. ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు నివాసం ఆవరణలో సోమవారం ఉదయం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఆ నాయకుడి విషయమై ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుతో చర్చించానని తెలిపారు. వైసీపీ అరాచక పాలన ను కొనసాగించినపుడు ప్రజల పక్షాన పోరాటం చేసిన తాను.. ఇప్పుడు కూడా అదే పోరాట మార్గంలో ప్రయాణం చేస్తున్నానని తెలిపారు. అయితే తన పోరాట పటిమ రుచించని ఆ నాయకుడు తన పట్ల అవమానకరంగా వ్యవహరించారని పేర్కొన్నారు. తాను చంద్రబాబు నాయుడు గుండెల్లో స్థానం సంపాదించానని, చంద్రబాబు కోసం తన ప్రాణాలను అయినా తృణప్రాయంగా అర్పిస్తానని తెలిపారు. చంద్రబాబుతో తన సాన్నిహిత్యాన్ని తట్టుకోలేక ఆ వ్యక్తి కడుపు మంటతో రగిలిపోతున్నారన్నారు.

ఈ క్రమంలోనే తన పట్ల అవమానకరంగా మాట్లాడిన ఆ నాయకుడు తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సమస్యను ముఖ్యమంత్రి దృష్టి కి తీసుకుని వెళతానని తెలిపారు. మరో వైపు ఆ నాయకుడు యథేచ్ఛగా అక్రమాలు, భూ ఆక్రమణలకు పాల్పడుతూ పార్టీకి చెడ్డ పని తీసుకొస్తున్నారని ఆరోపించారు.

# నాణ్యమైన విద్య లభిస్తేనే పాఠశాలకు గుర్తింపు.

## ఆర్ జి 3 జిఎం నరేంద్ర సుధాకర్ రావు.

## అంగ రంగ వైభవంగా కృష్ణవేణి ఆవిష్కార్ 2.0 వేడుకలు

కమాన్ పూర్ ప్ర. పాఠశాలల్లో నాణ్యమైన విద్య లభిస్తేనే ఆ పాఠశాలకు మంచి గుర్తింపు వస్తుందని సింగరేణి సంస్థ ఆర్.జి.3 జి ఎం .సుధాకరరావు అన్నారు.

రామగిరి మండలంలోని కల్వచర్ల, సెంటనరీ కాలని లో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు ఆవిష్కార్ 2.0 పేరుతో ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలలో భాగంగా దాదాపు 800 మంది విద్యార్థిని, విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా హెల్మెట్ అవగాహన మీద చేసిన నృత్యం, బెట్టింగ్ అప్ వలన కలిగే అనర్థాలు, వాటి వలన వాళ్ళ పిల్లలు పడే బాధలు నాటకం రూపంలో ప్రదర్శన చేసిన విద్యార్థినులను అందరూ అభినందించారు. పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి వేడుకను ఉద్దేశించి మాట్లాడుతూ ఆవిష్కార్2.0 అనగా మేము రెండు ఆవిష్కరణలు చేయబోతున్నామని ఒకటి వచ్చే విద్యా సంవత్సరం సిబిఎస్ ఇ కర్రికులం ను ప్రవేశ పెట్టడం, రెండవది వచ్చే జనవరి మాసం కల్లా నూతన భవనం లోకి పాఠశాలను మార్చడం అని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్ పాఠశాల ప్రణాళిక లో భాగంగా పాఠశాల స్థాపించిన ఈ 14 సంవత్సరాలలో వారు అందుకున్న విజయాలు, చేరుకున్న లక్ష్యాలను వివరించారు. కార్యక్రమ ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆర్ జి -3 జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర్ రావు , మాట్లాడుతూ పాఠశాలలో మంచి ఫలితాలు వస్తేనే పాఠశాలకు గుర్తింపు వస్తుందని పేర్కొన్నారు. అలాగే ప్రైవేట్ పాఠశాలల్లో పూర్తిస్థాయిలో సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కోరారు. మండల విద్యాధికారి కొంరయ్య , ఉమ్మడి కమాన్ పూర్ మండల మాజ జడ్పిటిసి సభ్యులు గంట వెంకట రమణ రెడ్డి మరియు రస్మ నాయకులు మాట్లాడుతూ ఈ 14 సంవత్సరాలలో పాఠశాల అందుకున్న విజయాలు, లక్ష్యాల పట్ల హర్షం వ్యక్తం చేశారు. అదే విధంగా వారు వచ్చే విద్యా సంవత్సరం ఆవిష్కరిస్తున్న కార్యక్రమాలను అభినందించారు

# అటకెక్కిన ఫార్ములా కథ

హైదరాబాద్, ఏప్రిల్ 21,

హైదరాబాద్ ఫార్ములా ఈ కార్ రేస్ కేసు తెలంగాణ రాజకీయల్లో సంచలనం రేపిన సంగతి తెలిసిందే. ఫార్ములా ఈ కార్ రేస్ వ్యవహారంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని, నిబంధనలకు విరుద్ధంగా కోట్ల రూపాయలను విదేశాలకు తరలించారని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోపించింది. దీంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మున్సిపల్ శాఖ మంత్రిగా పనిచేసిన కేటీఆర్ తో పాటు పలువురు ఐఏఎస్ అధికారులపై ఏసీబీ కేసు నమోదు చేసింది.కేటీఆర్ పేరును ఈఎఖీలో నమోదు చేయడంతో ఆయన హైకోర్టును ఆశ్రయించారు. తనపై ఏసీబీ నమోదు చేసిన ఈఎఖీను క్వాష్ చేయాలన్న కేటీఆర్ పిటీషన్ పై విచారణ జరిపిన హైకోర్టు విచారణకు హాజరవ్వాల్సిందేనని తేల్చి చెప్పింది. దీంతో ఏసీబీ విచారణకు కేటీఆర్ హాజరయ్యారు. ఇదే వ్యవహారంలో ఈడీ సైతం కేసు నమోదు చేయటంతో ఈడీ ఎదుట విచారణకు కేటీఆర్ హాజరై సమాధానాలిచ్చారు.అయితే మరోసారి తనకు ఏసీబీ, ఈడీ నోటీసులు ఇచ్చేందుకు సిద్ధమవుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇటీవల కామెంట్స్ చేయడం ఆసక్తిరేపింది. బడ్జెట్ నుంచి అందరి దృష్టిని మరల్చేందుకు ఈ కేసులో తనను అరెస్ట్ చేసినా ఆశ్చర్యపోనక్కర్లేదని కేటీఆర్ అనుమానం వ్యక్తం చేశారు.బడ్జెట్ సమావేశాలు ఎప్పుడో పూర్తయినా..ఇప్పటి వరకు కేటీఆర్ అనుమానం వ్యక్తం చేసినట్లుగా అలాంటిదేమి జరగలేదు. దీంతో రాష్ట్రంలో సంచలనం రేపిన ఈకార్ రేస్ కేసు ఏమైందంటూ పొలిటికల్ సర్కిల్స్ తో పాటు సామాన్య జనంలోను చర్చ జరుగుతోంది. నెల రోజుల క్రితమే ఫార్ములా ఈ-కార్ రేస్ కేసు విచారణ తుది దశకు చేరుకుందని చెప్పిన ఏసీబీ ఆధికారులు ఇప్పుడు ఎందుకు సైలెంట్ అయ్యారనే సందేహాలు తలెత్తుతున్నాయి.అయితే గులాబీ పార్టీలో మాత్రం ఈ-కార్ రేస్ కేసుపై భిన్నమైన చర్చ జరుగుతోందట. ముందు నుంచి కేటీఆర్ చెప్తున్నట్లుగా?ఈ-కార్ రేస్ విషయంలో ఎటువంటి అవకతవకలు జరగలేదని అంటున్నారు. నిబంధనల మేరకే ఈ కార్ రేస్ జరిగిందని,..ఒక్క రూపాయి కూడా అవినీతి జరగలేదని, పైగా ఈ కార్ రేస్ వల్ల ప్రభుత్వానికే ఆదాయం సమకూరిందని కేటీఆర్ చెబుతూ వస్తున్నారు.ఐతే ఏసీబీ విచారణలో కూడా ఇదే విషయం తేలిందని, అందుకే విచారణ పూర్తైనా ప్రభుత్వం స్పందించడంలేదనే చర్చ బీఆర్ఎస్ వర్గాల్లో జరుగుతోందట. ఇదే సమయంలో కాంగ్రెస్ పార్టీలోను ఈ కార్ రేస్ కేసులో కేటీఆర్ అరెస్ట్ అవుతారనుకుంటే ఇలా తాత్సారం చేస్తున్నారేంటన్న చర్చ జరుగుతోందట. కానీ ఈ కార్ రేస్ కేసులో కేటీఆర్ ప్రమేయం లేదని ఏసీబీ నిర్ధారణకు రాడవంతోనే సైలెంట్ అయ్యిందన్న చర్చ జరుగుతోంది. ఇక ఈ కేసులో ఈడీ కూడా ఎంటరైంది కాబట్టి..ఏదైనా ఉంటే ఈడీ చూసుకుంటుందిలే అని ప్రభుత్వం లైట్ తీసుకుంటుందన్న టాక్ వినిపిస్తోంది. హైదరాబాద్ ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని, అందులో కేటీఆర్ ప్రమేయం ఉందని హడావుడి చేసి, కేటీఆర్ తో పాటు అధికారులను విచారించి..ఇప్పుడు సైలెంట్ గా ఉంటే ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్తాయని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయట. ఈ కేసులో ఏంలేదని, ఇదొక ఒట్టి లొట్టపీసు కేసని కేటీఆర్ చెప్పినట్లే జరిగితే రాజకీయ కక్ష్యతోనే ఇబ్బందులకు గురిచేశారన్న ఆరోపణలు వెల్లువెత్తుతాయన్న ఆందోళన సైతం కాంగ్రెస్ వర్గాల్లో నెలకొందట. అందుకే తొందరపడకుండా ఈ-కార్ రేస్ కేసులో ఈడీ ఎటువంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూడాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# వివాదాల స్మిత... సబర్వాల్

హైదరాబాద్, ఏప్రిల్ 21,

కెసిఆర్ హయాంలో చక్రం తిప్పిన స్మితా సబర్వాల్ ?. ఆ తర్వాత లూప్ లైన్ లో పడిన కూడా ఎక్కడ తగ్గడం లేదు. మిస్ వరల్డ్ పోటీలు నిర్వహించే ఊపులో ఉన్న స్మిత కి ఇటీవల తిరిగి రేవంత్ సర్కార్ ఫోకల్ పోస్టు కేటాయించింది. ఇచ్చిన పనిపై కంటే ఎక్స్ట్రా కర్రిక్యులర్ యాక్టివిటీస్ తో? స్మిత.. కోరి వివాదాలు



తెచ్చుకుంటున్నారా. కొన్నిసార్లు వివాదాలే ఆమెను చుట్టుముడుతున్నాయి. తెలంగాణ సీనియర్ ఐఏఎస్ లో అందరికంటే ఎక్కువగా స్మిత సోషల్ మీడియాను వాడుతుంటారు.అంతేకాదు తనని తాను చాలా పెద్ద ఇంటలెక్చువల్, ఎంపవార్డ్ ఉమెన్ గా ఎక్కడ వీలైతే అక్కడ ఎస్టాబ్లిష్ చేసుకుంటూ ఉంటారు. ఇటీవల ఆమె ఓ ఎక్స్ మెసేజ్‌కు రియాక్ట్ అవడం పోలీసు నోటీసులదాకా వెళ్ళింది. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో ఆమె పెట్టిన ఎక్స్ మెసేజ్‌కు సంబంధించి? గచ్చిబౌలి పోలీసులు ఈ టూరిజం సెక్రెటరీకి నోటీసులు జారీ చేశారు. ఫేక్, ఏఐ జనరేటెడ్ ఫోటోలను సోషల్ మీడియాలో రీపోస్ట్ చేశారన్నది స్మితా సబర్వాల్ పై నమోదైన అభియోగం. ప్రస్తుతం హైదరాబాద్‌లో మిస్ వాల్డ్ పోటీల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లలో కీలకంగా ఉన్నారు స్మిత. అది ప్రతిష్టాత్మ ఈవెంట్ కావడం, పైగా టూరిజం సెక్రెటరీగా ఉండి బయట ఫోకస్డ్ పొజిషన్ కావడంతో? ఆమె పోస్టను సీరియస్‌గా తీసుకుంది రేవంత్ సర్కార్. కంచ గచ్చిబౌలి భూముల విషయంలో ఫేక్ వీడియోలు, ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేసినందుకు ఆమె మీద కఠిన చర్యలు ఉంటాయని పోలీస్ అధికారులు చెప్తున్నారు. గతంలో కూడా ఇలాగే చాలాసార్లు తన ట్వీట్స్‌తో వివాదాస్పదం అయ్యారామె.ఐఏఎస్‌గా ఎంపికయ్యే వారికి ఎలాంటి వైకల్యం ఉండకూడదని, కాళ్లు చేతులు సక్రమంగా ఉండాలంటూ? స్మిత చేసిన ట్వీట్ జాతీయ స్థాయిలో తీవ్ర దుమారం రేపింది. సాటి ఐఏఎస్‌లు కూడా ఆమె వైఖరిని తీవ్రంగా తప్పు పట్టారు. చివరికి క్షమాపణలు చెప్పుకునేదాకా వెళ్ళింది వ్యవహారం. ఇక ఇటీవల వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి స్మితా సభర్వాల్ వాహనానికి లక్షల రూపాయలు చెల్లించడాన్ని ఆడిట్ అధికారులు తప్పు పట్టారు. తొమ్మిదేళ్ళలో దాదాపు 61లక్షల రూపాయల్ని స్మితా వాహనానికి చెల్లించడం వివాదాస్పదమైంది. ఆ వ్యవహారం కూడా నోటీసులదాకా వెళ్ళింది. కానీ? ప్రభుత్వ ఉన్నతాధికారిగా పని చేస్తూ ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా పోస్టులు పెట్టడం పైనే ఇప్పుడు తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఈ ప్రభుత్వంలో అధికారిగా కొనసాగడం ఇష్టం లేకపోతే? ఆమె పోస్టు నుంచి తప్పుకోవాలి కానీ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది. అయినా తనని తాను చాలా తెలివైన, ఇంటలెక్చువల్ పర్సన్ గా సెల్ఫ్ ప్రమోట్ చేసుకునే స్మిత సబర్వాల్ ఒక ఏఐ ఫేక్ ఫోటో ని ఎలా గుర్తించలేకపోయారు? అంత గుడ్డిగా ఫోటోని సోషల్ మీడియాలో ఎలా పోస్ట్ చేశారు అని ప్రశ్నిస్తున్నారు సీనియర్లు.చిన్న చిన్న ఉద్యోగులు తెలిసీ తెలియక తప్పులు చేస్తే? సస్పెన్షన్లు, డిస్మిస్ చేసే ఉన్నత అధికారులే ఇలాంటి పనులు చేస్తే ఎలాగన్న ప్రశ్నలు వస్తున్నాయి. భావ ప్రకటన స్వేచ్ఛ పేరుతో ఇలా నిబంధనలకు విరుద్ధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై సోషల్ మీడియాలో మెసేజ్‌లు పెట్టడం సరైన పద్ధతి కాదంటున్నాయి సచివాలయ వర్గాలు. కెసిఆర్ ప్రభుత్వంలో అంతా తానై నడిపించిన స్మితా.. ప్రస్తుతం ఉనికి చాటు కునేందుకే ఇలాంటి మెసేజ్‌లు పెడుతున్నారని ఆరోపిస్తున్నారు అధికార పార్టీ నేతలు. అయినా? వివాదాలు స్మితకు కొత్త కాదు. ఎప్పుడూ ఏదో ఒక గొడవని నెత్తినేసుకు తిరగడం ఆమెకు అలవాటే.సీనియర్ ఐఎఎస్‌లు సాధారణంగా?. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తమదైన శైలిలో తీసుకువెళ్ళడం, అభివృద్ధిలో తమ ముద్ర కనిపించేలా సంస్కరణలు తీసుకురావడం వంటివి చేస్తుంటారు. కానీ?. అందుకు భిన్నంగా స్మిత అనవసర విషయాల్లో జోక్యం చేసుకోవడం, సాఫీగా సాగుతున్న పనిలో కల్పించుకుని వివాదాస్పదం చేయడం అలవాటైపోయింది. ఇప్పుడున్న పరిస్థితుల్లో? కంచ గచ్చిబౌలి భూములపై స్మిత పెట్టిన మెసేజ్‌కు రియాక్షన్‌గా పోలీసులు నోటీసుతోనే సరిపెడతారా? లేక అంతకు మించి ముందుకు వెళతారా అన్నది చూడాలి. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో స్మిత సబర్వాల్?. ఎక్స్ట్రార్డినరీ ఆఫీసర్ల వ్యవహరించారు. అంతేకాదు ఆమె ఐఏఎస్ అధికారిగా కంటే బి ఆర్ ఎస్ సీనియర్ నేతలాగే వ్యవహారాలు నడిపారు . ప్రతిరోజు ఏదో ఒక వ్యవహారంలో దూరి, తన ఉనికిని చాటుకోవడం కోసం స్మితా సబర్వాల్ చేస్తున్న పనులు చూసి సీనియర్లు నవ్వుకుంటున్నారు.

# జనసేన ఖాతాలో తొలి మున్సిపాలిటీగా నిడదవోలు మున్సిపాలిటీ

మున్సిపల్ చైర్మన్ పై వీగిన అవిశ్వాస తీర్మానం..

నెగ్గిన జనసేన...

నిడదవోలులో చక్రం తిప్పిన రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్

జీరో స్థాయి నుండి పీఠం అధిష్టించే స్థాయికి చేరడంలో కందుల దుర్గేష్ కృషి అసామాన్యం..

జనసేన పంచన 13 మంది వైసీపీ కౌన్సిలర్లు,టీడీపీ,ఎక్స్ అఫీషియోతో కలిపి 15కు చేరిన జనసేన బలం..

రాజకీయ చతురత ప్రదర్శించిన మంత్రి కందుల దుర్గేష్

రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రికందుల దుర్గేష్ రాజకీయ చతురతతో ఎట్టకేలకు నిడదవోలు మునిసిపాలిటీ పీఠం జనసేన కైవసం చేసుకుంది. రాష్ట్రంలో జనసేన పార్టీ ఖాతాలో ఇది తొలి మున్సిపాలిటీగా నిలిచింది. గత కొన్నాళ్లుగా నిడదవోలు మున్సిపల్ ఛైర్మన్ పీఠం విషయంలో రేగిన ఉత్కంఠకు తెర పడింది. జనసేన వ్యూహ, ప్రతివ్యూహాలతో వేసిన అడుగులు విజయం వైపు దారి తీశాయి. దీంతో జనసేన పార్టీ శ్రేణులు,కూటమి శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నాయి.

అసలు విషయంలోకి వెళ్తే నిడదవోలులో మొత్తం 28 కౌన్సిలర్లకు జనసేన పార్టీకి ఒక్క కౌన్సిలర్ కూడా లేరు. గడిచిన ఎన్నికల్లో వైసిపి 27 స్థానాల్లో విజయం సాధించగా, టిడిపి ఒక్క స్థానంలో గెలిచింది. దీంతో వన్ సైడ్ గా వైసిపి ఈ మున్సిపాలిటీని సొంతం చేసుకుంది. కానీ ప్రస్తుతం పాలకులు మారారు. నియోజకవర్గంలో కూటమి ఎమ్మెల్యేగా గెలుపొందిన జనసేన నేత కందుల దుర్గేష్ మంత్రిగా పదవీ బాధ్యతలోకి వచ్చారు. అంతే, ఇక్కడ సీను ఒక్కసారిగా మారిపోయింది. ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారి విధానాలు, మంత్రి కందుల దుర్గేష్ రాజకీయంగా వ్యవహరించిన తీరు, కూటమి సర్కార్ ప్రజలకు చేసిన మేలు ఇవన్నీ కౌన్సిలర్లను ఆకర్షించి జనసేనలో చేరేందుకు ఉపకరించాయి. తొలుత చైర్మన్, వైస్ చైర్మన్ తో పాటు మరో 11 మంది వైసీపీ సభ్యులు జనసేనలో చేరిపోయారు. దీంతో 13 మంది కౌన్సిలర్లు జనసేన పార్టీకి ఏర్పడ్డారు. కూటమి భాగస్వామ్యంలో ఉన్న టిడిపి కౌన్సిలర్ ని కలుపుకుంటే 14 మంది బలం ఇక్కడ జనసేనకు చేరింది. మంత్రిగా ఉన్న దుర్గేష్ కు ఎక్స్ అఫీషియో మెంబర్ ఓటు హక్కు ఉండటంతో ఆ బలం 15కి పెరిగింది. ఏప్రిల్ 3న మునిసిపల్ చైర్మన్‌పై అవిశ్వాసానికి తీర్మానం పెట్టాలంటూ వైసీపీ కౌన్సిలర్లు ఆర్డీవో, కలెక్టర్లకు వినతిపత్రాలు అందజేశారు, అయితే ఇంతలోనే మరి కొంతమంది జనసేనలో చేరుకోవడంతో వారికి అవిశ్వాస తీర్మానానికి తగ్గ బలం కూడా సరిపడని పరిస్థితి ఏర్పడింది. దీంతో అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. ఈ క్రమంలో జనసేన పార్టీ ఇక్కడి చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకుంది. జీరో స్థాయి నుండి పీఠం అధిష్టించే స్థాయికి చేరడం సాధారణ విషయం కాదు. తెరవెనుక మంత్రి కందుల దుర్గేష్ రాజకీయ చాణక్యంతో నిడదవోలు మున్సిపల్ పీఠంపై జనసేన జెండా ఎగురుతోంది. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ విజయం కోసం కష్టపడిన పార్టీ శ్రేణులను ప్రత్యేకంగా అభినందించారు. ఇక నుండి నిడదవోలు పట్టణాభివృద్ధికి ప్రతి ఒక్కరూ అహర్నిశలు కృషి చేయాలని దానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

# గ్రూప్ 1 పరీక్షపై కాంగ్రెస్ ఇరకాటం

హైదరాబాద్, ఏప్రిల్ 21,

తెలంగాణలో గ్రూప్-1 పరీక్షల వ్యవహారం వివాదాలకు కేరాఫ్ అడ్రస్ గా మారింది. గతంలో బీఆర్ ఎస్ అధికారంలో ఉన్న సమయంలోను, ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా గ్రూప్-1 వివాదం మాత్రం కంటిన్యూ అవుతూనే ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో కిరణ్‌కుమార్‌రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో 2011లో గ్రూప్-1 పరీక్షలు సజావుగా జరిగి రిక్రూట్‌మెంట్ సైతం కంప్లీట్ అయింది. తెలంగాణ ఏర్పడిన తర్వాత పోస్టుల భర్తీ కోసం ప్రయత్నాలు జరిగినా సక్సెస్ కాలేదు.బీఆర్ ఎస్ హయాంలో 2022లో గ్రూప్ వన్ కోసం మొదటిసారిగా నోటిఫికేషన్ ను విడుదల చేసింది పబ్లిక్ సర్వీస్ కమిషన్. షెడ్యూలు ప్రకారం నిర్వహించిన ప్రిలిమ్స్ పరీక్షకు దాదాపు 2.80 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఆ తర్వాత పేపర్ లీకేజీ అయిందనే బాంబు లాంటి వార్త రావడంతో పలు స్థాయిల్లో దర్యాప్తు జరిగిన అనంతరం చివరకు పరీక్షలను రద్దు చేస్తున్నట్టు కమిషన్ ప్రకటించింది. రెండోసారి ప్రిలిమ్స్‌ను 2023 జూన్‌లో నిర్వహించింది. బయోమెట్రిక్ విషయంలో సరైన నిబంధన పాటించలేదని, ఓఎంఆర్ షీట్స్ పైన హాల్ టికెట్ నెంబర్ లేదనే కారణంతో అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించగా కమిషన్ వైఫల్యం బట్టబయలైంది. దీంతో ఆ పరీక్షలు మరోసారి రద్దయ్యాయి.ఇలా బీఆర్ ఎస్ హయాంలో గ్రూప్-1 పరీక్ష పేపర్ లీక్ అయినప్పుడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ ఈ అంశాన్ని రాజకీయ అస్త్రంగా వాడుకుందట. అప్పటి అధికార బీఆర్ఎస్ సర్కార్ ను ఇరుకునపెట్టేలా పెద్ద ఎత్తున ఆందోళనలు చేసింది. గ్రూప్-1 పరీక్ష పేపర్ లీకేజీ వ్యవహారంలో బీఆర్ ఎస్ సర్కార్ పెద్దల హస్తం ఉందని కాంగ్రెస్ ఆరోపించింది. అయితే మరోసారి గ్రూప్-1 పరీక్ష నిర్వహించేందుకు బీఆర్ ఎస్ ప్రభుత్వం ప్రయత్నించినా విషయం కోర్టు పరిధిలోకి వెళ్లడం, అంతలోనే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరడం జరిగింది.సీన్ కట్ చేస్తే..కాంగ్రెస్ సర్కారు ఏర్పడిన తర్వాత కూడా గ్రూప్-1 వివాదాలు కంటిన్యూ అవుతూనే ఉన్నాయి. 2024 అక్టోబర్ లో . టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు 21వేల, 75 మంది హాజరైతే..ఫలితాలు ప్రకటించే సమయానికి 21వేల, 85 మంది అభ్యర్థులు ఉన్నారని ప్రకటించడం వివాదాస్పదమైంది. మొత్తం 46 సెంటర్లు ఏర్పాటు చేస్తే 15 సెంటర్ల నుంచే మొత్తం టాపర్లు ఉండటం, మిగతా సెంటర్ల నుంచి ఒక్కరంటే ఒక్కరూ లేకపోవడంపై అనుమానాలు వ్యక్తం అయ్యాయి.టాప్-500లో కోఠి మహిళా కాలేజీ సెంటర్‌లో రాసిన అభ్యర్థులే 75 మంది ఎంపికవ్వడంపై అనుమాలకు తావిచ్చింది. టాప్-100, టాప్-500లో ఒక్క తెలుగు మీడియం అభ్యర్థి కూడా లేరని అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. టీజీపీఎస్సీ గ్రీవెన్స్‌సెల్‌ను వెయ్యి మంది ఆశ్రయిస్తే ఇప్పటి వరకు ఒక్కరికి కూడా సమాధానమివ్వలేదని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గ్రూప్-1 అంశాన్ని ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ ఎస్ సీరియస్ గా తీసుకుందట. గతంలో తాము అధికారంలో ఉన్న సమయంలో తమ సర్కార్ ను టార్గెట్ చేసిన కాంగ్రెస్ ను ఇప్పుడు ఇరకాటంలో పెట్టాలని డిసైడ్ అయ్యిందట. అందుకే ఓ వైపు గ్రూప్-1 అభ్యర్థులకు మద్దతు ఇస్తూనే, మరోవైపు కోర్టుల్లో కేసులను కూడా దాఖలు చేస్తోంది బీఆర్ ఎస్ వైఫల్యాలను ఎండగడుతూ ఆందోళనలకు కూడా సిద్ధమవుతోందన్న టాక్ విన్పిస్తోంది.అధికార కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలకు చెందిన వారికి దొడ్డిదారిన గ్రూప్-1 ఉద్యోగాలు ఇచ్చే కుట్ర జరిగిందని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. గ్రూప్-1 పరీక్ష నిర్వహణలో మొత్తం 21 ఉల్లంఘనలు జరిగాయని ఆరోపిస్తున్న బీఆర్ఎస్..కోర్టును ఆశ్రయించేందుకు రెడీ అవుతుందట. దీంతో ఇప్పుడు గ్రూప్-1 వ్యవహారమంతా ఇప్పుడు రాజకీయాల చుట్టే తిరుగుతోంది. మరి చివరికి ఈ వ్యవహారం ఎటు మలుపు తిరుగుతుందో అన్న ఉత్కంఠ నెలకొంది.

## గూడూరు సమీపం లో జాతీయ రహదారిపై ఆగివున్న లారీని వెనకనుండి ఢీ కొట్టిన మరో లారీ

తిరుపతి

సోమవారం తెల్లవారుజాము ఉదయం నాలుగున్నర గంటలకు జాతీయ రహదారి పై చిల్లకూరు జంక్షన్ కి దగ్గర్లో నెల్లూరు నుండి చెన్నై వైపు వెళ్లే మార్గంలో ఆగి ఉన్న లారీని వెనుక నుండి మరొక లారీ ఢీకొట్టింది. దాంతో, ఆగి ఉన్న లారీ రోడ్డుకు అడ్డంగా బోల్తా పడింది, ఈ ఘటన లో వెనక నుండి గుద్దిన లారీ డ్రైవర్ క్యాబిన్లో ఇరుక్కుపోయాడు. సమాచారం తెలుసుకున్న రూరల్ ఎస్సై మనోజ్ కుమార్ సంఘటనా స్థలానికి చేరుకొని క్యాబిన్లో ఇరుక్కున్న డ్రైవర్ ని బయటకు తీసి గూడూరు గవర్నమెంట్ హాస్పిటల్ కు తరలించారు. రోడ్డుపై బోల్తా పడిన లారీని పక్కకు జరిపి ట్రాఫిక్ పునరుద్ధరించారు.

## రచ్చపల్లి యాదవ సంఘం నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక -అధ్యక్షులుగా సింగనవేన మల్లేష్ యాదవ్

మంథని

మంథని మండలం రచ్చపల్లి గ్రామంలో యాదవ సంఘం నాయకులు సోమవారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.



ఈ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకోవడానికి తీర్మానించి ఎన్నికల అధికారిగా శివ ప్రసాద్ ను నియమించి ఆయన ఆధ్వర్యంలో 9 మంది సభ్యులతో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అధ్యక్షులుగా సింగనవేన మల్లేష్ యాదవ్,

ఉపాధ్యక్షులుగా ఏదండ్ల సమ్మయ్య. ప్రధాన కార్యదర్శిగా అసరి నాగరాజు, డైరెక్టర్లుగా కనవేన కొమురయ్య,జగిరి సంజీవ్, కొడారి కుమార్, సింగనవేన ఓదెమ్మ, కన్నావేన రజిత,కనవేన రమేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన అధ్యక్షుడు సింగనవేన మల్లేష్ యాదవ్ మాట్లాడుతు యాదవ్ సంఘ సభ్యుల కోసం ప్రభుత్వం నుండి ఏలాంటి ఉపాధి అవకాశాలు వచ్చిన సమన్వయంతో లబ్ధిదారులకు అందేలా కృషి చేస్తానన్నారు. నాకు అవకాశం కల్పించిన మా యాదవ్ సంఘం నాయకులకు సభ్యులకు ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో రచ్చపల్లి యాదవ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## చందంపేట లో భూభారతి అవగాహన సదస్సు

నల్గొండ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం అమలుతీరిపై.. రాష్ట్రంలోని అన్ని జిల్లాల పరిధిలోని మండల కేంద్రాల్లో జిల్లా కలెక్టర్లు మంత్రుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తుంది.తాజాగా నల్లగొండ జిల్లా పరిధిలోని చందంపేట మండల కేంద్రంలో.. భూభారతి చట్టం ఆవశ్యకత అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయగా.. రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బాలునాయక్, కలెక్టర్ ఇలా త్రిపాఠి సహా పలువురు ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

## తడికలు, చెక్కలతో గ్రామ పంచాయితీ కార్యాలయం

కొమురం భీం

నీటి ట్యాంకు కింద తడికలు, చెక్కలు, దేరలతో ఉన్న ఈ చిన్న ఆవాసాన్ని చూస్తుంటే.. ఓ చిన్న పేద కుటుంబం అందులో నివసిస్తోందేమోనన్న భావన కలుగుతుంది కదూ... కానీ, అది గ్రామ పంచాయతీ కార్యాలయం! కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాణి మండలంలో సుమారు ఐదు వందల జనాభా ఉన్న రాజగూడను గత ప్రభుత్వం 2018లో గ్రామపంచాయతీ గ్రామంగా గుర్తించింది. పంచాయతీ భవనాన్ని మంజూరు చేయక పోవడంతో అక్కడి నీటి ట్యాంకు కిందే ఇలా తడికలు, చెక్కలు, దేరలతో ఏర్పాటు చేసిన ఆవాసంలో గ్రామపంచాయితీ కార్యాలయాన్ని కొనసాగిస్తున్నారు.

## ఈదురుగాలులతో ధ్వంసమైన ఇల్లు కన్నీరు పెట్టుకున్న బాధితురాలు

మహబూబాబాద్ డోర్నకల్ మండలం చిలుకోడు గ్రామంలో ఈదురుగాలులు బీభత్సం సృష్టించాయి.. గ్రామానికి చెందిన చిలుక అంబిక, ఇల్లు పూర్తిగా ధ్వంసం అయింది , ఇంటి పై కప్పు రేకులు ఎగిరి పోవడంతో ఇంటిలోని సామగ్రి పాక్షికంగా దెబ్బతిన్నట్లు అంబికా తెలిపింది... ఇంట్లో ఉన్న టీవీ ,బీరువా, ఇతర విలువైన సామాన్లు పూర్తిగా నేలమట్టయ్యాయి.. సుమారు లక్ష రూపాయలు ఆస్తి నష్టం వాటిల్లిందని కన్నీటి పర్వతం అయ్యారు.. గ్రామంలో ఉన్న కొంతమంది నాయకులు తమకు ఇందిరమ్మ ఇల్లు దరఖాస్తు చేసుకుంటే గ్రామానికి చెందిన కొంతమంది నాయకులు అడ్డుపడి ఇంద్ర మిల్లు రాకుండా చేశారని తెలిపారు... కూలి పనులు చేసుకుని జీవనం సాగిస్తున్నానని.. ప్రభుత్వం తక్షణమే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి ఆదుకోవాలని తెలిపారు..

# ముందుకు సాగని ముఖాముఖి

హైదరాబాద్ ఏప్రిల్ 21,

గాంధీభవన్‌లో గతంలో నిర్వహించిన 'మంత్రులతో ముఖాముఖీ' కార్యక్రమాన్ని మళ్లీ ప్రారంభించాలని కాంగ్రెస్ శ్రేణులు విజ్ఞప్తి చేస్తున్నాయి. కొన్ని వారాలుగా ఈ కార్యక్రమం వాయిదా పడింది. దీంతో తమ సమస్యలు ఎవరికీ చెప్పుకోవాలో తెలియక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఇబ్బంది పడుతున్నారు. ప్రస్తుతం ఇందిరమ్మ ఇళ్ల పథకం, పింఛన్‌లు, పలు ప్రభుత్వ పథకాలకు సంబంధించి తాము ఇబ్బందులు ఎదుర్కొంటు న్నామని అధికారులు పట్టించుకోవడం లేదని వారు పిసిసి అధ్యక్షుడి దృష్టికి తీసుకొచ్చినట్టుగా తెలిసింది. గతంలో 'మంత్రులతో ముఖాముఖీ' కార్యక్రమాన్ని గాంధీభవన్‌లో నిర్వహించినప్పుడు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో పాటు ప్రజలు కూడా భారీ సంఖ్యలో పాల్గొనేవారు. వారు సచివాలయం లోపలికి వెళ్లాలంటే కచ్చితంగా పాస్‌లు అవసరం కావడంతో గాంధీభవన్‌లో నిర్వహించిన 'మంత్రులతో ముఖాముఖీ' కార్యక్రమానికి భారీ సంఖ్యలో హాజరయ్యే వారు. ప్రస్తుతం ఆర్ధంతరంగా ఈ కార్యక్రమాన్ని వాయిదా వేయడంతో తాము ఇబ్బందులు పడుతున్నామని వారు వాపోతున్నారు.అసలు మంత్రుల షెడ్యూల్లో మార్పులు ఎందుకు వచ్చాయి? మళ్లీ గాంధీభవన్‌కు మంత్రుల వస్తారా? లేదా అన్న దానిపై పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ప్రజా పాలనలో ప్రజల సమస్యలు తెలుసుకోవాలి, ప్రజలకు దగ్గర కావాలి, ప్రజల సమస్యలను పరిష్కరించాలన్న ఉద్దేశంతో వారానికి ఇద్దరు మంత్రులు గాంధీభవన్‌లో అందుబాటులో ఉండేలా కాంగ్రెస్ పార్టీ 'మంత్రులతో ముఖాముఖీ' షెడ్యూల్‌ను రూపొందించింది. ఈ కార్యక్రమాన్ని అమలు చేయాలని పిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ కూడా సిఎంకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. ఇలా ఈ కార్యక్రమం కొన్ని వారాల పాటు విజయవంతంగా కొనసాగినా అర్ధంతరంగా ప్రస్తుతం నిలిచిపోవడంపై కాంగ్రెస్ శ్రేణులు సైతం ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నాయి.ప్రతి బుధవారం, శుక్రవారం గాంధీభవన్‌లో మంత్రులు అందుబాటులో ఉండేలా పిసిసి ఛీఫ్ ఈ షెడ్యూల్ ఖరారు చేశారు. దానికి తగ్గట్టుగానే ఆరంభంలో కొన్ని వారాలు (వారానికి) ఇద్దరు చొప్పున మంత్రులు వచ్చారు. వారు ప్రజల సమస్యలను విన్నారు. వారి నుంచి అర్జీలు స్వీకరించారు. దీంతోపాటు సంబంధిత అధికారులు, అదేవిధంగా జిల్లా కలెక్టర్లతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. ఇలా కొన్ని వారాల పాటు విజయవంతంగా కొనసాగిన ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి మొదట్లో వారానికి ఇద్దరు మంత్రులు వచ్చేవారు. ఆ తర్వాత వారానికి ఒకే మంత్రి వచ్చారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని అర్ధంతరంగా ఆపివేశారు. మంత్రులు వచ్చినప్పుడు గాంధీభవన్‌కు పెద్ద ఎత్తున ప్రజలు చేరుకొని తమ ఇబ్బందులు చెప్పుకునేవారు. మంత్రులు సైతం వాటి పరిష్కారానికి చొరవ తీసుకోవడంతో గాంధీభవన్‌కు వెళితే సమస్యలు పరిష్కారం అవుతాయన్న నమ్మకం ప్రజల్లో ఏర్పడింది.ఈ నమ్మకం ప్రస్తుతం కోల్పోయామని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పేర్కొంటున్నారు.తీరా చూస్తే కొన్ని వారాల నుంచి మంత్రులు గాంధీభవన్‌కు రావడం లేదు. పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమం మొదలుపెడితే కొద్ది కాలంగా మంత్రులు గాంధీభవన్‌కు రాకపోవడంపై ప్రజలు కూడా అటు వైపు రావడం మానేస్తున్నారు. ఇక సమస్యలు చెప్పుకుందామని సచివాలయానికి వెళితే తమ శాఖల పనుల మీద మంత్రులు బిజీగా ఉంటున్నారని, సచివాలయంల లోపలికి వెళ్లడం కూడా కష్టంగా మారిందని ప్రజలు వాపోతున్నారు. కొన్ని సందర్భాల్లో మంత్రులు ఉన్నా మంత్రుల సిబ్బంది తమను కలవనీయకుండా అడ్డుకుంటున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ చొరవ తీసుకొని రెగ్యులర్‌గా ఈ కార్యక్రమం జరిగేలా చూడాలని ప్రజలు, కాంగ్రెస్ నాయకులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# సరస్వతి పుష్కరాల కోసం యాప్

హైదరాబాద్, ఏప్రిల్ 21, (న్యూస్ పల్స్)

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారిగా సరస్వతి పుష్కరాలు జరగనున్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం పుణ్యక్షేత్రంలో ఈ ఏడాది మే 15 నుంచి 26 వరకు ఈ పుష్కరాలు నిర్వహించనున్నారు. ఈ వేడుకను ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం సంబంధిత శాఖలను ఆదేశించింది. పుష్కరాల ఏర్పాట్ల కోసం దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశాల మేరకు దేవాదాయ శాఖ ఇప్పటికే రూ.25 కోట్లు మంజూరు చేసింది. సరస్వతీ నది పుష్కరాలకు లక్షలాది భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో, వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు, స్నాన ఘట్టాల నిర్మాణం, రోడ్ల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు వంటి పనులను సమర్థవంతంగా చేపట్టాలని మంత్రి సురేఖ అధికారులను ఆదేశించారు.కాగా, తాజాగా సరస్వతీ పుష్కరాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక మొబైల్ అప్లికేషన్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఈ యాప్ దేశంలోని భక్తులందరికీ పుష్కరాలకు చేరుకోవడానికి ఒక సమగ్ర గైడ్‌లా ఉపయోగపడుతుంది. హైదరాబాద్‌లో మంత్రులు శ్రీధర్‌బాబు, కొండా సురేఖ చేతుల మీదుగా ఆవిష్కరించబడిన ఈ యాప్ ఇప్పుడు వినియోగదారులకు అందుబాటులో ఉంది. ఈ యాప్‌లో సాధారణ స్నాన ఘాట్, సరస్వతీ ఘాట్ యొక్క స్థానం, ఆలయానికి చేరుకునే మార్గం, బస్ స్టాండ్ వంటి ప్రయాణ ప్రాంగణాలకు ఎలా వెళ్లాలి, వాహనాలు పార్క్ చేసే ప్రదేశాలు,




మరియు వైద్య సహాయ కేంద్రాలు ఎక్కడ ఉన్నాయి అనే వివరాలు పొందుపరచబడ్డాయి.అంతేకాకుండా, అన్నదాన కేంద్రాలు, ప్రసాదాల విక్రయ కౌంటర్లు, సామాన్లు భద్రపరుచుకునే ప్రదేశాల గురించిన సమాచారాన్ని కూడా ఈ యాప్ ద్వారా తెలుసుకోవచ్చు. పుష్కరాలకు వచ్చే భక్తులు కాళేశ్వరం సమీపంలోని ఇతర ప్రసిద్ధ దేవాలయాలైన మేడారం, రామప్ప, మరియు లక్నవరం వంటి పర్యాటక ప్రదేశాల వివరాలను కూడా ఈ యాప్‌లో చూడవచ్చు. ఈ విధంగా, ఈ మొబైల్ అప్లికేషన్ పుష్కరాలకు వచ్చే భక్తులకు సమగ్రమైన సమాచారాన్ని ఒక్క క్లిక్‌తో అందిస్తూ వారి ప్రయాణాన్ని మరింత సులభతరం చేయనుందని అధికారులు తెలిపారు.

===========

# తిరుమల కు సొంత కార్లలో కుటుంబాలతో బయలుదేరి వచ్చే యాత్రికులకు విజ్ఞప్తి

తిరుపతి జిల్లా ప్రతి నిధి, ఏప్రిల్ 21, (భారత శక్తి): ఇటీవల ఎండా కాలం లో తిరుమల కి వస్తున్న రెండు కార్లు దగ్ధం అయినాయి, అదృష్టవశాత్తు ఎలాంటి ప్రాణా నష్టం జరగలేదు. కానీ రెండు కార్లు పూర్తిగా దగ్ధం అయినాయి.ఈ విధంగా కార్లు దగ్ధం అవడానికి కారణాలు ఏమిటి అని నిపుణులను సంప్రదిస్తే కింది కారణాలు తెలియజేశారు. అందరూ తప్పనిసరిగా పాటించాలని మా విజ్ఞప్తి.తిరుమల ఘాట్ రోడ్డులో 500 కిలోమీటర్లపాటు ప్రయాణించిన తర్వాత కార్లు అధిక వేడి చెందడం లేదా మంటలు అంటుకోవడం కొన్ని మెకానికల్ సమస్యలు, పర్యావరణ పరిస్థితులు, మరియు డ్రైవింగ్ శైలుల కారణంగా జరుగుతుంది. ఇవి కారణాలు:

1.దీర్ఘదూర ప్రయాణం:

- 500 కిమీ లాంటి ప్రయాణం తర్వాత ఇంజిన్ ఆప్పటికే వేడిగా ఉంటూ ఒత్తిడిలో ఉంటుంది.

- తక్షణమే తిరుమల ఘాట్ పైకెక్కడం ప్రారంభిస్తే, ఇంజిన్ మరియు ట్రాన్స్‌మిషన్‌కు అధిక వేడి వస్తుంది.

2.కొండలు, వంకర రోడ్లు:

- ఘాట్ రోడ్లకు అధిక ఇంజిన్ శక్తి అవసరం.

- డ్రైవర్లు ఎక్కువగా తక్కువ గేర్లను ఉపయోగిస్తారు, ఇది %ఙావీ% పెరిగి వేడి పెరుగుతుంది.

- దిగే సమయంలో తరచుగా బ్రేకింగ్ చేయడం వల్ల బ్రేక్ సిస్టమ్ వేడిగా మారుతుంది.

3.అధిక లోడుతో వెళ్ళే వాహనాలు:

- తీర్థయాత్రలలో బరువు బ్యాగులు, ఎక్కువ మందిని తీసుకెళ్లడం సాధారణం.

- ఇది ఇంజిన్‌పై ఒత్తిడిని పెంచి వేడి సమస్యలకు దారితీస్తుంది.

4.పూర్ మెయింటెన్ వాహనాలు:

- పాత వాహనాలు లేదా సరిగా సర్వీస్ చేయని వాహనాలలో:

  - కూలంట్ లీక్‌లు లేదా తక్కువ స్థాయి కూలంట్
  - పాడైన రేడియేటర్లు లేదా ఫ్యాన్లు
  - ఫాల్టీ థర్మోస్టాట్లు
  - పొడిసిపోయిన ఇంజిన్ ఆయిల్ ..

వంటివి ఉండే అవకాశం ఉంది. ఇవన్నీ ఇంజిన్ వేడి పెరగడానికి, తీవ్రస్థాయిలో అయితే మంటలు రావడానికి కారణమవుతాయి.

5.ఇంధన లేదా ఎలక్ట్రికల్ సమస్యలు:

- ఇంధన పైపుల లీక్‌లు లేదా షార్ట్ సర్క్యూట్లు తీవ్రమైన వేడి ఉన్నప్పుడు మంటలు పెటించవచ్చు.

- దీర్ఘ ప్రయాణం తర్వాత ఉష్ణోగ్రతలు మరియు వైబ్రేషన్లు సమస్యలను పెంచుతాయి.

6.ఘాట్ ఎక్కిన వెంటనే వాహనాన్ని ఆపడం:

- కొంతమంది డ్రైవర్లు ఘాట్ ఎక్కిన వెంటనే వాహనాన్ని ఆపి ఇంజిన్ ఆఫ్ చేస్తారు.

- దీని వలన ఫ్యాన్ పని చేయదు, వేడి బయటకు వెళ్లదు, ఫలితంగా హీట్ సోక్ జరిగి మంటలు రావచ్చు.

::భద్రతా సూచనలు::

- యాత్రకు బయలుదేరు ముందు బండిని సర్వీసింగ్ చేయించండి.

- ఇంజన్ ఆయిల్, కూలెంట్ ఆయిల్, బ్రేక్ ఆయిల్, ఏసీ ఆయిల్ తనికి చేయించండి.

- రేడియేటర్ లీకేజీ తనికి చేయడం .

- ఫ్యాన్ బెల్ట్ సరిచూసుకోవడం

- బ్యాటరీ లో డిస్టిల్ వాటర్ తనికి చేసుకోవడం, వైర్ల చుట్టూ చేరిన తూప్పు కడిగించుకోవడం.

- డ్రైవర్ ప్రతి రెండు గంటలకి ఒకసారి వాహనం ఆపి అయిదు నిమిషాల పాటు నడక చేయడం, స్వల్ప వ్యాయామం చేయడం, బాగా మంచినీరు తీసుకోవడం, టి మరియు అల్పాహారం సేవించడం చేయాలి..

- సెల్ ఫోన్ మాట్లాడడానికి దూరంగా ఉండాలి.

- వాహన డాష్ బోర్డు మీద థర్మామీటర్, ఆయిల్ గేజ్ మీటర్ పరిశీలిస్తూ ఉండండి, ఏవైనా ఎర్ర బ్లింకర్ కనపడగానే, బండి ఆపి తనికి చేసుకోవాలి.

## రాజేంద్రనగర్ లో దోపిడి కత్తులతో బెదిరించి ఆరు తులాల బంగారం చోరి

రంగారెడ్డి

రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టపగలే దొంగలు బరితెగించారు. బండ్లగూడ జాగీర్ ఖుడు కాలనీ లోని షాకేర్ అలీ అనే వ్యక్తి ఇంట్లోకి స్విఫ్ట్ కారులో వచ్చిన 5 మంది సభ్యుల దొంగల ముఠా ఇంట్లోకి చొరబడ్డారు. షాకేర్ అలీ,తబసుమ్ దంపతులను కత్తులతో బెదిరించి బీరువాలో ఉన్న 6 తులాల బంగారం,20 తులాల వెండి,20 వేల రూపాయల నగదు రెండు సెల్ ఫోన్లు ఎత్తుకెళ్లారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. బాధితుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన రాజేంద్రనగర్ పోలీసులు నిందితుల కోసం 5 బృందాలతో గాలిస్తున్నట్లు ఏసీపీ శ్రీనివాస్ తెలిపారు. సీసీ ఫుటేజీ ఆధారంగా నిందితుల కోసం గాలిస్తున్నామన్నారు.

## డిబిఆర్ మిల్లు లో మహిళ అస్తిపంజరం

హైదరాబాద్

లోయర్ ట్యాంక్ బండ్ డిబిఆర్ మిల్లు లో దోమలగూడ పోలీసులు గుర్తుతెలియని మహిళ మృతదేహం స్వాధీనం చేసుకున్నారు. ఆరు నెలల క్రితం హత్య చేసి డిబిఆర్ మిల్ మూడో అంతస్తులు ఉన్న సంపులో దుండగులు పడవేసినట్లు అనుమానిస్తున్నారు. మహిళ మృతదేహం అస్తిపంజరంగా మారింది. ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. డిబిఆర్ మిల్లు లో నీటి సంపులో మహిళా మృతదేహాన్ని సెక్యూరిటీ చూసి పోలీసులకు సమాచారం అందించారు.

## కుక్కల దాడిలో గొర్రెలు మృతి

యాదాద్రి భువనగిరి

ఆత్మకూరు (యం) మండలం సింగారం గ్రామం లో జిట్ట ఐలయ్య కు చెందిన గొర్రెల మంద పై నిన్న రాత్రి కుక్కలు దాడి చేశాయి.ఈ దాడి లో సుమారు 40 కి పైగా గొర్రెలు చనిపోగా పదుల సంఖ్యలో గొర్రెలకు తీవ్రగాయాలు అయ్యాయి.నిన్న సాయంత్రం ఐలయ్య యధావిధిగా తన గొర్రెలను దొడ్డి లో తోలి ఇంటికి వెళ్ళాడు...రాత్రి సమయాన కొన్ని కుక్కలు వచ్చి గొర్రెల మంద పైన దాడి చేశాయి...తెల్లవారుజామున దొడ్డి దగ్గరకు వచ్చిన తర్వాత గాని రైతుకు ఈ విషయం తెలియలేదు..సుమారు 5 లక్షల వరకు నష్టం వాటిల్లిందని,ప్రభుత్వం తనను ఆదుకోవాలని ఐలయ్య వాపోతున్నాడు...

## ధరలు తగ్గించేస్తున్న మిల్లర్లు

నల్గొండ

నల్లగొండ జిల్లా పరిధిలో.. సాగర్ ఎడమ కాలువ, మూసి ప్రాజెక్టు కింద సాగుచేసిన వరి పంట సన్న ధాన్యం మిల్లులకు పోటెత్తుతోంది. ఐకేపీ, పీఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సన్న ధాన్యం కొనుగోలు

చేస్తున్నప్పటికీ.. రైతులు సన్న వడ్లను తెచ్చి ఎండబెట్టి అమ్మడానికి ఆసక్తి చూపడం లేదు. ఈ నేపథ్యంలో హార్వెస్టర్ తో ఉన్న ధాన్యం కోసిన వెంటనే.. డైరెక్ట్ గా మిల్లులకు తరలిస్తున్నారు. ఈనెల మొదటి వారంలో కోత కోసిన వెంటనే తెచ్చిన సన్నధాన్యం క్వింటాకు 2 వేల 4 వందల నుంచి 2 వేల 5 వందల రూపాయల వరకు ధర లభించింది. అయితే.. గత పది రోజులుగా సన్న ధాన్యం ధరను మిల్లర్లు దాదాపు నాలుగు వందల రూపాయల వరకు తగ్గించి కొనుగోలు చేస్తున్నారు. ప్రస్తుతం 2 వేల ఒక వంద నుంచి 2 వేల రెండు వందల రూపాయలకి సన్నధాన్యం కొనుగోలు చేస్తు.. రైతులను నిలువునా దోపిడీ చేస్తున్నారు. దీనిపై.. సంబంధిత అధికార యంత్రా, ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడంతో.. మిల్లర్లు ఆడింది ఆట పాడింది పాట అన్నట్టుగా వారి దందా మూడు ధాన్యం ట్రాక్టర్లు.. ఆరు ధాన్యం లారీలు అన్నచందంగా కొనసాగుతుంది. ఓ వైపు మిర్యాలగూడలోని కొంతమంది రైస్ మిల్లర్లు తూకంలో తేడాలకు తెరలేపి దగా చేస్తుండగా.. మరోవైపు ధాన్యం ధరను అమాంతంగా తగ్గించి కోట్ల రూపాయలు రైతుల జేబులకు చిల్లులు పెడుతున్నారు

## ప్రత్యేక అవసరాల విద్యార్ధులకు ఉపకరణల పంపిణీ

తిరుపతి తిరుపతి స్థానిక ఎం జి ఎం పాఠశాల బైరాగి పట్టేలో విద్యార్ధులకు ఉపకరణాల పంపిణీ చేపట్టారు.జిల్లా విద్యాశాఖ, సమగ్ర శిక్ష వారి ఆధర్వంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ఈ ఉపకరణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు,జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్ పాల్గొన్నారు.ప్రభుత్వం విద్యా వ్యవస్థకు అత్యదిక ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు.

## శ్రీవారి సేవలో సినీ ప్రముఖులు

తిరుమల

తిరుమల శ్రీవారిని సినీ సంగీత దర్శకుడు తమన్, దర్శకుడు గోపీచంద్ మలినేని, నటుడు అశ్విన్ బాబు దర్శించు కున్నారు.వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో స్వామివారి సేవలో వారు పాల్గొన్నారు. టీటీడీ అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.

# నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

మందమర్రి, ఏప్రిల్ 21,(భారత శక్తి): మందమర్రి మండలం ప్రజావాణి విభాగంలో ధర్మసమాజ్ పార్టీ జిల్లా నాయకుడు నందిపాటి రాజు మండల పరిషత్ డెవలప్ మెంట్ ఆఫీసర్ ( ఎంపీడీఓ) కు మండలంలోని నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని విజ్ఞాపన పత్రాన్ని అందజేయడం జరిగింది. మందమర్రి మండలంలోని చాలామంది యువతి యువకులకు ఉపాధి అవకాశాలు లేక ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు ఇతర దేశాలకు వలసలు వెళ్లి బ్రతకవలసి వస్తుంది.

గెలిచిన ప్రజాప్రతినిధులు పట్టించుకోక ప్రభుత్వం యువతి యువకులపై దృష్టి సారించక మండలంలో పేదరికం తాండవం చేస్తుంది. కావున మందమర్రి మండలంలోని ప్రజల పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వానికి తెలిపి మండలంలోని ప్రతి గ్రామానికి ఒక పరిశ్రమను ప్రభుత్వ ఆధ్వర్యంలో నెలకొల్పి మండలంలోని ప్రతి నిరుద్యోగికి కనీసం 30 వేల వేతనంతో కూడిన ఉపాధి అవకాశాలు కల్పించాలని మీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞాపన పత్రాన్ని



అందజేస్తున్నాను అని జిల్లా నాయకుడు నందిపాటి రాజు ఎంపీడీవో రాజేశ్వర్ కు ఫిర్యాదు అందించడం జరిగింది. ప్రజల తరపున గెలిచిన నాయకులు ప్రజల నిరుద్యోగం పై కూడా దృష్టి సారించాలని ప్రజాప్రతినిధుల పై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కీ.శే.వెంపటి శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన టీజేపీ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా



సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) ఏప్రిల్ 21:2021 ఏప్రిల్ 21న కరోనా మహమ్మారి కాటుకు మరణించిన హుజూర్ నగర్ పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ మిత్రుడు వెంపటి శ్రీనివాస్ 4వ వర్ధంతి సందర్భంగా సోమవారం టీజేఏ సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ నందు అధ్యక్షులు షేక్ సైదా ఆధ్వర్యంలో కీ.శే. వెంపటి శ్రీనివాసును స్మరించుకుంటూ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో టీజేఏ సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ సభ్యులు షేక్ నవాబ్ జాని,బయ్యారపు రవీంద్ర, నందిగామ నాగేంద్ర కుమార్, కొత్తపల్లి మధు సూదన్, కొల్లోజు నాగేంద్రా చారి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు షీ టీం మీద అవగాహన సదస్సు



మంచిర్యాల/జైపూర్, ఏప్రిల్ 21(భారత శక్తి): మంచిర్యాల జిల్లా జైపూర్ లో గవర్నమెంట్ స్కూల్ నందు షీ టీం విద్యార్థులకు షీ టీమ్ అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా షీ టీం సభ్యులు మాట్లాడుతూ ఆకతాయిల ఆట కట్టించి మహిళలకు రక్షణ కల్పించేది షి టీం కర్తవ్యం అని, ప్రతి ఒక్కరు వారి పిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి తెలపాలని, మహిళలు ఏదైనా సమస్య వస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని, అలాగే సైబర్ నేరాల గురించి తెలిపారు.

వచ్చిన ఫిర్యాదు పై తక్షణమే షీ టీం పోలీసులు స్పందించి సంబంధిత విభాగాలకు సమాచారం అందజేయడం ద్వారా ఫిర్యాదు చేసిన మహిళకు షీ టీం బృందాలు సహాయం చేస్తాయని తెలిపారు. ఆకతాయిల నుండి మరి ఏ ఇతర వేధింపులకు గురవుతున్న మహిళలు ఫిర్యాదు చేయాలనుకుంటే 6303923700 నెంబర్ సంప్రదించాలని కోరారు.

అలాగే అత్యవసర సమయంలో డయల్ 100 కి ఫిర్యాదు చేయాలన్నారు, ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీం సభ్యులు, శ్రవణ్, శ్రీలత, విద్యార్థులు పాల్గొన్నారు.

# సత్వరమే పెండింగ్ పనులు పూర్తి చేయాలి:వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

సంగారెడ్డి,భారత శక్తి ప్రతినిధి, ఏప్రిల్ 21:అందోల్ లో ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ,నర్సింగ్ కళాశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాలలో ఉన్న తరగతి గదులు, డైనింగ్ హాల్, హాస్టల్, ల్యాబులు, బిల్డింగు, ప్రహరీల నిర్మాణాన్ని తిరుగుతూ పరిశీలించారు.ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పెండింగ్లో ఉన్న పనులు సత్వరమే పూర్తి చేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూల్యాబులో ఏసీలు ఏర్పాటు చేయాలని కోరిన స్టూడెంట్స్, సానుకూలంగా స్పందించి అధికారులను ఆదేశించారు.కళాశాల చుట్టూ కలియతిరిగిన మంత్రి, కాలేజీ పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడంపై సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.వారం రోజుల్లో మళ్లీ వస్తానని, కాలేజీ పరిశుభ్రంగా ఉండకపోతే కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు.కాలేజీ వెనకాల కాంపౌండ్ వాల్ ఎత్తు పెంచాలన్నారు.కాలేజీ గ్రౌండ్లో పిల్లలు ఆడుకునేందుకు అవసరమైన క్రీడా సామాగ్రిని కొనుగోలు చేయాలని అధికారులకు సూచించారు.కాలేజీ, స్నాక్ కిచెన్లను, ఆహార సామాగ్రిని పరిశీలించారు.నర్సింగ్ స్టూడెంట్స్ కాలేజీ నుంచి హాస్పిటల్కు, హాస్పిటల్ నుంచి కాలేజీకి వెళ్లడానికి కొత్త బస్సు ఏర్పాటు చేయిస్తానని హామి ఇచ్చిరూ.జోగిపేటలో నిర్మాణంలో ఉన్న 50



బెడ్ల మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రం, వంద బెడ్ల ఏరియా హాస్పిటల్, నర్సింగ్ కళాశాల భవనాలను పరిశీలించారు. పెండింగ్లో ఉన్న పనులు సత్వరమే పూర్తి చేయాలని, విద్యార్థులు ఇలాంటి ఇబ్బందులు లేకుండా చదువుకోవాలని, విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఏం సమస్యలున్నాయి, ఏం కావాలో నాకు చెప్పాలని తానే స్వయంగా విద్యార్థులను,ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలను సత్వరమే పరిష్కరిస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు,పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ వాణి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ ఎలక్షన్ నామినేషన్ పక్రియ ప్రారంభించిన ఎలక్షన్ అధికారులు

సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) ఏప్రిల్ 21:హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ ఎన్నికలకు నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైనది. సోమవారం ఎన్నికల అధికారులు ఎమ్మెస్ రాఘవరావు, వట్టికూటి అంజయ్య లకు హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి జక్కుల వీరయ్య, ఉపాధ్యక్ష పదవికి కుక్కడపు సైదులు, ప్రధాన కార్యదర్శి పదవికి బి.నాగేశ్వరరావు(నగేష్ రాథోడ్) జాయింట్ సెక్రెటరీ పదవికి మద్దుల నాగేశ్వరరావు, లైబ్రరీ సెక్రటరీ పదవికి కొణతం శ్రీనివాసరెడ్డి, కార్యవర్గ సభ్యురాలుగా షేక్ మౌలాబీల నామినేషన్ దాఖలు చేయగానామినేషన్ పత్రాలను స్వీకరించినారు. ప్రక్రియ మంగళవారం వరకు జరుగుతుండడంతో మిగతా పోస్టులకు కూడా భారీ ఎత్తున నామినేషన్లు దాఖలయ్యే అవకాశాలున్నాయి.ఎట్టకేలకు హుజూర్ నగర్ న్యాయవాదులు



హైకోర్టు ను ఆశ్రయించడంతో ఎలక్షన్ జరగడం సంతోషంగా ఉందని న్యాయవాదులు చర్చించుకుంటున్నారు.

# భూ భారతి చట్టం తో సమస్యలు పరిష్కారం అవుతాయి: జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర



మల్లంపల్లి/ములుగు జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 21 (భారత శక్తి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూ సమస్యలను పరిష్కరించడానికే భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలు పరిష్కారం అవుతాయని, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ తెలిపారు. ములుగు జిల్లా మల్లంపల్లి మండల కేంద్రంలో సోమవారం భూ భారతి చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సు లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొని రైతులకు, ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణిలోని పొరపాట్లని సవరించేందుకు కలెక్టర్ కి మినహా ఏ అధికారికీ అవకాశం లేదని చెప్పారు. దీనివల్ల తాహసిల్దార్ స్థాయిలో పరిష్కారమయ్యే చిన్న సమస్యలు కూడా వేల సంఖ్యలో పేరుకుపోయేవని అన్నారు. చిన్న చిన్న సమస్యలు కూడా తహసిల్దార్లు, ఆర్డీవో పరిష్కరించలేని పరిస్థితి ఉండేదని పేర్కొన్నారు. భూభారతి చట్టం ద్వారా ప్రభుత్వం భూ సమస్యలపై స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చిందని తెలిపారు. ఈ చట్టం ద్వారా పొరపాట్ల సవరణకు అవకాశం ఉందని, మ్యూటేషన్ దరఖాస్తులు త్వరితగతిన పరిష్కారం అవుతాయని తెలిపారు. రెండింతల అప్పిలు వ్యవస్థతో రైతులు, ప్రజలు భూ సమస్యలపై కోర్టు వరకు వెళ్లవలసిన అవసరం దాదాపు ఉండేదని. పేర్కొన్నారు.2014 సంవత్సరంలో సాదా బైనమా కోసం కానీ 2020 సంవత్సరంలో అప్పటి ధరణి పోర్టల్ లో పేరు నమోదు చేసుకొని పట్టాలు పొందడానికి ప్రయత్నించినప్పటికీ సమస్యలు పరిష్కారం కానివి నేటి ప్రజా ప్రభుత్వం తెచ్చిన భూ భారతి చట్టం ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. గతంలో ఉన్న చట్టానికి అనుగుణంగా మరో 14 నూతన అంశాలను ప్రభుత్వం పొందుపరిచిందని, 2010 సంవత్సరంలో ప్రతి వ్యక్తి తన గుర్తింపు కోసం ఆధార్ కార్డు ఎలా పొందారో అదే తరహాలో భూ భారతి చట్టం ద్వారా భూమి హక్కు పట్టాలను పొందగలుగుతారని అన్నారు.. ఈ కార్యక్రమములో ఆర్డీఓ వెంకటేష్, తహసిల్దార్ విజయ భాస్కర్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ఉపాధి కల్పన కోసం మూడంచెల వ్యూహం అమలు: డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క



ఖమ్మం ప్రతినిది (భారత శక్తి న్యూస్ ), ఏప్రిల్ 21:కోరి తెచ్చుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో యువతకు ఉపాధి కల్పన కోసం ప్రజా ప్రభుత్వం మూడంచెల వ్యూహం అమలు చేస్తుందని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.5 వేల మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించే లక్ష్యంతో మధిర పట్టణంలోని రెడ్డి గార్డెన్స్ లో సోమవారం ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ ఉద్యోగ మేళాలో 100కు పైగా కంపెనీలు పాల్గొని, 5 వేల మందికి ఉద్యోగాలు ఇవ్వడానికి కంపెనీ ప్రతినిధులు ముందుకు వచ్చారని, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. యువత అనేక ఆశలతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో పాల్గొనడం జరిగిందని, కోరి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా పాలకులు యువత ను నిర్లక్ష్యం చేశారని, యువతకు ఉపాధి అవకాశాలు చూపించడంలో వైఫల్యం చెందారని అన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం మూడంచెల వ్యూహం అమలు చేస్తుందని అన్నారు. ఇందులో భాగంగా మొదట పబ్లిక్ సర్వీస్ కమీషన్ ప్రక్షాళన చేసి జాబ్ కేలండర్ విడుదల చేసామని, మొదటి దశలో ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ మొదటి సంవత్సరంలోనే ప్రభుత్వంలో ఖాళీగా ఉన్న 56 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని, త్వరలోనే మరో 30 వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి కసరత్తు జరుగుతుందని అన్నారు.రెండవ దశలో ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న గ్లోబలైజేషన్ లో భాగంగా వస్తున్న మార్పులను అలవర్చుకొని బహుళ జాతుల సంస్థలకు రాష్ట్రంలో అవసరమైన వనరులు కల్పించి భారీ ఎత్తున పెట్టుబడులు, వీటి ద్వారా యువతకు లక్షల్లో ఉద్యోగ అవకాశాలు సాధిస్తున్నామని అన్నారు. మూడవ దశలో ఉపాధిని ప్రోత్సహించేందుకు 9 వేల కోట్ల పెట్టుబడితో రాజీవ్ యువ వికాసం పథకం క్రింద యువతకు రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2 నాడు స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు మంజూరు పత్రాలు పంపిణీ చేయనున్నామని, స్వయం ఉపాధి కోసం ఉమ్మడి రాష్ట్ర చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా భారీగా నిధులు కేటాయించామని అన్నారు. చదువు పూర్తి చేసుకున్న వారు ఖాళీగా ఉండకుండా, సొంత ఆదాయంతో ముందడుగు వేసేందుకు జాబ్ మేళాలు ఉపయోగపడతాయని, ఇక్కడ ఉద్యోగం పొందిన వారు ఇక్కడితోనే ఆగిపోకుండా ఇది మొదటి మెట్టుగా భావించి వచ్చిన జీతంతో వారి జీవితంలో పెట్టుకున్న గొప్ప లక్ష్యాలను సాధించాలని సూచించారు. మధిర పట్టణంలో నిర్వహించే జాబ్ మేళా ద్వారా ఒకే రోజు 5 వేల మందికి ఉపాధి లభిస్తుందని వివరించారు. యువత రాష్ట్రానికి గొప్ప వనరు అని, రాష్ట్ర జిడిపి పెరుగుదలకు, కుటుంబ బాగు కోసం, సమాజానికి పెద్ద ఎత్తున యువత ఉపయోగపడాలని ఆయన ఆకాంక్షించారు. ఖాళీగా ఉండే యువత సంఘ విద్రోహ శక్తులకు, మత్తు పదార్థాలకు బానిస కాకుండా ఉండాలని, చివరి వయసులో తల్లిదండ్రులను బాధపడకుండా చూసుకోవాలని, యువత సన్మార్గంలో నడిచేందుకు జాబ్ మేళాలు ఉపయోగపడతాయని అన్నారు. రాష్ట్రంలోని యువతకు అవసరమైన స్కిల్ అందించేందుకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 65 ఐటిఐ కళాశాలలను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ గా అప్ గ్రేడ్ చేసిందని అన్నారు. నిరుపేద విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందించాలనే ఆలోచనతో 60 యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్ నిర్మాణానికి ఒకేసారి 11 వేల 600 కోట్ల నిధులను కేటాయించిందని, ఈ పాఠశాలల ద్వారా నాలుగో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు నాణ్యమైన విద్య ఉచితంగా అందుబాటులోకి వస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను అప్ గ్రేడ్ చేసి అన్ని వసతులు కల్పిస్తున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఇంచార్జీ కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ జీవితంలో విజయం సాధించేందుకు మనపై నమ్మకం ఉండడం చాలా ముఖ్యమని, చిన్న ఉద్యోగమైన మనం చేరితే మనలో విశ్వాసం పెరుగుతుందని, ఉన్నత స్థాయికి చేరుకోవడానికి ఇది తోడ్పాటు అందిస్తుందని అన్నారు. యువతకు వచ్చిన అవకాశాలను సంపూర్ణంగా వినియోగించుకోవాలని, జాబ్ మేళాలో వచ్చిన ఉద్యోగాల్లో ఎటువంటి సమస్య వచ్చినా అవసరమైన సహకారం జిల్లా యంత్రాంగం నుంచి అందిస్తామని అన్నారు. మెగా జాబ్ మేళా నిర్వహణలో సహకరించిన డిప్యూటీ సీఎంకు ఇంచార్జి కలెక్టర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ మెగా ఉద్యోగ మేళాలో సింగరేణి జనరల్ మేనేజర్ సాలీం రాజు, వివిధ కంపెనీల ప్రతినిధులు, యువత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తాం:వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)ఏప్రిల్21: జాతీయ స్థాయి క్రీడల్లో రాణించే పోలీస్ క్రీడాకారులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేశారు. గత నెల మార్చిలో మధ్యప్రదేశ్ ఇండోర్లో జరిగిన 18వ జాతీయ పోలీస్ షూటింగ్ (స్పోర్ట్స్) ఛాంపియన్ షిప్ లో తెలంగాణ పోలీస్ తరపున ప్రాతినిధ్యం వహించి మూడు వందల మీటర్ల మహిళా జట్టు విభాగంలో సిల్వర్ మెడల్ సాధించిన సుబేదారి ఏఎస్ఐ సువర్ణను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సోమవారం కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. భవిష్యత్తు కాలంలో ఈ క్రీడలో రాణించేందుకు అవసరమైన సహకారాన్ని అందిస్తామని పోలీస్ కమిషనర్ సువర్ణకు భరోసా నిచ్చారు. ఈ కార్యక్రమంలో పరిపాలన విభాగం అదరపు



డిసిపి రవి పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ జన్మదిన వేడుకలు



సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, ఏప్రిల్ 21 : సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ జన్మదిన వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు.సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానుల మధ్య ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కేక్ కట్ చేశారు.అభిమానులు పార్టీ నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యేను కలిసి శాలువాతో సన్మానించి పుష్ప గుచ్చంతో, గజ మాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.పట్టణంలోని పోతిరెడ్డిపల్లి చౌరస్తా మొదలుకొని ఐబీ , కొత్త బస్టాండ్ పాత బస్టాండ్ వద్ద ఫ్లెక్సీ లు వేసి వారి అభిమానాన్ని చాటుకున్నారు.

క్యాంపు కార్యాలయ ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఎమ్మెల్యే జన్మదిన వేడుకల్లో అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, జైపాల్ రెడ్డి పాల్గొని ఎమ్మెల్యే కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ప్రజలు తనపై చూపిన అభిమానానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.సంగారెడ్డి నియోజకవర్గ ప్రజల ఆధారాభిమానాలు ఎల్లప్పుడూ తనపై ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజాప్రతిధులు పాల్గొన్నారు.

# ఘనంగా " కాన్వోకేషన్ డే వేడుకలు



మందమర్రి, ఏప్రిల్ 21(భారతశక్తి):మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల- ఫిల్టర్ బెడ్ పాఠశాలలో ప్రాథమిక విద్యను పూర్తిచేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్ ల ప్రధానం కార్యక్రమం వేడుకగా నిర్వచించడం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య అతిథులుగా మందమర్రి మండల విద్యాధికారి దత్తుమూర్తి గారు,స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పద్మజ గారు హాజరై సర్టిఫికేట్ ఉత్తీర్ణత సర్టిఫికెట్ లు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నతమైన జ్ఞాననిర్మాణం కోసం పరితపించే ఉపాధ్యాయులు ఎంతో కృషీ చేస్తున్నారని, తద్వారా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధిని సాదిస్తున్నారని, వినూత్నరీతుల్లో విద్యాబోధన చేస్తూ, శాస్త్రీయ పద్ధతుల్లో ప్రత్యక్ష బోధనాపద్దతుల ద్వారా మండలంలోనే అత్యధిక విద్యార్థులు ఫిల్టర్ బెడ్ పాఠశాలలో చేసి విద్యను అభ్యసిస్తున్నారని ఉపాధ్యాయుల సేవలను వారు అభినందించారు. పాఠశాల ప్రత్యేకతలు అడ్మిషన్ ల ప్రారంభం - ప్రత్యేకత లు తెలియజేసే కరపత్రాలను విడుదల చేయటం జరిగింది.ప్రతిభ కనబరిచిన విద్యార్థుల విద్యార్థులకి ప్రత్యేక బహుమతులు ఇవ్వడం జరిగింది.తల్లితండ్రులు పెద్దఎత్తున హాజరై ఆద్యంతం పిల్లల సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి , విద్యార్థుల ప్రతిభను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసాచారి,ఉపాధ్యాయులు జనగామ ఉమాదేవి, భీంపుత్ర శ్రీనివాస్ జలంపెల్లి, చింతకింది లలిత, గుడివెనుక రవి, అమ్మ ఆదర్శం పాఠశాల పాఠశాల చైర్మన్ దూలం అంజలి, పిల్లల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయటం జరిగింది.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



మందమర్రి, ఏప్రిల్ 21(భారత శక్తి): సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. సీఎం పేదలకు భరోసా అని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు సొత్కు సుదర్శన్, యూత్ కాంగ్రెస్ నాయకులు రాయబారపు కిరణ్,సేవాదళ్ పట్టణ అధ్యక్షులు సొత్కు ఉదయ్ కుమార్, రాచర్ల గణేష్,కొమరయ్య,రామచందర్ పాల్గొన్నారు.

# అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ భారతదేశ పర్యటనను వ్యతిరేకిస్తూ ఆయన దిష్టిబొమ్మను దగ్ధం



సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) ఏప్రిల్ 21:సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ వెలిదండ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ భారతదేశ పర్యటనను వ్యతిరేకిస్తూ ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు పోటు లక్ష్మయ్య పాల్గొని మాట్లాడుతూ స్వేచ్ఛ వాణిజ్యం పేరుతో మన దేశ వ్యవసాయం పారిశ్రామిక అంశాల పై అసమానత ఒప్పందాలను చేసుకోవటానికి అమెరికా ఉపాధ్యక్షులు జెడి వాన్స్ రాకను వ్యతిరేకిస్తూ నిరసిస్తూ దేశవ్యాప్తంగా దిష్టిబొమ్మలను తగలబెట్టాలని అఖిల భారత రైతు కూలీ సంఘం పిలుపునివ్వడం జరిగిందని, అందులో భాగంగానే వెలిదండలో దిష్టిబొమ్మను దగ్ధం చేయటం జరిగిందన్నారు. మన దేశం నుండి 30 రకాల వస్తువులను అమెరికా దిగుమతి చేసుకుంటుంది. ఆరు వ్యవసాయ ఉత్పత్తులు బియ్యం, కూరగాయలు అమ్మడంపై నల్ల మిరియాలు కాగా వీటిపై గతంలో ఐదు పాయింట్ మూడు శాతం తరీప్ ఉండగానే నేడు 27 శాతం దానికి పెంచకపోతున్నట్లు ప్రకటిస్తున్నారు. పిచ్చి లేసినట్లుగా అమెరికా అధ్యక్షుడు ట్రంపు ' చైనా వస్తువులపై 24.5 శాతం పెంచాడు ప్రపంచంలో ఉన్న అన్ని దేశాలపై పరస్పర పనులపై పద్ధతికి బదులు ప్రతిఘటించడానికి రైతు కూలీలందరూ వ్యతిరేకించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ గ్రామ కార్యదర్శి మేకల కనకారావు, ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు కామల్ల నవీన్, సిహెచ్ పెద్ద సాంబయ్య, మా శెట్టి అంజయ్య, చింతమల్ల అంజయ్య, చామకూరి వెంకటి, అరుణోదయ జిల్లా నాయకులు గండు నాగేశ్వరరావు, కారంగుల బ్రహ్మయ్య, వల్లపు దాసు లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు

# న్యాయవాదుల సహకారం మరువలేనిది: సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యామ్ కుమార్



సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి )ఏప్రిల్ 21:న్యాయమూర్తిగా తాను తన విధులను నిర్వర్తించిన మూడు సంవత్సరాల కాలంలో హుజూర్ నగర్ న్యాయవాదులు తనకు అందించిన సహకారం మరువలేనిదని సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యామ్ కుమార్ అన్నారు. బదిలీపై వెళ్తున్న ఆయనకు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు సోమవారం వీడ్కోలు సభ నిర్వహించి న్యాయమూర్తి దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను 2022వ సంవత్సరంలో పదవీ బాధ్యతలు స్వీకరించినప్పుడు సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో 106 7 కేసులు పెండింగ్ లో ఉ న్నాయని అట్టి కేసులను 300 కు తీసుకువచ్చానన్నారు. జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో కేసుల భారం అధికంగా ఉండటంతో అక్కడినుండి 500 కేసులు ఈ కోర్టుకి బదిలీ చేయబడ్డాయని ప్రస్తుతం ఆ కేసులతో కలుపుకొని ఈ కోర్టులో 800 కేసులు పెండింగ్ లో ఉన్నాయన్నారు. 2014లో సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రారంభం కాగా తాను పదవీ బాధ్యతలు స్వీకరించేటప్పటికి కొన్ని కేసులు న్యాయమూర్తి ముందుకు రానే రాలేదని వాటి వాయిదాలు సెక్షన్ లోనే వేసే వారిని ఆ విధానానికి స్వస్తి చెప్పి తాను అన్ని కేసులను న్యాయమూర్తి ముందుకు వచ్చే విధంగా చర్యలు తీసుకున్నానన్నారు. 10 సంవత్సరాలకు పైగా దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించి పెండింగ్ కేసుల సంఖ్యను సున్నా కు తీసుకొచ్చానని అందుకుగాను హైకోర్టు న్యాయమూర్తులు తనకు ప్రశంసా సర్టిఫికెట్ ఇచ్చారని ఆ ప్రశంస సర్టిఫికెట్ పొందడానికి పూర్తి సహకారం అందించింది ఇక్కడి న్యాయవాదులేనన్నారు. కేసులో ఉన్న సాక్షాధారాలను బట్టి తీర్పులు వెలువరించవలసి ఉంటుందని దానిలో భాగంగా కొన్ని కేసులలో శిక్షలు కూడా విధించానని అది తన ఉద్యోగ ధర్మంగా చేసింది తప్ప వ్యక్తిగతం కాదన్నారు. భూ సేకరణలో తమ ఆస్తులను పోగొట్టుకొని పరిహారం పొందడానికి సంవత్సరాల తరబడి కోర్టు చుట్టూ తిరుగుతున్న రైతుల బాధలను గుర్తించి వారి కేసులను త్వరితగతిన పరిష్కరించడానికి ప్రయత్నించానన్నారు. తన పదవీకాలంలో హుజూర్ నగర్ రెండవ అదనపు జిల్లా న్యాయస్థానం, అదనపు జూనియర్ సివిల్ జడ్జి న్యాయస్థానం, కోదాడ సీనియర్ సివిల్ జడ్జి న్యాయస్థానాల ప్రారంభోత్సవాలలో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. జూనియర్ న్యాయవాదులు వృత్తిపరంగా మెలకువలు నేర్చుకొని ఉన్నత న్యాయస్థానాలు విలవరిస్తున్న తీర్పులను నిరంతరం చదివి న్యాయవిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. దేశవ్యాప్తంగా న్యాయమూర్తుల కొరత అధికంగా ఉందని నోటిఫికేషన్ వేసిన పోస్టులకు సరిపడ అభ్యర్థులు క్వాలిఫై కాకపోవడం మూలంగా న్యాయమూర్తుల భర్తీ చేయడం సాధ్యం కావడం లేదని జూనియర్ న్యాయవాదులు కష్టపడి చదివి న్యాయమూర్తి పోటీ పరీక్షలలో పాల్గొని న్యాయమూర్తులుగా సెలెక్ట్ అయ్యే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. అనంతరం న్యాయవాదులు న్యాయమూర్తి దంపతులు జిట్టా శ్యామ్ కుమార్ లావణ్య లను గజమాల శాలువాలు బొకేలు పూలదండలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రాంరెడ్డి, న్యాయవాదులు నారపరాజు శ్రీనివాసరావు, కాల్వ శ్రీనివాసరావు, రవికుమార్, ఎంఎస్ రాఘవరావు, నట్టే సత్యనారాయణ, అంబటి శ్రీనివాస్ రెడ్డి, ధూళిపాళ శ్రీనివాస రావు, కుక్కడపు బాలకృష్ణ, చల్లా కృష్ణయ్య, జక్కుల నాగేశ్వరరావు, మీసాల అంజయ్య, ఏజీపీలు రేణుకా దేవి, సురేష్ కుమార్, మహిళా న్యాయవాదులు సుంకరి ప్రదీప్తి, కోలా రమాదేవి, మంత్రి ప్రగడ దీపిక, జుట్టుకొండ సంధ్య, పాతపాటి శృతి పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం తో శాశ్వత పరిష్కారం: జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) ఏప్రిల్ 21:భూ భారతి చట్టం-2025 ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిస్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.సోమవారం కోదాడ పట్టణంలోని ఆర్ ఎస్ వి పంక్షన్ హాల్, అనంతగిరి మండలం శాంతినగర్ ఎస్ డబ్ల్యు సి గోదాం నందు భూ భారతి చట్టం 2025 పై అవగాహన సదస్సు కార్యక్రమంను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి చట్టం, చట్టం అమలుకు తక్కువ కాలంలోనే నియమాలు రూపొదించటం,చట్టం అమలు పర్చటానికి క్షేత్ర స్థాయి అధికారులు ఏర్పాటు, భూ సమస్యలను దరఖాస్తు చేసుకొనుటకు భూ భారతి పోర్టల్ సమస్య లను పరిష్కరించేందుకు అధికారుల అధికారాలు అనే నాలుగు మూల స్తంభాల ద్వారా సమస్యలు పరిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14 రోజున భూ భారతి చట్టం అమలులోనికి తీసుకొని రావటం జరిగిందని తదుపరి రాష్ట్ర స్థాయి లో, జిల్లా స్థాయి లో రెవిన్యూ సిబ్బందికి అవగాహన కల్పించటం జరిగిందని మండల స్థాయి లో ప్రజలకి చట్టం పై అవగాహన తెచ్చేందుకు23మండలాలలో ప్రజలకి సమస్యలు ఎలా పరిష్కరించాలో అవగాహనసదస్సులునిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.ధరణిలో చాలా సమస్యలు పరిష్కరించలేనివి ఉన్నాయని ప్రతి సమస్యని కలెక్టర్ ద్వారా గానీ కోర్టు ద్వారా గానీ పరిష్కరించే విధంగా ఉండేదని ప్రతి ఒక్కరు గ్రామం నుండి సూర్యాపేట వచ్చి సమస్య పై దరఖాస్తు ఇవ్వాలంటే ప్రజలకి చాలా ఇబ్బందిగా ఉండేదని కానీ భూ భారతి చట్టం ద్వారా అధికారం వికేంద్రికరణ జరుగుతుందని సమస్యని బట్టి తహసీల్దార్, ఆర్ డి ఓ, కలెక్టర్ స్థాయి లో పరిష్కరించవచ్చు అని త్వరలో గ్రామ స్థాయి లో భూ సమస్యలు పరిష్కరించేందుకు గ్రామ పరిపాలన అధికారి(జిపిఓ)నియమించబోతున్నారని తెలిపారు.భూ భారతి చట్టం ఏప్రిల్ 14 న ప్రారంభించి నాలుగు మండలాలలో పైలెట్ ప్రాజెక్ట్ కింద అమలు జరుగుతుందని తదుపరి ప్రతి జిల్లాలో ఒక్క మండలంలో అమలు చేస్తారని అక్కడ ఏమైనా సమస్యలు పరిస్కారం కాకపోతే భూ భారతి చట్టంలో మార్పులు తెచ్చి భూ సమస్యలు తీర్చుతారని తదుపరి రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో భూ భారతి చట్టంఅమలుజరుగుతుందని తెలిపారు.భూమిని తమ కుటుంబ సభ్యులుగా భావిస్తారని చాలా మందికి బ్రతకడానికి భూమినే ఆధారం ఆ భూమి తమదని నిరూపించు కునేందుకు పట్టాదారు పాస్ బుక్ ఉండాలని భూ భారతి చట్టం ద్వారా 13 (బి) లకు పాస్ బుక్ నందు అలాగే 2020 అక్టోబర్ లో 2014 జూన్ 2 కి ముందు సాదా కాగీతం, స్టాంప్ పేపర్ పై కొనుగోలు చేసి 12 సం. లు సాగు చేస్తున్నా వారు ధరఖాస్తు చేసుకున్న సాధాబైనామా ధరఖాస్తులు పరిశీలించి వాటిని పట్టాదార్ పాస్ బుక్ నందు అప్డేట్ చేస్తమని ఈ అవకాశం ధరణిలో లేదని తెలిపారు.గతంలో కుటుంబంలో కొంతమంది మాత్రమే భూమిని పట్టా మార్పిడి చేసుకునేవారని భూ భారతి చట్టం అమలులో భాగంగా వారసత్వం /పౌతి అమలు చేసేటప్పుడు కుటుంబ సభ్యులందరికి కి,గ్రామ పంచాయతీలో నోటీసులు ఇచ్చి వారం గడువు ఇస్తామని ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలపవచ్చు అని అలాగే పౌతి అమలు అయినా తర్వాత కూడా మార్పులకి అప్పీల్ చేసుకోవచ్చు ఈ అవకాశం ధరణి లో లేదని తెలిపారు.గ్రామ రెవిన్యూ రికార్డులు నిర్వహణలో భాగంగా ప్రతి సంవత్సరం డిసెంబర్ 31 న ప్రతి గ్రామంలో సదస్సులు నిర్వహించి ప్రతి రైతు కి 1 బి అందజేస్తామని ఏమైనా తప్పులు ఉంటే సరి చేస్తామని తెలిపారు.విస్తీర్ణం లో మార్పులు,మిస్సింగ్ సర్వే నెంబర్, సవరణలు లాంటి ప్రతి సమస్యకి మీ సేవ ద్వారా కాకుండా స్వయంగా దరఖాస్తు చేసుకునేలా భూ భారతి పోర్టల్ రూపొదించారని తెలిపారు.ఆధార్ వల్లే ప్రతి ఒక్కరి భూమికి భూధార్ అనే యూనిక్యూ నెంబర్ ఇచ్చి ప్రతి భూమికి సరిహద్దులు నిర్ణయించి సర్వే మ్యాప్ ని భూ భారతి పోర్టల్ లో అప్డేట్ చేస్తామని తదుపరి ప్రజలు పోర్టల్ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చు అని తెలి పారు.రాబోయే రోజులలో భూ సమస్యలు పరిష్కరించేందుకు రెవిన్యూ అధికారులు కృషి చేస్తారని తెలిపారు.ఆర్ డి ఓ సూర్యనారాయణ సెక్షన్ ల వారీగా భూ భారతి చట్టం పై పిపిటి ద్వారా ప్రజలకి వివరించారు.జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు మాట్లాడుతూ రైతు సంకెళ్లు విడిపించేలా భూ భారతి చట్టం ను తెలంగాణ ప్రభుత్వం రూపొందించిందని ఇక నుండి భూ సమస్యలు ఒక్కొక్కటి పరిష్కరించుటం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో తహసీల్దార్లు వాజీద్ అలీ,హిమబిందు ఎంపిడిఓ రామచంద్రరావు,అనంతగిరి స్పెషల్ అధికారి శ్రీనివాస్,మున్సిపల్ కమిషనర్ రమాదేవి,రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పిర్యాదుదారులకు బరోసా కల్పించాలి: జిల్లా ఎస్పీ నరసింహ



సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) ఏప్రిల్ 21:సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ కె నరసింహ పిర్యాదుదారులతో మాట్లాడి పిర్యాదులు పరిశీలించి శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కరిస్తూ బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదుల పై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో నిర్వహించిన ప్రజావాణి సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పిర్యాదు దారులతో మాట్లాడి వారి అర్జిలను పరిశీలించి పిర్యాదుదారులకు బరోసా కల్పించాలని, ప్రతి అంశాన్ని చట్ట పరిదిలో పరిష్కరించడంలో, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు.

# అర్జీల పట్ల అధికారులు సత్వరమే స్పందించాలి: జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



కడప, ఏప్రిల్ 21(భారత శక్తి) : ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన స్పందించి.. నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.సోమవారం సభాభవన్ లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) లో జేసీ అదితిసింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు లతో కలిసి.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను నాణ్యతతో పరిష్కార నివేదికలు పంపాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని..వీ.ఎన్. పల్లె మండలం ఊటుకురు గ్రామం నుండి ఎర్ర గోవిందుల లక్ష్మీ దేవి... జియన్ఎస్ఎస్ కుడి కాలువ నిర్మాణంలో భాగంగా భూమి కోల్పోయిన తమకు నష్టపరిహారం త్వరగా అందివ్వాలని కోరుతూ జిల్లా కలెక్టర్ వారిని అభ్యర్తించారు. బి. కోడూరు మండలం తిప్పారాజు పల్లె నుండి ఎస్. కేశవ.. తనకు డిఆర్డీఏ ద్వారా డ్రోన్ ఆపరేటింగ్ శిక్షణ ఇప్పించాలని కలెక్టర్ ను కోరారు.వల్లూరు మండల కొట్లురు గ్రామానికి చెందిన ఎస్. గంగమ్మ.. తనకు గతంలో కేటాయించిన పక్క గృహం శిథిలావస్థలో ఉందని, ప్రభుత్వం కొత్త బిల్డింగ్ ను మంజూరు చేయాలని.. కలెక్టర్ ను అభ్యర్తించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్లు శ్రీనివాసులు, వెంకటపతి, జెడ్పి సీఈవో ఓబులమ్మ, డిఆర్డీఏ పిడి ఆనంద్ నాయక్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భర్తను చంపి... పూడ్చిపెట్టి పారిపోయిన భార్య

హైదరాబాద్

కేపీ హెచ్ బి పోలీస్ స్టేషన్ పరిధి లో భర్తపై విరక్తి చెందిన భార్య అతడిని చంపి పూడ్చిపెట్టింది.బార్యాభర్తలు గత 15 ఏళ్లుగా భయంకరమైన రోగంతో బాధపడుతున్నట్లు సమాచారం. భార్య భర్త ఇద్దరి కూడా వేరువేరుగా వివాహేతర సంబంధాలున్నాయి. దాంతో ఇద్దరూ కొన్నాళ్ల నుంచి వేరువేరుగా ఉంటున్నారు. భర్త వేధింపులు భరించలేక భార్య చెల్లెలి భర్త సహాయంతో హత్యచేసింది. భర్త సాయిలుకు కరెంటు షాక్ పెట్టి చంపి పూడ్చిపెట్టింది భార్య కవిత. భర్త సాయిలుని చంపేసి పూడ్చిపెట్టి పారిపోయింది.మానికి వెళ్లి కొన్ని రోజుల నుంచి సాయిలు పనికి వెళ్లి తిరిగి రాలేదని చెప్పింది. కవితపై అనుమానం వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో హత్య ఉదాంతం బయటపడింది.

# అనంతపురం వన్ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్గా లక్ష్మీనారాయణ

భారత శక్తి ప్రతినిధి, అనంతపురం, ఏప్రిల్ 21: అనంతపురం వన్ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్గా దేవరకొండ లక్ష్మీనారాయణ బాధ్యతలు స్వీకరించారు.ఇతను ఆత్మకూరు నుండి బదిలీపై ఇక్కడికి వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పర్యావరణ సామాజిక కార్యకర్త బీవీ రెడ్డి మరియు ఇతర సభ్యులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.



# బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్‌లు..
## ఆ ఇద్దరికి మళ్లీ చోటు.. తెలుగు కుర్రాడికి ఛాన్స్

భారత క్రికెట్ బోర్డు 2024-25 ఏడాదికి సంబంధించి సెంట్రల్ కాంట్రాక్ట్‌లను ప్రకటించింది. గత సంవత్సరం బీసీసీఐ ఆగ్రహానికి గురై కాంట్రాక్ట్‌ను కోల్పోయిన శ్రేయస్ అయ్యర్, ఇషాన్ కిషన్‌కు మళ్లీ చోటు దక్కింది. ఇక తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డికి అవకాశం వచ్చింది. మొత్తం 34 మంది క్రికెటర్లను నాలుగు కేటగిరీల్లో ఎంపిక చేసింది.

గ్రేడ్ %ూా%ంలో ఎవరంటే?

కాంట్రాక్టుల్లో టాప్ కేటగిరీ అయిన గ్రేడ్ %ూా%ంలో నలుగురికి అవకాశం వచ్చింది. భారత కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, జస్‌ప్రీత్ బుమ్రా, రవీంద్ర జడేజా ఇందులో ఉన్నారు. వీరికి ఏడాదికి రూ.7 కోట్లను వేతనం ఇవ్వనుంది. బుమ్రా మినహా మిగతా ముగ్గురూ టీ20లకు వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే. అయినా, టాప్ గ్రేడ్‌లోనే కొనసాగడం విశేషం.

గ్రేడ్ %ూా%లో వీరే..

ఈ గ్రేడ్‌లో ఆరుగురు ప్లేయర్లకు చోటు దక్కింది. హైదరాబాదీ బౌలర్ మహ్మద్ సిరాజ్, కేఎల్ రాహుల్, శుభ్‌మన్ గిల్, హార్దిక్ పాండ్య, మహ్మద్ షమీ, రిషభ్ పంత్ ఉన్నారు. వీరికి ఏడాదికి రూ.5 కోట్ల చొప్పున భత్యాలు అందుతాయి.

గ్రేడ్ %దీ%లో ఎవరంటే?

భారత టీ20 జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ గ్రేడ్ %దీ% కాంట్రాక్ట్ వచ్చింది. అతడితోపాటు కుల్‌దీప్ యాదవ్, అక్షర్ పటేల్, యశస్వి జైస్వాల్, శ్రేయస్ అయ్యర్‌కు ఛాన్స్ వచ్చింది. అయ్యర్‌ను గతేడాది కాంట్రాక్ట్ నుంచి తీసేసిన సంగతి తెలిసిందే. ఈ జాబితాలోని వారికి సంవత్సరానికి రూ.3 కోట్ల వేతనం వస్తుంది.

యువ క్రికెటర్లకు ఎక్కువగా ఈ జాబితాలోనే చోటు దక్కింది. టీ20ల్లో కీలకంగా మారిన వారిని ఎక్కువగా ఎంపిక చేయడం గమనార్హం. రింకు సింగ్, తిలక్ వర్మ, రుతురాజ్ గైక్వాడ్, శివమ్ దూబె, రవి బిష్ణోయ్, వాషింగ్టన్ సుందర్, ముకేశ్ కుమార్, సంజుశాంసన్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ, రజత్ పటీదార్, ధ్రువ్ జురెల్, సర్ఫరాజ్ ఖాన్, నితీశ్ కుమార్ రెడ్డి, ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మ, ఆకాశ్ దీప్, వరుణ్ చక్రవర్తి, హర్షిత్ రాణాకు అవకాశం లభించింది. వీరికి ఏడాదికి రూ. కోటి చొప్పున చెల్లించనుంది.

# పంజాబ్ ఓటమి.. ట్రోల్స్‌పై శ్రేయస్ సోదరి స్ట్రాంగ్ కౌంటర్

శ్రేయస్ అయ్యర్ నాయకత్వంలోని పంజాబ్ కింగ్స్‌కు తన సొంతమైదానం ముల్లాన్‌పుర్‌లో ఓటమి ఎదురైంది. అన్ని విభాగాల్లో రాణించిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు రివేంజ్ తీర్చుకుంది. చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీపై పంజాబ్ గెలిచిన సంగతి తెలిసిందే. ఇప్పుడు శ్రేయస్ సేనపై విజయం సాధించడంతో ఆర్సీబీ అభిమానుల సంబరాలు ఆకాశాన్నంటాయి. ఈ క్రమంలో తనపై సోషల్ మీడియా వేదికగా తనపై ట్రోలింగ్ జరిగిందని శ్రేయస్ అయ్యర్ సోదరి శ్రేష్ట అయ్యర్ పేర్కొన్నారు. అయితే, ఆ ట్రోలర్లకు ఘాటుగానే తనదైన శైలిలో ఘాటు రిప్లయ్ ఇవ్వడం గమనార్హం.



"జట్టుకు మద్దతుగా నిలిచినందుకు కుటుంబాన్నే తప్పుబట్టే కొందరిని చూస్తుంటే చాలా బాధేస్తోంది. మరీ కిందిస్థాయికి దిగజారాల్సిన అవసరం ఏముంది? నా వైపు వేలెత్తి చూపే వారి మైండ్‌సెట్‌ను చూస్తుంటే నవ్వు తెప్పించడమే కాకుండా.. ఒక్కోసారి ఇబ్బందికరంగానూ ఉంది. నేను చాలా మ్యాచ్‌లను ప్రత్యక్షంగా చూశాను. అయితే, మీరు మాత్రం వెనకుండి ట్రోలింగ్ చేయడంలోనే బిజీగా ఉన్నట్లు ఉన్నారు. మీరు వాస్తవాలను పట్టించుకుంటారని అనుకోవడం లేదు" అని పోస్టు చేశారు.

ఈ మద్దతు ఎప్పటికీ ఆగదు..

"మీరు ఎంత విమర్శలు చేసినా నా సోదరుడికి, అతడు ఆడే జట్టుకు నా మద్దతు కొనసాగుతూనే ఉంటుంది. మీ అవాస్తవ విమర్శలు నన్నేమీ చేయవు. విజయం లేదా ఓటమి ఏదైనా సరే ఎల్లవేళలా నా మద్దతు వారికి ఉంటుంది. ఈసారి పంజాబ్‌కు కలిసిరాలేదు. క్రీడల్లో ఓటములు సర్వసాధారణం. ఆన్‌లైన్‌లో ద్వేషాన్ని టైప్ చేయడం కంటే ఇంకేదైనా చేసి ఉంటే బాగుండేది. మీరు చేయలేదని చేస్తోన్న వ్యక్తి కోసం వచ్చేటప్పుడు ఒకటికి రెండుసార్లు ఆలోచించండి" అని శ్రేష్ట పోస్టు పెట్టారు.

# ఇది ఛారిటీ కాదు.. ఆ రెండు గోల్స్ ముఖ్యం: ఆర్ఆర్‌పై రాయుడు వ్యాఖ్యలు

రాజస్థాన్ రాయల్స్ మేనేజ్‌మెంట్‌పై మాజీ క్రికెటర్ అంబటి రాయుడు కీలక వ్యాఖ్యలు చేశాడు. వరుసగా రెండు మ్యాచుల్లో గెలవాల్సిన పరిస్థితుల నుంచి ఓటమి బాట పట్టడంపై ఆశ్చర్యం వ్యక్తంచేశాడు. అసలు మేనేజ్‌మెంట్ ఆలోచనా విధానం ఏంటో అర్థం కావడం లేదని.. ఐపీఎల్ వంటి మెగా టోర్నీలోకి అడుగు పెట్టినప్పుడు రెండే గోల్స్‌పై దృష్టిపెట్టాలని వ్యాఖ్యానించాడు. ఎక్కువగా యువకులపై ఇన్వెస్ట్ చేయడం మంచిదే కానీ టోర్నీల్లో గెలవడం కూడా ముఖ్యమని పేర్కొన్నాడు.



"ఎప్పుడు రాజస్థాన్ రాయల్స్‌ను చూసినా నాకొక ప్రశ్న తలెత్తేది. ఎందుకు ఎక్కువగా యంగస్టర్స్ మీదనే సంవత్సరాలుగా ఇన్వెస్ట్ చేస్తున్నారని అనుమానం ఉండేది. దానివల్ల ఏం సాధించారు? తొలి సీజన్ మినహా.. 17 ఏళ్ల నుంచి విజేతగా నిలవలేదు. ఒకవేళ ఇదే వారి బలమని భావిస్తే అది ప్రదర్శన రూపంలో బయటకు రావాలి. అలా రాకపోతే పరిస్థితి ఇలానే ఉంటుంది. కానీ, ఇది ఛారిటీ కాదు. మనం ఇక్కడ పోటీ పడటానికి వచ్చాం. ఐపీఎల్ టైటిల్‌ను గెలవడానికి ప్రయత్నించాలి. ప్రతి జట్టూ ఇదే ఫార్ములాతో బరిలోకి దిగుతాయి. ఐపీఎల్ వంటి పెద్ద లీగుల్లో కుర్రాళ్లకు అవకాశం ఇవ్వడం మంచిదే. కానీ, విజయాలపైనా దృష్టిపెట్టాల్సిన అవసరం ఉంది" అని రాయుడు వెల్లడించాడు. దీనికి మాజీ క్రికెటర్ మార్క్ బౌచర్ కూడా రాయుడు వ్యాఖ్యలను సమర్థించాడు. జట్టు కోసం ఏ స్థానంలోనైనా ప్లేయర్లు ఆడేందుకు సిద్ధంగా ఉండాలని వ్యాఖ్యానించాడు.

రాయుడుపై బ్యాన్.. మేం సెమీస్‌లో ఓడాం: ధావన్

అంబటి రాయుడు, శిఖర్ ధావన్ కలిసి దేశవాళీలో ఆడారు. ఈసందర్భంగా గత జ్ఞాపకాలను ధావన్ గుర్తు చేసుకున్నాడు. "అండర్ -19 క్రికెట్‌లో అంబటి రాయుడు గొప్ప ప్లేయర్. అండర్ -19 వరల్డ్ కప్‌లో అతడు మా కెప్టెన్. కానీ, సెమీస్‌కు ముందు రాయుడుపై నిషేధం పడింది. ఆ మ్యాచ్‌లో వేం ఓడిపోయాం'' అని ధావన్ వెల్లడించాడు. దీనికి రాయుడు, ఆకాశ్ చోప్రా నవ్వేశారు. 2019 సీనియర్ల వన్డే వరల్డ్ కప్ జట్టులోకి రాయుడుకు అవకాశం దక్కలేదు. టీమ్ఇండియా సెమీస్‌లోనే ఓటమిపాలైన సంగతి తెలిసిందే. అప్పుడే విజయ్ శంకర్‌ను రాయుడు 'త్రీడీ' ప్లేయర్ అంటూ కామెంట్లూ చేశాడు.

# కోహ్లి కొట్టాడు

ఈ సీజన్‌లో సొంతగడ్డ ఆవల రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు అద్భుత ప్రదర్శన కొనసాగుతోంది. చిన్నస్వామిలో ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ ఓడిన ఆ జట్టు... బయట మాత్రం వరుసగా అయిదో విజయాన్ని ఖాతాలో వేసుకుంది. ఆల్‌రౌండ్ ఆధిపత్యంతో పంజాబ్ కింగ్స్‌ను మట్టికరిపిస్తూ పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి ఎగబాకింది ఆర్సీబీ. స్పిన్నర్లు కృనాల్, సుయశ్ సూపర్ బౌలింగ్‌తో పంజాబ్‌ను కట్టడి చేసిన బెంగళూరు.. కోహ్లి, పడిక్కల్ అదిరే బ్యాటింగ్‌తో సాఫీగా లక్ష్యాన్ని ఛేదించింది.

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు అదరగొట్టింది. గత మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ చేతిలో ఎదురైన పరాజయానికి ప్రతీకారం తీర్చుకుంది. ఆదివారం బెంగళూరు 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. మొదట పంజాబ్ 6 వికెట్ల నష్టానికి 157 పరుగులే చేయగలిగింది. కృనాల్ (2/25), సుయశ్ శర్మ (2/26), భువనేశ్వర్ (0/26) ఆ జట్టుకు కళ్లెం వేశారు. ప్రభ్‌సిమ్రన్ (33బీ 17 బంతుల్లో 5ఐ4, 1ఐ6), శశాంక్ సింగ్ (31 నాటౌట్‌బీ 33 బంతుల్లో 1ఐ4) మాత్రమే చెప్పుకోదగ్గ స్కోర్లు చేశారు. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' విరాట్ కోహ్లి (73 నాటౌట్‌బీ 54 బంతుల్లో 7ఐ4, 1ఐ6), పడిక్కల్ (61బీ 35 బంతుల్లో 5ఐ4, 4ఐ6) మెరవడంతో లక్ష్యాన్ని ఆర్సీబీ 18.5 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి అలవోకగా ఛేదించింది.కోహ్లి కడవరకూ..: బెంగళూరు ఛేదనలో ఇన్నింగ్స్‌కు కోహ్లి వెన్నెముకగా నిలవగా.. ధనాధన్ ఇన్నింగ్స్‌తో పడిక్కల్ ఆ జట్టు పనిని తేలిక చేశాడు. స్వల్ప స్కోరును కాపాడుకోవడానికి పంజాబ్ అద్భుతమేమీ చేయలేదు. తొలి ఓవర్లోనే సాల్ట్‌ను ఔట్ చేసినా ఆ జట్టుకు సంతోషించడానికేమీ లేకపోయింది. కోహ్లి, పడిక్కల్ సాధికారిక బ్యాటింగ్‌తో ఇన్నింగ్స్‌ను నడిపించారు.

# ఆ ఇద్దరినీ కామెంట్రీ బాక్స్‌లోకి అనుమతించొద్దు: బీసీసీఐకి క్యాబ్ విజ్ఞప్తి

ఈడెన్ గార్డెన్స్ వేదికగా ఇటీవల జరిగిన కోల్‌కతా నైట్ రైడర్స్ ), పంజాబ్ కింగ్ మ్యాచ్ అనంతరం అజింక్య రహానే ( మాట్లాడుతూ.. పిచ్ మీద ఆడటానికి ఇరు జట్లలోని ఆటగాళ్లు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపాడు. ఇదే విషయంపై మ్యాచ్ వ్యాఖ్యాతలు హర్షా భోగ్లే, సైమన్ డౌల్ సైతం అసహనం వ్యక్తంచేశారు. వారి వ్యాఖ్యలపై బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ స్పందిస్తూ.. తమ మైదానం క్యూరేటర్‌పై వ్యాఖ్యలు చేసిన కామెంటేటర్లపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగే మ్యాచులకు హర్షా భోగ్లే, సైమన్ డౌల్‌ను అనుమతించొద్దని.. మ్యాచ్‌లపై వారు కామెంటరీ చేయకుండా నిషేధించాలని బీసీసీఐని కోరింది. ఈమేరకు లేఖను అందజేసినట్లు క్యాబ్ పేర్కొంది.





ఫ్రాంచైజీ డిమాండ్ల ప్రకారం పిచ్‌లు సిద్ధం చేయడంలో హోం క్యూరేటర్ సహకారం లేకపోతే అజింక్య రహానే నేతృత్వంలోని ఫ్రాంచైజీ కొత్త హోమ్ గ్రౌండ్‌ను చూసుకోవాలని డౌల్ (%ాఅఎశీఅ ఐశీబత్రీ%) సూచించారు. స్వరాష్ట్రం కోసం ఆడుతున్న జట్టు ఏం కోరుకుంటుందో కూడా క్యూరేటర్ పట్టించుకోకపోతే... ఫ్రాంచైజీని వేరే చోటికి తరలించాలని ఆగ్రహం వ్యక్తంచేశాడు. క్యూరేటర్ పని కేవలం ఆటపై అభిప్రాయాన్ని తెలియజేయడం మాత్రమే కాదని.. అందుకోసం ఆయనకు డబ్బులు చెల్లించట్లేదని డౌల్ అన్నాడు. హర్షా భోగ్లే (%ఝతీంష్ఖ్గు దీష్ణశీస్త్రీవ%) సైతం పిచ్ విషయంలో అసహనం వ్యక్తంచేశాడు. వారు తమ సొంత మైదానాల్లో ఆడుతుంటే.. వారికి ఉపయోగపడేలా ట్రాక్‌లను సిద్ధం చేయాలన్నాడు.

అయితే ఈ విషయంలో క్యాబ్ క్యూరేటర్ ముఖర్జీకి మద్దతుగా నిలిచింది. అతను ఏ తప్పు చేయలేదని.. వేదిక వద్ద సిద్ధం చేయాల్సిన పిచ్ స్వభావాన్ని ఏ ఫ్రాంచైజీ నిర్దేశించలేదనే బీసీసీఐ రూల్ బుక్‌ను మాత్రమే అనుసరిస్తున్నాడని పేర్కొంది. క్యాబ్ విజ్ఞప్తిపై బీసీసీఐ నుంచి ఇంకా అధికారిక స్పందన రానప్పటికీ.. సోమవారం ఈడెన్ గార్డెన్స్‌లో ఆతిథ్య కేకేఆర్.. గుజరాత్ టైటాన్స్‌తో తలపడనున్న ఐపీఎల్ మ్యాచ్‌పై హర్షా భోగ్లే, సైమన్ డౌల్ వ్యాఖ్యానించే అవకాశం లేదని పలు నివేదికలు పేర్కొంటున్నాయి. %ఖూా% 2025 ఫైనల్ మ్యాచ్ కూడా మే 25న ఈడెన్ గార్డెన్స్‌లో జరగనుంది.

# కోహ్లీ - ధావన్‌ను అధిగమించిన రోహిత్ శర్మ

ఎట్టకేలకు రోహిత్ శర్మ (ఫామ్‌లోకి వచ్చాడు. చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 45 బంతుల్లోనే 76 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. దీంతో 177 పరుగుల టార్గెట్‌ను కేవలం ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి 15.4 ఓవర్లలోనే ఛేదించింది. ఈ సందర్భంగా రెండు ఘనతలను రోహిత్ తన ఖాతాలో వేసుకున్నాడు. అందులో ఒకటి విరాట్ కోహ్లీని అధిగమించగా.. రెండోది శిఖర్ ధావన్‌ను దాటేశాడు. మ్యాచ్ అనంతరం తన ఇన్నింగ్స్‌పై రోహిత్ ఆసక్తికర వ్యాఖ్యలూ చేశాడు.

ఐపీఎల్‌లో అత్యధిక ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులను సొంతం చేసుకున్న భారత క్రికెటర్‌గా రోహిత్ అవతరించాడు. సీఎస్కే తో మ్యాచ్‌లో రోహిత్ హాఫ్ సెంచరీ చేసి %ూాంవీ% అవార్డును దక్కించుకున్నాడు. ఇప్పటివరకు 20 ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులను సొంతం చేసుకున్నాడు. విరాట్ కోహ్లీ (19) తర్వాత స్థానంలో నిలిచాడు. ఈ జాబితాలో ఏబీ డివిలియర్స్ (25) అగ్రస్థానంలో ఉన్నాడు. ఇక అత్యధిక పరుగులు చేసిన రెండో బ్యాటర్‌గా రోహిత్ నిలిచాడు. రోహిత్ 264 మ్యాచుల్లో 6,786 పరుగులు సాధించాడు. ఇందులో 2 సెంచరీలు 44 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఈ లిస్ట్‌లో విరాట్ కోహ్లీ (8,326) టాపర్. అతడు కేవలం 260 మ్యాచుల్లోనే ఈ ఘనత సాధించాడు. మొత్తం 8 సెంచరీలు, 59 అర్ధశతకాలు నమోదు చేశాడు. ఇప్పటివరకు రెండో స్థానంలో ఉన్న శిఖర్ ధావన్ (6,769) మూడో స్థానానికి పడిపోయాడు.




యెల్లో జెర్సీ ఫ్యాన్స్ కూడా మద్దతే: రోహిత్

"నా కోసం యెల్లో జెర్సీ వేసుకొని వచ్చిన ఫ్యాన్స్ కూడా నాకు మద్దతుగా నిలిచారు. నిజంగా క్రికెట్‌ను అభిమానించేవారు ఇలానే ఉంటారు. వాంఖడే మైదానం ప్రత్యేకత అదే. మరో రెండు ఓవర్లు ఉండగా 'ఇంపాక్ట్' ప్లేయర్‌గా మైదానంలోకి రావడం వల్ల పెద్దగా డిఫరెన్స్ ఏమీ ఉండదు. అయితే, దాదాపు 18 ఓవర్ల పాటు ఫీల్డింగ్ చేయకుండా ఉండి బ్యాటింగ్‌కు రావడం కూడా తేలికేం కాదు. నా జట్టు నా నుంచి ఏం కోరుకుంటుందో దానిని నెరవేర్చేందుకు ప్రయత్నిస్తా. ఒకవేళ నన్ను నేరుగా బ్యాటింగ్‌కే రమ్మన్నా ఇబ్బందిపడను. ఇక నా పేరిట ఉన్న స్టాండ్ వైపు సిక్స్ కొట్టడం సరదాగా అనిపించింది. నా వరకైతే చివరివరకూ ఉండి మ్యాచ్‌ను ముగించడం బాగుంది. వరుసగా మూడు మ్యాచులు గెలిచి మళ్లీ ప్లేఆఫ్స్ రేసులో నిలిచాం. గతంలో చెప్పా.. చిన్నారిగా ఉన్నప్పుడు మైదానం లోపలికి అనుమతించలేదు. ఇప్పుడు నాకంటూ ఓ స్టాండ్ ఉంది. ఇదే అతిపెద్ద గౌరవం" అని రోహిత్ వెల్లడించాడు.



# ఏఐతో నిరుద్యోగ తుపాను..
# బిల్‌గేట్స్, ఒబామా ఏమన్నారంటే..

ఈ సాంకేతిక యుగంలో కృత్రిమ మేధ ( విప్లవాత్మక మార్పులు తీసుకొస్తోంది. వ్యాపార నిర్వహణ, ఆరోగ్యం, విద్య, కస్టమర్ సర్వీసెస్ వంటి విభాగాల్లో ఇప్పటికే ఏఐ ఆధారిత ఆటోమేషన్ అందుబాటులోకి వచ్చింది. దీంతో వేగంగా పనులు పూర్తవుతున్నా.. కొన్ని సమస్యలూ లేకపోలేదు. ముఖ్యంగా ఏఐ రాకతో ఉద్యోగ భద్రతపై ఆందోళన నెలకొంది. తాజాగా అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా (మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ (కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తపర్చారు. కృత్రిమ మేధతో రాబోయే రోజుల్లో కోట్లాది మంది ఉద్యోగాలు ప్రమాదంలో పడనున్నాయని అన్నారు. ఫలితంగా నిరుద్యోగం భారీగా పెరిగే అవకాశం ఉందన్నారు.

రెండు, మూడు రోజులైనా పనిచేయగలమా? బిల్‌గేట్స్


''ఇది ఏఐ యుగం.. జ్ఞానంపై సమాజం దృక్కోణాన్ని సమూలంగా మార్చే శకం. ఇప్పటివరకు గొప్ప గొప్ప డాక్టర్లు, టీచర్ల మేధ అద్భుతం అని కొనియాడాం. కానీ, ఏఐ రాకతో రాబోయే దశాబ్ద కాలంలో వీరికి ఉండే జ్ఞానం ఉచితంగా, అందరికీ అందుబాటులో ఉంటుంది. ప్రస్తుతం మన జనాభాకు సరిపడా వైద్యులు, మానసిక ఆరోగ్య నిపుణుల కొరత ఉంది. దీంతో ఏఐతో లభించే మెడికల్ సలహాలు, టీచింగ్ క్లాస్‌లు అందరికీ నచ్చుతాయి. కానీ, ఇది కాస్త భయానకమైన విషయం. ఇదంతా పక్కనబెడితే.. మరి ఉద్యోగాల సంగతేంటీ? కనీసం వారానికి రెండు, మూడు రోజులైనా పని చేయగలమా?'' అని బిల్‌గేట్స్ అన్నారు. అయితే, కొన్ని విషయాల్లో ఏఐ సమస్యలను పరిష్కరిస్తోందని టెక్ దిగ్గజం తెలిపారు. కృత్రిమ మేధతో కొత్త ఆవిష్కరణలు వస్తున్నాయని, పనులు వేగవంతమవుతున్నాయని పేర్కొన్నారు.

వందేళ్లలో ఎన్నడూ చూడని పరిస్థితి: ఒబామా

''సాంకేతికత పెరిగే కొద్దీ.. ఏఐ మరింత ప్రభావవంతంగా, వేగంగా అందుబాటులోకి వస్తోంది. ఒక రకంగా చెప్పాలంటే ఇది ఆటోమేషన్‌కు అడ్వాన్స్‌డ్ వెర్షన్. అయితే, కేవలం తయారీ రంగాన్ని మాత్రమే ఆటోమేటిక్ చేయట్లేదు. రోబో చేతులను ఉపయోగించినట్లు కాదు. ఉన్నత స్థాయి మేధోపరంగానూ అనేక పనులు చేస్తోంది. ప్రస్తుతం సాఫ్ట్‌వేర్ డెవలపర్లు చేసే 70శాతం పనులను ఏఐ చేయగలదు. నిపుణులైన ఉద్యోగులు, మంచి జీతభత్యాల గురించి మాట్లాడుకునేటప్పుడు ఏఐ రాక కాస్త గందరగోళానికి గురిచేస్తుంది. కృత్రిమ మేధ వినియోగం పెరిగితే చాలా ఉద్యోగాలు గల్లంతే. వందేళ్లలో ఎన్నడూ చూడని పరిస్థితి రావొచ్చు. బ్లూ కాలర్ ఉద్యోగులే కాదు, చాలా మంది ఆందోళనకు గురవుతారు. ఉద్యోగం ఎలా? కుటుంబాన్ని పోషించేందుకు ఆదాయం ఎలా? ఇలాంటి ప్రశ్నలు తలెత్తుతాయి'' అని ఒబామా వివరించారు.

వీరి అభిప్రాయాలపై సోషల్ మీడియాలోనూ చర్చ మొదలైంది. ''ఇలాంటి భవిష్యత్తునేనా మనం కోరుకునేది? విద్య, ఆరోగ్య రంగాల్లో మనిషి ప్రతిభను మెషిన్లు భర్తీ చేయగలవా?'' అని యూజర్లు ప్రశ్నిస్తున్నారు. ఇది చాలా తీవ్రమైన అంశమని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ఇక నెల నెలా నిరుద్యోగ డేటా..
# మే 15 నుంచి వెల్లడి




ఎ ముంబయి: దేశంలో నిరుద్యోగ సమస్యను అద్దం పట్టే కీలక గణాంకాలు ఇకపై నెల నెలా విడుదల కానున్నాయి. ప్రస్తుతం ప్రతి త్రైమాసికానికోసారి ఈ గణాంకాలను కేంద్రం విడుదల చేస్తుండగా.. వచ్చే నెల నుంచి నెలవారీ గణాంకాలను విడుదల చేయనున్నట్లు కేంద్రం వెల్లడించింది. మే 15 నుంచి దీనికి శ్రీకారం చుట్టనున్నారు. ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరి, మార్చి నెల గణాంకాలను ఆ రోజు విడుదల చేయనున్నట్లు కేంద్ర గణాంక, కార్యక్రమాల అమలు మంత్రిత్వశాఖకు చెందిన అధికారి మీడియాకు వెల్లడించారు. ఆపై ప్రతి నెలా గణాంకాలను విడుదల చేయనున్నట్లు చెప్పారు.

అభివృద్ధి చెందిన దేశాల్లో నెల నెలా నిరుద్యోగానికి సంబంధించిన గణాంకాలను అక్కడి ప్రభుత్వం అధికారికంగా వెలువరిస్తుంటుంది. భారత్‌లో మాత్రం మూడు నెలలకోసారి మాత్రమే ఈ గణాంకాలను ప్రభుత్వం విడుదల చేస్తుంటుంది. అది కూడా అర్బన్ ప్రాంతాల్లోని నిరుద్యోగ గణాంకాలు మాత్రమే విడుదలవుతుంటాయి. ఏడాదికోసారి మాత్రమే అర్బన్, రూరల్ నిరుద్యోగిత లెక్కలు వెలువడుతుంటాయి. ఇకపై మాత్రం ప్రతి నెలా ఈ గణాంకాలను కేంద్రం అధికారికంగా విడుదల చేయనుంది. గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ లెక్కలను సైతం ఇకపై త్రైమాసికోసారి వెలువరించనున్నారు.

## ప్రభుత్వ బ్యాంకుల షేర్లకు గిరాకీ

దిల్లీ: ప్రభుత్వ రంగ బ్యాంకుల (పీఎస్‌బీ) షేర్ల వైపు మదుపర్లు ఆసక్తి కనబరుస్తున్నారు. నెల రోజుల కాలంలో ఇవి 14 శాతం వరకు రాణించడం ఇందుకు నిదర్శనం. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) వరసగా కీలక రేట్లను తగ్గించడం, సర్దుబాటు విధాన వైఖరికి మారడంతో ఈ షేర్లకు గిరాకీ పెరిగినట్లు విశ్లేషకులు చెబుతున్నారు. నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్ సూచీలోని 12 సంస్థల్లో 3 సంస్థలు- బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ బరోడా (బీఓబీ), కెనరా బ్యాంక్‌లు రెండంకెల ప్రతిఫలాన్ని పంచాయి. ఈ మూడు బ్యాంకుల షేర్లు దాదాపు నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్ సూచీకి తగ్గట్లుగా పనితీరును కనబర్చాయి.. ఈ సూచీ నెల రోజుల కాలంలో 13 శాతం పెరిగింది.




# ఆ రూ.500 నోట్లతో జాగ్రత్త..:
# హోంశాఖ హెచ్చరికలు

అత్యాధునిక టెక్నాలజీ వాడి తయారుచేసిన రూ.500 దొంగనోట్లు చెలామణిలోకి వచ్చినట్లు కేంద్ర హోంశాఖ హెచ్చరికలు జారీ చేసింది. ప్రజలు వీటి విషయంలో అప్రమత్తంగా ఉండాలని పేర్కొంది. ఈ సమాచారాన్ని డీఆర్ఐ, ఎఫ్ఐయూ, సీబీఐ, ఎన్ఐఏ, సెబీతో కూడా పంచుకొంది. ఆ దొంగనోట్ల ప్రింటింగ్, నాణ్యత చాలావరకు అసలు నోట్లులాగే ఉన్నట్లు వెల్లడించింది. వాటిని గుర్తించడం కూడా చాలా క్లిష్టంగా మారిందని వెల్లడించింది.

కాకపోతే ఈ నోట్లలో ఒక చిన్న స్పెల్లింగ్ తప్పు ఉందని.. దీనిని గుర్తించడంలో అదే కీలకమని పేర్కొంది. ''%=జూజు=ఎజు దీూచీఖ ాఖీ ×చీ-ణ×ూ%'' అనే దానిలో పదంలో '%జు%' బదులు '%ూ%' పడినట్లు వెల్లడించింది. ఈ చిన్న తప్పును గుర్తించాలంటే ఆ నోటును క్షుణ్ణంగా పరీక్షించాల్సి ఉంటుంది. ఇలాంటి నకిలీ నోట్లు అత్యంత ప్రమాదకరమని వెల్లడించింది. వీటి విషయంలో ఆర్థిక సంస్థలు, బ్యాంకులు, ఏజెన్సీలను అప్రమత్తంగా ఉంచినట్లు అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే పెద్ద సంఖ్యలో ఇవి మార్కెట్లో ఉన్నాయని హెచ్చరించారు. మార్కెట్లో మొత్తం ఎన్ని ఉన్నాయో గుర్తించడం కష్టమని ఉగ్ర ఫైనాన్స్‌పై దర్యాప్తు చేస్తున్న ఓ అధికారి చెప్పారు. ప్రజలు, వ్యాపార సంస్థలు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు.

# 'థాంక్యూ', 'ప్లీజ్'.. చాట్‌జీపీటీలో చాలా
# కాస్ట్‌లీ గురూ.. ఆల్ట్‌మన్ ఆసక్తికర వ్యాఖ్యలు

: ఓపెన్‌ఏఐ కి చెందిన ఏఐ చాట్‌బాట్ చాట్‌జీపీటీ క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. రోజూ పెద్ద సంఖ్యలో ప్రజలు ఈ సేవల్ని వినియోగిస్తున్నారు. దీంతో కొత్త మోడళ్లు, అద్భుతమైన ఫీచర్లతో ఓపెన్‌ఏఐ ముందుకొస్తోంది. అయితే ఈ చాట్‌బాట్ గురించి కంపెనీ సీఈఓ శామ్ ఆల్ట్‌మన్ తాజాగా ఓ ఆసక్తికరమైన విషయం పంచుకున్నారు. ఒక్కో ఏఐ సర్వీసును రోజంతా అందించేందుకు రూ.కోట్లలో ఖర్చు చేస్తున్నట్లు ఇప్పటికే తెలిపిన ఆయన.. యూజర్లకు ఇచ్చే మర్యాదకు కూడా పెద్ద మొత్తంలో ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు.




చాట్‌జీపీటీతో సంభాషించే సమయంలో 'థాంక్యూ', 'ప్లీజ్' వంటి పదాలు వినియోగిస్తుంటాం. ఇలాంటి పద బంధాలను చెప్పడం వల్ల సిస్టమ్‌లపై అదనపు ఒత్తిడి పెరుగుతోందట. ఈ పదాలకు మళ్లీ బదులు చెప్పడానికి కంపెనీకి మిలియన్ డాలర్ల ఖర్చవుతోందని ఓపెన్‌ఏఐ సీఈఓ శామ్ ఆల్ట్‌మన్ స్వయంగా వెల్లడించారు. ''థాంక్యూ, ప్లీజ్ వంటి పదాలు చెప్పేందుకు ఓపెన్‌ఏఐ పెద్ద మొత్తంలో ఖర్చు చేయడం నాకు ఆశ్చర్యం కలిగిస్తోంది'' అని ఓ యూజర్ 'ఎక్స్' వేదికగా చేసిన పోస్ట్‌కు ఆల్ట్‌మన్ సమాధానం ఇచ్చారు. చాట్‌బాట్‌తో సంభాషించే యూజర్లలో మర్యాదను ప్రోత్సహించడానికి పది మిలియన్ డాలర్లు ఖర్చు చేశామని తెలిపారు. ఆల్ట్‌మన్ సమాధానంతో నెటిజన్లు ఆశ్చర్యపోతున్నారు. ఈ సమాధానం నెట్టింట వైరల్‌గా మారుతోంది.

# అమెరికాపై మాకు 'నమ్మకం' లేదు

అమెరికా ఆర్థిక వ్యవస్థకు, ఆ దేశాధ్యక్షుడు ట్రంప్ అనుసరిస్తున్న టారిఫ్ విధానంతో పాటు, డాలర్‌కు వస్తున్న అధిక విక్రయాలూ ఆందోళన కలిగిస్తున్నాయి. ఇతర దేశాల కరెన్సీలతో పోలిస్తే, డాలర్ విలువ జనవరి నుంచి 9% తగ్గింది. మూడేళ్లలోనే తక్కువ స్థాయికి డాలర్ చేరింది. ప్రపంచ వాణిజ్య రూపురేఖల్ని మార్చాలని ట్రంప్ ప్రయత్నిస్తుండడంతో, అమెరికాపై విశ్వాసాన్ని ప్రపంచ దేశాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఆర్థిక వేత్తలు అంటున్నారు.

డాలరుపై నమ్మకం పోతే ఏం జరుగుతుంది?

అంతర్జాతీయ వాణిజ్యంలో ఇప్పటిదాకా డాలరుదే ఆధిపత్యం. 5 దశాబ్దాలుగా అది భద్రమైన కరెన్సీగా నిలిచింది. అమెరికాలో రుణాలు తక్కువకే లభించడంతో ఆ దేశాన్ని ఒక శక్తిగా మార్చాయి. ప్రభుత్వానికి, వినియోగదార్లకు, వ్యాపారులకు తక్కువ రేట్లకే రుణాలు లభించడంతో ఆర్థిక వృద్ధి వేగంగా పరుగులు తీసింది. అక్కడి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగయ్యాయి. అమెరికాపై మదుపర్లు విశ్వాసాన్ని కోల్పోతే ఆ దేశం భారీ స్థాయిలో ఆయా ప్రయోజనాలను కోల్పోతుంది. డాలరుకు ఉన్న ఆధిపత్యం తొలగిపోతుందని యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా ఆర్థికవేత్త బారీ ఐషన్‌గ్రీన్ అంటున్నారు. డాలర్ విలువ మరింత బలహీనపడొచ్చన్న అంచనాలూ ఉన్నాయి.

'విశ్వాస' సంక్షోభమే!

డాలరు తనకున్న బలమైన, భద్రమైన లక్షణాలను కోల్పోతూ ఉండడంతో 'విశ్వాస సంక్షోభం' ఏర్పడొచ్చని డాయిష్ బ్యాంక్ అంటోంది. డాలరు హోదా/ ఆధిపత్యంకొంత మేర ప్రశ్నార్థకంలో ఇప్పటికే పడిందని అంటోంది. సాధారణంగా టారిఫ్‌ల వల్ల విదేశీ ఉ



త్పత్తులకు గిరాకీ తగ్గుతుంది కాబట్టి డాలరు బలోపేతం కావాలి. కానీ ప్రస్తుత పరిణామాల్లో బలోపేతం కావడం అటుంచి, విలువ క్షీణిస్తుండటం ఆర్థికవేత్తలను ఆశ్చర్యపరుస్తోంది. వినియోగదార్లను ఇబ్బంది పెడుతోంది. ఏప్రిల్‌లో యూరో, పౌండ్‌తో పోలిస్తే 5% మేర, జపాన్ యెన్‌తో పోలిస్తే 6% మేర డాలర్ విలువ తగ్గింది. 'ఫ్రెంచి వైన్, దక్షిణ కొరియా ఎలక్ట్రానిక్స్.. కేవలం టారిఫ్‌ల వల్ల అమెరికాలో ప్రియం కాలేదు. డాలర్ బలహీనతా కారణమైంద'ని చెబుతున్నారు.ఏం జరుగుతుంది?

డాలరు తన భద్రమైన హోదా కోల్పోతే, అమెరికా వినియోగదార్లకూ నష్టమే. రుణ రేట్లు పెరుగుతాయి. ఇప్పటికే వార్షిక ఆర్థిక ఉత్పత్తిలో 120% మేర ఉన్న అమెరికా ప్రభుత్వ రుణాలు, అధిక రుణ రేట్ల వల్ల మరింత పెరుగుతాయి. ఇది జరిగితే ప్రజలు డాలరుకు ప్రత్యామ్నాయాన్ని వెతుక్కునే ప్రమాదం ఏర్పడుతుంది. ఇప్పటికే ఆ దిశగా ప్రయత్నాలూ జరుగుతున్నాయి.

బిట్‌కాయిన్‌కు ప్రాధాన్యమా!

బిట్‌కాయిన్ వంటి డిజిటల్ ఆస్తులకు తన స్థానాన్ని డాలరు కోల్పోయే ప్రమాదమూ ఉందని బ్లాక్‌రాక్ ఛైర్మన్ లారీ ఫింక్ అంచనా వేస్తున్నారు.

వివిధ దేశాలపై టారిఫ్‌ను తీసుకొచ్చిన విధానం వల్ల.. తమ పెట్టుబడులకు తక్కువ స్థిరమైన, తక్కువ విశ్వాసం గల, తక్కువ భద్రమైన దేశంగా అమెరికాను పెట్టుబడిదార్లు భావించే ప్రమాదం లేకపోలేదు.సూయిజ్ సంక్షోభాన్ని గుర్తుకు తెస్తూ

ప్రపంచ దేశాల ఉత్పత్తులపై సుంకాలు విధిస్తూ ఏప్రిల్ 2న ట్రంప్ చేసిన ప్రకటన, 1956లో సూయిజ్ సంక్షోభ సమయాన్ని గుర్తు చేస్తోందని ఆర్థికవేత్తలు పేర్కొంటున్నారు. అప్పట్లో ఈజిప్టుపై మిలటరీ దాడుల ప్రణాళిక సరిగ్గా లేకపోవడం, దాడులు సరిగ్గా జరపకపోవడం, రాజకీయ అసమర్థత.. ఇవన్నీ కలిసి బ్రిటన్‌ను ముంచాయి.

# నేరుగా ఓటీటీలోకి సుమంత్ 'అనగనగా': స్ట్రీమింగ్ ఎప్పుడంటే?



సుమంత్ హీరోగా రూపొందిన ప్రముఖ ఓటీటీ 'ఈటీవీ విన్' ఒరిజినల్ మూవీ 'అనగనగా' . కాజల్ చౌదరి హీరోయిన్. సన్నీ కుమార్ దర్శకత్వం వహించారు. ఈ సినిమా స్ట్రీమింగ్ డేట్‌ను సదరు సంస్థ సోషల్ మీడియా వేదికగా సోమవారం ప్రకటించింది. ఈ చిత్రం మే 8 నుంచి స్ట్రీమింగ్ కానుంది.

ఈ సినిమాలో సుమంత్ ఉపాధ్యాయుడిగా నటించారు. నేటి విద్యా వ్యవస్థలోని లోపాలను ఎత్తి చూపడంతోపాటు చిన్నారులకు ఏ విధంగా పాఠాలు బోధిస్తే త్వరగా అర్థమవుతుందో చెప్పే ప్రయత్నం చేసినట్టు కొన్ని రోజుల క్రితం విడుదలైన టీజర్ చూస్తే అర్థమవుతోంది. మార్కుల కోసం పిల్లలపై ఒత్తిడి పెంచకూడదని.. కాన్సెప్ట్ నేర్చుకుంటే చాలు మార్కులు వాటంతట అవే వస్తాయనేది ఆ ఉపాధ్యాయుడి నమ్మకం. మరి, ఆయన ప్రయత్నం ఫలించిందా? భార్య ప్రోత్సాహం ఉందా? వీరి కుమారుడు ఎన్ని మార్కులు సంపాదించాడు? తదితర అంశాలతో ఈ సినిమా రూపొందింది.

# అందుకే సినిమాలకు దూరమయ్యాను: రంభ



1990ల్లో స్టార్ హీరోల సరసన నటించి మెప్పించారు నటి రంభ . ఈ హీరోయిన్ సినిమాలకు దూరమై 15 ఏళు గడిచాయి. ప్రస్తుతం ఓ టీవీ రియాలిటీ షోకు న్యాయ నిర్ణేతగా వ్యవహరిస్తున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆమె పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. వివాహం అనంతరం కెనడాలో స్థిరపడినట్లు వెల్లడించారు. ఇప్పుడు మళ్లీ తెరపై కనిపించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు.

నా కుటుంబం వల్లే రీఎంట్రీ..

నా పిల్లలకు ఒక వయసు వచ్చేవరకూ తల్లిగా పూర్తి బాధ్యత తీసుకున్నాను. వారిని దగ్గరుండి చూసుకున్నాను. ఇప్పుడు మా బాబుకు 6 ఏళ్లు. కుమార్తెలకు 14, 10 ఏళ్లు. వాళ్లు ఇప్పుడు ఎవరిపైనా ఆధారపడకుండా పనులు చేసుకుంటున్నారు. వాళ్లను చూసుకోవడం కోసమే నేను ఇన్నేళు సినిమాలకు దూరమయ్యాను. కానీ, నాకు సినిమాలపై ఉన్న ఆసక్తి నా భర్తకు తెలుసు. ఆయన ప్రోత్సాహంతోనే ఈ షోకు న్యాయనిర్ణేతగా వ్యవహరించేందుకు అంగీకరించాను. ఈ షో కోసం నన్ను సంప్రదించినప్పుడు ఇందులో భాగం కావాలా, వద్దా అని ఆలోచించాను. నా కుటుంబం నన్ను పోత్సహించింది.

ఎంతో భయపడ్డాను..

మొదటిసారి ఇండస్ట్రీకి వచ్చినప్పుడు ఎలా భయపడ్డానో ఇటీవల ఈ కార్యక్రమం కోసం డ్యాన్స్ వేసినప్పుడు అంతే భయపడ్డాను. వ్యాన్‌లో నుంచి కిందకు రావడానికి కూడా సంకోచించాను. కానీ, ఒక్కసారి స్టేజ్ మీద డ్యాన్స్ వేశాక అందరి చప్పట్లు నాలో భయాన్ని పోగొట్టాయి. 30 ఏళ్ల క్రితం మేజిక్ మరోసారి రిపీట్ అయిందన్నారు.

నటన నా రక్తంలోనే ఉంది..

ఇటీవల ఒక ప్రారంభోత్సవానికి వచ్చాను. అక్కడి జనాలు నాపై ఎంతో ఆదరణ చూపారు. వారు నన్ను ఆదరించిన తీరు చూసిన తర్వాత నాకు సినిమాలపై మరోసారి ఆసక్తి కలిగింది. 15 ఏళ్లు దూరమైనప్పటికీ నటన నా రక్తంలోనే ఉంది. నాతో పాటు ఇండస్ట్రీకి వచ్చిన ఎంతోమంది నేటికీ నటిస్తూనే ఉన్నారు. అందుకే నేను కూడా మరోసారి వెండితెరపై కనిపించాలని నిర్ణయించుకున్నాను.

# భార్యలకి రోగాలు వస్తే, విడాకులు ఇస్తున్న భర్తలు.. సమంత మళ్లీ రగిల్చిందిగా..!



నాగచైతన్య, సమంతలు ప్రేమించి పెళ్లి చేసుకొని టాలీవుడ్ బెస్ట్ పెయిర్స్‌లో ఒకరిగా నిలిచారు. ఎంతో అన్యోన్యంగా ఉండే ఈ జంట ఊహించని విధంగా కొన్ని సంవత్సరాలకే విడాకులు తీసుకున్నారు. ప్రస్తుతం ఎవరి జీవితాన్ని వారు కొనసాగిస్తున్నారు.అయితే విడాకుల ప్రకటన తర్వాత చై, సామ్ అభిమానులు రెండు వర్గాలుగా విడిపోయి.. సమంతది తప్పంటే.. లేదు లేదు నాగచైతన్యదే తప్పని సోషల్ మీడియా వేదికగా పెద్ద యుద్ధమే చేస్తున్నారు. ఒక్కోసారి సమంత.. నాగ చైతన్యది తప్పు అన్నట్టు ఇన్‌డైరెక్ట్ కామెంట్స్ చేసింది. తన సినిమాల విడుదల సమయంలో పరోక్షంగా విడాకులపై స్పందిస్తూ కామెంట్స్ చేస్తుంది. కాని నాగ చైతన్య ఎప్పుడు మాట్లాడింది లేదు.

అయితే సమంత, నాగ చైతన్య విడాకులకి కారణం ఇప్పటి వరకు ఎవరికి తెలియదు. వీరిద్దరు విడిపోవడానికి ఖచ్చితమైన కారణాలు వెల్లడించకపోవడంతో అనేక ఊహాగానాలు నెట్టింట చక్కర్లు కొడుతూ ఉంటాయి. తాజాగా సమంత లైక్ వివాదం రగిల్చింది అనే చెప్పాలి. వైవాహిక బంధాలు విచ్ఛిన్నం కావడంపై వచ్చిన ఒక సోషల్‌మీడియా పోస్ట్‌ను సమంత లైక్ చేయడంతో ఇప్పుడు వారి విడాకుల విషయం హాట్ టాపిక్ అయింది. సమంత లైక్ చేసిన పోస్ట్ సారాంశం చూస్తే..అనారోగ్యంతో ఉన్న భార్యను వదిలించుకోవడానికే భర్తలు మొగ్గు చూపుతున్నారనేది ఆ పోస్ట్ కాన్సెప్ట్.

జీవిత భాగస్వామి తీవ్ర అనారోగ్యానికి గురైతే, ఆ భర్త భార్యను వదిలేయడానికి ఇష్టపడుతున్నాడు. అయితే, మహిళలు మాత్రం భర్త ఆరోగ్యం బాగోకపోయినా అతడిని విడిచిపెట్టాలని ఏ మాత్రం అనుకోవడం లేదు. సర్వే ప్రకారం కూడా ఇది రుజువైంది. భార్యతో ఎమోషనల్ అటాచ్‌మెంట్ లేకపోవడం వల్లే భర్త ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నాడని సర్వేలో తెలియజేయగా, ఆ పోస్ట్ ని సమంత లైక్ చేయడంతో సోషల్ మీడియాలో వారి విడాకుల విషయం చర్చనీయాంశం అయింది. కొందరు నెటిజన్స్.. సమంతకి మయోసైటిస్ అని తెలియడం వల్లనే నాగ చైతన్య విడాకులు ఇచ్చాడని, సమంత ఇప్పుడు దానిని ఇలా ఇన్‌డైరెక్ట్‌గా తెలిపిందని కామెంట్ చేస్తున్నారు.

# షైన్ టామ్ చాకోపై ఎలాంటి లీగల్ యాక్షన్ తీసుకోను: నటి



ఓ సినిమా చిత్రీకరణ సమయంలో పేరు పొందిన ఒక నటుడు తనతో ఇబ్బందికరంగా ప్రవర్తించాడని ఇటీవల ఆరోపణలు చేశారు నటి విన్సీ సోనీ అలోషియస్. ఆ నటుడి పేరు ఆమె ప్రస్తావించనప్పటికీ ఫిల్మ్ ఛాంబర్‌లో ఆమె ఫిర్యాదు చేయడంతో షైన్ టామ్ చాకో గురించే చెబుతుందనే విషయం బహిర్గతమైంది. ఈ నేపథ్యంలోనే తాజాగా ఆమె మీడియాతో మాట్లాడారు. ఆ వ్యక్తిపై తాను ఎలాంటి చట్టపరమైన చర్యలు తీసుకోవాలనుకోవడం లేదన్నారు. సినీ పరిశ్రమలో ఇలాంటి సమస్య తనకు ఎదురైందన్న ఆమె.. పరిశ్రమలోనే దీనికి పరిష్కారం దొరకాలని తెలిపారు. పరిశ్రమలోనే తాను పోరాటం చేస్తానని చెప్పారు. సెట్స్‌లో మహిళలకు ఎన్నో సమస్యలు ఎదురవుతున్నా సినీ పెద్దలు పట్టించుకోకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. నటుడిపై తాను ఫిర్యాదు చేసినప్పటికీ పరిశ్రమలో ఎలాంటి మార్పు రాలేదన్నారు. ఛాంబర్‌లో తాను ఇచ్చిన ఫిర్యాదును వెనక్కి తీసుకోనని వెల్లడించారు.

సెట్‌లో తనకు ఎదురైన సంఘటన గురించి తెలియజేస్తూ కొన్ని రోజుల క్రితం విన్సీ సోనీ అలోషియన్ మీడియా ముందుకువచ్చారు "సినిమా షూటింగ్ సమయంలో ఆ హీరో డ్రగ్స్ తీసుకున్నాడు. నాతో అనుచితంగా ప్రవర్తించాడు. ఆ షూటింగ్ జరిగినన్ని రోజులు ఎంతో ఇబ్బందిపడ్డా. తన ముందే దుస్తులు మార్చుకోమని ఇబ్బందిపెట్టాడు. దీని తర్వాత ఇక డ్రగ్స్ అలవాటు ఉన్న నటులతో నటించకూడదని నిర్ణయించుకున్నాను" అని విన్సీ తెలిపారు. అనంతరం ఆమె ఈ ఘటనపై కేరళ ఫిల్మ్ ఛాంబర్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు విషయం బయటకు రావడంతో ఆ నటుడు షైన్ టామ్ చాకో అనే విషయం తెలిసిందే. దీనిపై ఆమె స్పందిస్తూ.. అతడి పేరు ఎక్కడా బయటకు రాకూడదని ఫిర్యాదు చేసినప్పుడే అధికారులకు చెప్పానని తెలిపారు. ఆ అధికారులు తనకు నమ్మక ద్రోహం చేశారన్నారు. మరోవైపు, షైన్‌ను ఇటీవల పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. డ్రగ్స్ వినియోగిస్తున్నారనే ఆరోపణలతో శనివారం ఆయన్ని అరెస్ట్ చేశారు. అనంతరం ఆయన బెయిల్‌పై బయటకు వచ్చారు.

# రామ్ పోతినేనితో డేటింగ్..? స్పందించిన భాగ్యశ్రీ బోర్సే

తన అందం, అభినయంతో తొలి సినిమాతోనే అందరికీ అభిమాన నటిగా మారారు భాగ్యశ్రీ బోర్సే ). ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. కొన్ని రోజుల నుంచి సోషల్ మీడియాలో ఆమె పేరు ట్రెండింగ్ అవుతోంది. దీనికి కారణం యంగ్ హీరో రామ్ పోతినేనితో ఆమె డేటింగ్‌లో ఉన్నట్లు వార్తలు ప్రచారం కావడమే.



వీరిద్దరూ కలిసి ఓ సినిమాలోలో నటిస్తోన్న విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్ట్ పట్టాలెక్కినప్పటి నుంచి వీరిద్దరిపై రూమర్స్ ప్రారంభమయ్యాయి. తాజాగా వీరిద్దరూ షేర్ చేసిన ఫొటోల్లో బ్యాక్‌గ్రౌండ్ ఒకేలా ఉండడంతో ఈ ప్రచారం జోరందుకుంది. ఆ ఫొటోలు చూసిన నెటిజన్‌లు 'ఒకే గదిలో ఫొటో దిగారా' అంటూ కామెంట్స్ పెడుతున్నారు. మరొక నెటిజన్ ఇంకాస్త వివరంగా 'మీ చేతికి ఉంగరం ఉంది. అది ఎవరు తొడిగారు?' అని అడిగారు. దీనికి భాగ్యశ్రీ స్పందిస్తూ.. 'అది నేనే కొనుక్కున్నాను' అని రిప్లై పెట్టారు. ప్రస్తుతం వారి ఫొటోలతో పాటు ఆమె రిప్లై కూడా ఆసక్తిగా మారింది.

ప్రస్తుతం వీరిద్దరూ మహేశ్‌బాబు.పి దర్శకత్వంలో ఓ సినిమాలో నటిస్తున్నారు. ఇందులో సాగర్‌గా రామ్ కనిపించనుండగా.. మహాలక్ష్మి పాత్రలో భాగ్యశ్రీ అలరించనున్నారు. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ ఒక షెడ్యూల్ పూర్తి చేసుకుంది. దీనితో పాటు దుల్కర్ సల్మాన్ ప్రధానపాత్రలో తెరకెక్కుతోన్న 'కాంత' లోనూ భాగ్యశ్రీ బోర్సే నటిస్తున్నారు. ఇందులో రానా కీలకపాత్ర పోషిస్తున్నారు.

# కర్ణాటకకి పయనం



ఎన్టీఆంకొత్త సినిమా సెట్లోకి అడుగు పెడుతున్నారు. అందుకోసం ఆయన ఆదివారం ఉదయం కర్ణాటకకి పయనమై వెళ్లారు. మంగళవారం నుంచి ఆయన చిత్రీకరణలో పాల్గొననున్నట్టు సినీ వర్గాలు తెలిపాయి. ఎన్టీఆర్ కొత్త సినిమా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ కలిసి రూపొందిస్తున్న ఈ సినిమా ఇదివరకే రామోజీ ఫిల్మ్‌సిటీలో ప్రారంభమైంది. ఎన్టీఆర్ లేకుండా ఒక షెడ్యూల్ చిత్రీకరణని పూర్తి చేశారు. మంగళవారం నుంచి కర్ణాటకలో ప్రారంభం కానున్న తదుపరి షెడ్యూల్‌లో ఎన్టీఆర్ పాల్గొననున్నారు. ఆయనపై కొన్ని కీలక సన్నివేశాల్ని తెరకెక్కిస్తున్నట్టు సమాచారం. భారీ అంచనాలున్న పాన్ ఇండియా ప్రాజెక్టుల్లో ఒకటి... ఎన్టీఆర్ – నీల్ సినిమా. పీరియాడిక్ కథతో తెరకెక్కుతోంది. ఎన్టీఆర్ సరసన ఇందులో రుక్మిణీ వసంత్‌నటిస్తున్నారని, దీనికి 'డ్రాగన్' అనే పేరు పరిశీలనలో ఉందని ప్రచారం సాగుతోంది. కల్యాణ్‌రామ్ నందమూరి, నవీన్ ఎర్నేని, రవిశంకర్ యలమంచిలి, హరికృష్ణ కొసరాజు నిర్మిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: రవి బస్రూర్, ఛాయాగ్రహణం: భువన్‌గౌడ, ప్రొడక్షన్ డిజైన్: చలపతి.

# ఈ జీవనశైలి అలవాట్లతో దీర్ఘాయువు సొంతం..

ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యంపై అవగాహన పెంచేందుకు ఏప్రిల్ 7ను అంతర్జాతీయ ఆరోగ్య దినంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) పాటిస్తోంది. ఇక ప్రజలు దీర్ఘకాలం ఆరోగ్యంగా జీవించేందుకు ఇదే వేదికగా డబ్ల్యూహెచ్‌ఓ అవగాహనా కార్యక్రమాలను చేపడుతోంది. ప్రజలు దీర్ఘాయువుతో ఆరోగ్యంగా జీవించాలంటే జన్యుపరమైన కారణాలతో పాటు, పర్యావరణం, జీవనశైలి వంటి ఎన్నో అంశాలు ముడిపడిఉంటాయి.



మనిషి ఆయుప్రమాణాన్ని నిర్ధేశించడంలో జన్యువులు ప్రధాన పాత్ర పోషించినా జీవనశైలి అలవాట్లు కూడా ఆరోగ్యాన్ని, దీర్ఘాయువును ప్రభావితం చేస్తాయి. జీవనశైలి అలవాట్లలో మార్పులతో దీర్ఘాయువును ఎలా సొంతం చేసుకోవచ్చో పరిశీలిద్దాం..నిత్యం వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యకరమైన బరువును కొనసాగించడంతో పాటు గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. రోజూ వ్యాయామం చేయడం ద్వారా రక్త ప్రసరణ పెరగడంతో పాటు మధుమేహం, బీపీ వంటి అనారోగ్యాల ముప్పు తగ్గించుకోవచ్చు. ఇక వారానికి ఓ మోస్తరు తీవ్రతతో కూడిన వ్యాయామాన్ని 150 నిమిషాలు చేస్తే సరిపోతుంది.

ఇక వ్యాయామంతో పాటు ఆరోగ్యకర ఆహారం తీసుకోవడం కీలకం. పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, ఆరోగ్యకర కొవ్వులు, యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్‌తో కూడిన ఆహారాన్ని తీసుకోవాలి. ప్రాసెస్డ్ ఫుడ్, తీపి పదార్థాలు, తీపి పానీయాలకు దూరంగా ఉండటంతో పాటు సోడియం, ఫ్యాట్స్ తక్కువ తీసుకోవాలి. ఈ జీవనశైలిని పాటిస్తూనే రోజుకు 7 నుంచి 8 గంటల పాటు నిద్రపోవడం ముఖ్యం. ఇక ఆరోగ్యం, దీర్ఘాయువు కోసం ఈ జీవనశైలి అలవాట్లను అలవరచుకోవాలి..

# ఈ ఆహార పదార్థాలతో నిద్రలేమికి చెక్

వెరుగైన శారీరక, మానసిక ఆరోగ్యానికి కంటి నిండా కునుకు తీయడం ఎంతో అవసరం. నిద్రలేమితో పలు అనారోగ్య సమస్యలు వెంటాడతాయి. హార్మోన్లు సహా ఎన్నో అంశాలు నిద్రను ప్రభావితం చేస్తుంటాయి. నిద్ర లేమితో బాధపడేవారు మెలటోనిన్ సప్లిమెంట్స్ తీసుకుంటారు.



ఈ సప్లిమెంట్స్ సురక్షితమే అయినా కొందరిలో తలనొప్పి, కండ్లు తిరగడం, వికారం, మగత వంటి సైడ్ ఎఫెక్ట్స్ కనిపిస్తాయి. నిద్రలేమితో బాధపడేవారు సప్లిమెంట్స్ జోలికి వెళ్లకుండా మెలటోనిన్ అధికంగా ఉండే ఆహార పదార్థాలను తీసుకోవడం ద్వారా సమస్యను అధిగమించవచ్చు. ఇక నిద్రలేమికి చెక్ పెట్టేందుకు ప్రతిరోజూ ఆహారంలో ఎగ్స్‌ను భాగం చేసుకోవాలి.

ఎగ్స్‌లో ప్రొటీన్ సహా ఇరత సూక్ష్మపోషకాలు ఉంటాయి. ఇందులో మెలటోనిన్ అధికంగా ఉండటంతో నిద్రలేమిని నివారిస్తుంది. ఇక గుడ్లతో పాటు రోజూ పాలు తీసుకోవాలి. పాలలో క్యాల్షియంతో పాటు మెలటోనిన్ కూడా ఉండటంతో ఇన్‌సోమ్నియాను ఇది నివారిస్తుంది. ఇంకా కంటినిండా కునుకు తీసేందుకు ఈ ఆహార పదార్థాలను నిత్యం తీసుకోవాలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు.

# ఆహారంలో తగినంత ఫైబర్ తీసుకోకుంటే ఏం జరుగుతుందంటే..?

శరీర ఆరోగ్యానికి తగినంతగా ఫైబర్‌తో కూడిన ఆహారం తీసుకోవడం కీలకం. జీర్ణక్రియ సాఫీగా సాగడం నుంచి కొలెస్ట్రాల్, బ్లడ్ షుగర్ లెవెల్స్ నియంత్రించడం వరకూ ఫైబర్ ఎన్నో శరీర ధర్మాలను చక్కబెడుతుంది. మలబద్ధకం నివారించి ప్రేవుల కదలికలను ప్రేరేపించి జీర్ణక్రియ సజావుగా సాగేలా చూస్తుంది.



ఫైబర్ అధికంగా ఉన్న ఆహార పదార్థాలను తీసుకోవడంతో పాటు ఆరోగ్యకర జీవనశైలిని అనుసరిస్తే ఫైబర్ లోపాలను అధిగమించడంతో పాటు శరీర ఆరోగ్యం మెరుగుపరుచుకోవచ్చు. ఆరోగ్యానికి కీలకమైన ఫైబర్‌లో రెండు రకాలుంటాయి. నీటిలో కరిగే సాల్యుబుల్ ఫైబర్ రక్తంలో కొలెస్ట్రాల్ లెవల్స్‌ను, బ్లడ్‌షుగర్ లెవెల్స్‌ను తగ్గిస్తుంది.

నీటిలో కరగని ఇన్‌సాల్యుబుల్ ఫైబర్ మలబద్ధకాన్ని నివారించి ప్రేవుల కదలికలను ప్రేరేపిస్తుంది. అయితే మనం ఫైబర్ తగినంతగా తీసుకోవడం లేదని పలు సంకేతాల ద్వారా పసిగట్టవచ్చు. మనం తీసుకునే ఆహార పదార్థాల్లో ఫైబర్ తగినంతగా తీసుకోవడం లేదని తెలిపే సంకేతాలను పరిశీలిస్తే..

## ఆటిజం.. అరువు తెచ్చుకుంటున్నం!

ఒకప్పుడు చందమామను చూపిస్తూ.. గోరుముద్దలు తినిపించేది అమ్మ! పిల్లాడు ఆరోగ్యంగా పెరిగేవాడు. ఇప్పుడు.. సెల్‌ఫోన్ చేతికిచ్చి, ముద్దలు తినిపిస్తుంది. నాన్నేమో.. ట్యాబ్ చూపిస్తూ లాల పోస్తున్నాడు. ఇలాంటి పరిస్థితుల్లో ఎదుగుతున్న చిన్నారులను.. పసితనంలోనే అనేక రుగ్మతలు చుట్టుముడుతున్నాయి. పెరుగుతున్న సాంకేతికత కొన్నిరకాల వ్యాధులకు కారణం అవుతున్నది. అందులో ఒకటి ఆటిజం. సెల్‌ఫోన్లు, ట్యాబ్‌ల వాడకం పెరిగేకొద్దీ ఆటిజం సమస్య హెచ్చుతున్నది.మన దేశంలో ప్రతి 80మంది చిన్నారుల్లో ఒకరికి ఆటిజం సమస్య ఉండవచ్చనేది ఒక అంచనా. ఈ సమస్యను దృష్టిలో పెట్టుకుని ఆటిజంపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏటా ఏప్రిల్ 2న 'వరల్డ్ ఆటిజం అవేర్‌నెస్ డే' నిర్వహిస్తున్నది. అసలు ఈ ఆటిజం అంటే ఏంటి, అది ఎందుకు వస్తుంది, రావడానికి గల కారణాలేంటి? దాని లక్షణాలు, ఆటిజం వల్ల పిల్లల్లో ఎలాంటి అనారోగ్యం ఏర్పడుతుంది? ఈ సమస్యను ఎలా గుర్తించాలి, నిర్ధారణ పద్దతులు, చికిత్సా విధానం తదితర అంశాలను నేటి ఊపిరిలో తెలుసుకుందాం.ఆటిజం అనేది బయటికి కనిపించే ఒక రకమైన మానసిక వ్యాధి లక్షణం. చాలా ఆటిజం కేసుల్లో మాటలు మొదట్లో వస్తాయి. కానీ రెండేండ్లు వచ్చేసరికి మాటలు ఆగిపోతాయి.

# పచ్చి ఉల్లిపాయ తినడం మంచిదేనా..?

మన వంట గదిలో ఎప్పుడూ ఉండేది.. అన్ని కూరల్లో తప్పకుండా వేసుకునేది ఉల్లిపాయ. ఇవి కూరకు మంచి రుచిని అందిస్తాయి. గ్రేవీని పెంచడంలోనూ తోడ్పడుతుంది. అయితే రోజూ కర్రీలో వేసుకునే ఉల్లిపాయలతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ముఖ్యంగా పచ్చి ఉల్లిపాయలు తినడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం..



రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించే లక్షణాలు ఉల్లిపాయల్లో మెండుగా ఉంటాయి. అలాగే ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచే రసాయనాలు కూడా ఉల్లిపాయలో పుష్కలంగా ఉంటాయి. మధుమేహం ఉన్నవారికి పచ్చి ఉల్లిపాయ చాలా మేలు చేస్తుంది.

2. చర్మ ఆరోగ్యానికి

ఉల్లిపాయలోని యాంటీ ఆక్సిడెంట్లు వృద్ధాప్యాన్ని తగ్గిస్తాయి. అలాగే ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే హాని నుంచి రక్షిస్తాయి. పచ్చి ఉల్లిపాయలు తినడం వల్ల చర్మం మెరిసేలా ఆరోగ్యంగా మారుతుంది.

3. బరువు నియంత్రణ

ఉల్లిపాయలు తక్కువ కేలరీలు, అధిక ఫైబర్ కలిగి ఉంటాయి. ఇది మీ కడపు ఎక్కువ సేపు నిండుగా ఉండేందుకు సహాయపడుతుంది. ఫలితంగా శరీర బరువు నియంత్రణలో ఉంచుతుంది.

4. ఎముకలకు బలం

ఉల్లిపాయలో ఉండే సల్ఫర్, క్వెర్సెటిన్ అనే పదార్థాలు ఎముకల ఆరోగ్యానికి తోడ్పడతాయి. బోలు లాంటి ఎముకల వ్యాధిలకు దూరంగా ఉంచుతాయి.

5. ఆక్సీకరణ ఒత్తిడి

యాంటీ ఆక్సిడెంట్లు, ఫ్లేవనాయిడ్స్, పాలీఫెనాల్స్ పుష్కలంగా ఉండే ఉల్లిపాయలను పచ్చిగా తినడం వల్ల దీర్ఘకాలిక అనారోగ్యాల ప్రమాదాలు తగ్గుతాయి. ముఖ్యంగా శరీరం ఆక్సీకరణ ఒత్తిడితో పోరాడేందుకు ఉల్లిపాయలు చాలా సహాయపడతాయి.

6. గుండెకు మంచిది

ఉల్లిపాయలోని సల్ఫర్ రక్తపోటును, కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. ఫలితంగా గుండె జబ్బులు, హార్ట్ స్ట్రోక్ వంటివి దరి చేరకుండా ఉంటాయి.

7. జీర్ణవ్యవస్థ

ఫైబర్ అధికంగా ఉండే ఉల్లిపాయను పచ్చిగా తిన్నా.. వండుకుని తిన్నా సులభంగా అరుగుతుంది. ఇది మలబద్ధకాన్ని దూరం చేస్తుంది. అలాగే దీంట్లోని ప్రీబయోటిక్స్ పేగులను ఆరోగ్యంగా ఉంచుతుంది.

8. క్యాన్సర్ నివారణ

ఉల్లిపాయలోని సల్ఫర్, యాంటీ ఆక్సిడెంట్లు క్యాన్సర్ కణాలు ఏర్పడకుండా చేస్తాయి. కొలొరెక్టల్, కడుపు కాన్సర్ వంటి ప్రాణాంతక క్యాన్సర్ ప్రమాదాలను తగ్గించే లక్షణాలు ఉల్లిపాయకు ఉన్నాయి.

# చిరుధాన్యాలు రోజూ తినొచ్చా?

అన్నం పూర్తిగా మానేసి మిల్లెట్ (చిరుధాన్యాలు) డైట్ పాటించడం మంచిదేనా. చిన్నప్పటి నుంచి మనకు అలవాటైన వరి అన్నాన్ని నెలల తరబడి వదిలిపెట్టడం వల్ల ఏవైనా ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందా! మిల్లెట్ డైట్ తీసుకొనే వారు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?



మనం పుట్టినప్పటి నుంచి వరి అన్నం తింటున్నాం. అలాంటిది షుగర్ అదుపులోకి రావాలనో, బరువు త్వరగా తగ్గాలనో ఉన్నట్టుండి దాన్ని పూర్తిగా మానేసి చిరుధాన్యాల మీద ఆధారపడటం మంచిది కాదు. ఇందులో ఉండే హై ఫైబర్ వల్ల జీర్ణవ్యవస్థ మీద ఒక్కసారిగా భారం పెరిగిపోతుంది. అందులోనూ ఈ ఆహారం కొందరికి పడొచ్చు. కొందరికి పడకపోవచ్చు. కాబట్టి మూడు పూటలా మిల్లెట్‌డైట్‌కి వెంటనే మారిపోకూడదు. నెమ్మదిగా దీన్ని అలవాటు చేసుకోవడం ముఖ్యం. ముందు ఒకసారి తీసుకునే ఆహారంలో దీన్ని చేర్చుకోవాలి. ఉదాహరణకు బ్రేక్‌ఫాస్ట్%ొా% మిల్లెట్ ఇడ్లీ, దోశ, ఉప్మాలాంటివి వారంలో రెండు మూడుసార్లు తీసుకోవడం మొదలుపెట్టి కొద్ది రోజుల తర్వాత రోజూ తీసుకోవచ్చు. అందులోనూ దోశల్లాంటి వాటికి సగం బియ్యం సగం మిల్లెట్‌లు%ొా% ఇలా ఉండేలా చూసుకోవాలి. అంటే మనం రోజూ తినేవాటితో వీటిని కలిపి తీసుకోవాలి.

మధ్యాహ్న భోజనం విషయానికి వస్తే.. రాగి ముద్ద, బియ్యంలో కొర్రలు లేదా ఇతర మిల్లెట్లు కలిపి అన్నంలా వండుకోవచ్చు. ఇలా అలవాటు చేసుకున్నాక, మొత్తంగా చిరుధాన్యాలు తినొచ్చు. అది కూడా మొదట్లో రోజు విడిచి రోజు తినాలి.

ఇలా అల్పాహారం, మధ్యాహ్న భోజనం అలవాటయ్యాక, రాత్రి కూడా మిల్లెట్లు తినడానికి ప్రయత్నించొచ్చు. చపాతీల్లాంటివి తినేవారు గోధుమ పిండి, మిల్లెట్ పిండి కలిపి చేసుకోవచ్చు. అలాగే మల్టీగ్రెయిన్ ఆటా%ొా% అంటే రాగులు, కొర్రలు, జొన్నలు అన్నీ కలిపి పట్టించుకున్నవి తినొచ్చు. ఇలా అలవాటు అయ్యాక%ొా% మన ఇష్టాన్ని బట్టి ఏవో ఒక రెండు మిల్లెట్‌లు రెగ్యులర్‌గా ఉండేలా చూసుకోవాలి. ఇలా నెమ్మదిగా మూడు పూటలా మిల్లెట్ డైట్ అలవాటు చేసుకోవచ్చు. అందులోనూ ఒక్కో రోజు ఒక్కో రకం చొప్పున%ొా% కొర్రలు, రాగులు, జొన్నలు, సజ్జలు%ొా% అన్ని రకాలూ తినగలిగితే మంచిది. వారంలో నాలుగు లేదా అయిదు రోజులు ఈ మిల్లెట్ డైట్ పాటిస్తున్నా సరే, మిగతా రెండు మూడు రోజులు చక్కగా మామూలు భోజనం చేయొచ్చు. అయితే చిరుధాన్యాలు సరిగ్గా ఉడకకపోతే అజీర్తి చేయడం, కడుపునొప్పి రావడంలాంటివి జరగొచ్చు. అందుకే రాత్రంతా నానబెట్టి వండుకోవాలి. లేదా పిండిపట్టుకోవాలి. వీటిలో ఉండే గాయిట్రోజెన్‌లు అయోడిన్ శోషణను ఇబ్బంది పెడతాయి. అందుకే థైరాయిడ్ సమస్య ఉన్న వాళ్లు తప్పకుండా పోషకాహార నిపుణుల సలహా మీదే ఈ డైట్ పాటించాలి.

# నిద్రలేమితో హైబీపీ ముప్పు

రోజుకు ఏడు గంటల కన్నా తక్కువ నిద్రిస్తే క్రమంగా అధిక రక్తపోటుకు దారితీసే ముప్పు పొంచిఉందని తాజా అధ్యయనం వెల్లడించింది. అమెరికన్ కాలేజ్ ఆఫ్ కార్డియాలజీ వార్షిక శాస్త్రీయ సెషన్‌లో పరిశోధకులు తమ నివేదికను సమర్పించారు. 2000 జనవరి నుంచి 2023 మే మధ్య చేపట్టిన 16 అధ్యయనాల గణాంకాలను విశ్లేషించి ఈ వివరాలను నిగ్గుతేల్చారు.



గతంలో హైబీపీ నేపథ్యంలేని ఆరు దేశాలకు చెందిన 10,44,035 మందిలో హైపర్‌టెన్షన్‌ను గుర్తించారు. వయసు, లింగబేధం, విద్యార్హతలు, బీఎంఐ, స్మోకింగ్ వంటి అంశాలతో సంబంధం లేకుండా నిద్రలేమి బీపీకి కారణమవుతుందని ఈ అధ్యయనంలో కనుగొన్నారు. రోజుకు ఐదు గంటల కన్నా తక్కువ నిద్రించే వారిలో బీపీ ముప్పు 11 శాతం అధికంగా ఉండగా, రోజుకు ఏడు గంటల కన్నా తక్కువ నిద్రపోయేవారిలో బీపీ ముప్పు 7 శాతం పెరిగినట్టు పరిశోధకులు గుర్తించారు.

రోజుకు ఏడు నుంచి ఎనిమిది గంటల నిద్ర అవసరమని నిపుణులు సూచిస్తున్నారని, ఇలా చేయడం మీ గుండెకు కూడా మేలు చేస్తుందని అధ్యయన పరిశోధకులు, ఇరాన్‌లోని టెహ్రాన్ హార్ట్ సెంటర్ కార్డియాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ కవే హొసెని చెప్పారు. మధుమేహం, స్మోకింగ్ అలవాటున్న వారిలో మధుమేహ ముప్పు 20 శాఊతం అధికమని వివరించారు.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy